RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 22 Issue No. 03 Monthly March 2025 ISSN No. 2456-4702 Rs. : 15/-



## రాయప్రోలు సుబ్బారావు

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# భావవీణ

(కళలు - సాహిత్య - సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)




# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522 034.
Mail : bhavaveena2024@gmail.com
Cell : 99499 29674, 79890 88274.

**BHAVAVEENA**
(MONTHLY MAGAZINE)
Journal - Arts, Literature, Culture and Language Study

ISSN No. : 2456-4702
RNI No. : APTEL/2003/12253

| | | |
|---|---|---|
| ముద్రణ | : | **మార్చి - 2025** |
| ప్రతులు | : | **500** |
| వెల | : | **రూ. 15/-** |
| కాపీలకు | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| గమనిక | : | **ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - సంపాదకవర్గం.** |
| ఎడిటోరియల్ చిరునామా | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | **తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్ గుంటూరు జిల్లా, సెల్ : 94 94 660 509.** |




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)



***Founder :***

Kolla Sri Krishnarao (Late)

***E-mail :***

bhavaveena2024@gmail.com

7989781963
9949929674
7989088274

# 135-14-716, Dwaraka Nagar,
12th Lane, Nagaralu, Guntur - 522034.



**Vol. 22 - Issue. 03 - March 2025 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**



## EDITORIAL BOARD

*Honourable Editor*

**Dr. PITTA SANTHI**

*M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),Ph.D.*

*Chief Editor*

**Dr. PAYARDA NAGAIAH**

*M.A.(Tel), M.A(Pol-Sci).,M.Ed.,Ph.D.*

# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

## ADVISORY COMMITTEE

1. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
   Vice Chancellor,
   Dravidian University, Kuppam, A.P.
2. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
   Dept. of Telugu,
   Andhra University, Visakhapatnam.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Hyderabad Central University, Hydetabad, Telangana.
5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
   Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
   Associate Professor, Dept. of Telugu &
   Chairman, BOS Philothrophy & Religion Studies,
   Andhra University, Visakhapatnam, A.P.
7. **Prof. T. Rama Prasad Reddy**
   Dean, Faculty of Arts & Education,
   Yogi Vemana University, Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swarupa Rani,** M.Sc., M.Ed., M. Phil., Ph.D.
   Principal,
   St.Joseph's College of Education for Women,
   Sambasivapet, Guntur, Andhra Pradesh.

## ASSOCIATE EDITORS

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor,
   Dept. of Telugu & Comparative Literature,
   Sri Krishna Deva Raya University,
   Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
   HOD, Dept. of Telugu,
   Madras University,
   CHENNAI,
   Tamilnadu.

3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.

4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46,
Hyderabad, Telangana.

11. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

12. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University,
Mahabobnagar, Telangana.

**LEGALADVISER**

**Pitta Sundara Babu**, ***M.A., B.L.,***
Advocate, Narasapur.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, Guntur - 2. Cell : 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed and Published by Dr. P. Nagaiah, #135-14-716, Dwaraka Nagar, 12th Lane,
Nagaralu, GUNTUR - 522 034. Andhra Pradesh. Cell : 9949929674, 7989088274.
E-mail : bhavaveena2024@gmail.com. Printed at : GLS Enterprises, Guntur - 2. Ph. 94 94 660 509.

# రాయప్రోలు సుబ్బారావు

(జననం : 17 మార్చి 1892 - మరణం : 30 జూన్ 1980)

రాయప్రోలు సుబ్బారావు గొప్ప రచయిత, సాహితీవేత్త. తెలుగు సాహిత్యంలో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్న రచయిత. నవ్య కవిత పితామహుడు మరియు తెలుగులో భావ కవిత్వానికి ఆద్యుడిగా ప్రసిద్ధికెక్కాడు. రాయపోల్ సుబ్బారావు మార్చి 17, 1892 గుంటూరు జిల్లా గార్లపాడు గ్రామంలో జన్మించాడు. విద్యార్థి దశలోనే తెలుగు సాహిత్యం పట్ల ఆసక్తిని పెంచుకున్నాడు. కవితలు పద్యాలు రాయడం ప్రారంభించారు. రాయప్రోలు సుబ్బారావు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లెక్చరర్, ప్రొఫెసర్, లీడర్గా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారు. దాదాపు మూడు సంవత్సరాలు పాటు రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రారంభించిన శాంతినికేతన్‌లో ఉండి సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. కాబట్టి ఎన్నో అద్భుతమైనటువంటి వైవిధ్యమైన రచన చేయ గలిగాడు.

రాయప్రోలు సుబ్బారావు రాసిన తృణ కంకణములతో తెలుగు కవిత్వములో నూతన శకము ఆరంభమైనదని అంటారు. దీనిలో ఆయన అమలిన శృంగారతత్వాన్ని ఆవిష్కరించారు. ప్రేమ, పెళ్లికి దారి తీయని యువకులు స్నేహితులుగా మిగిలిపోవడానికి నిర్ణయించుకున్న ఇతివృత్తంతో ఖండ కావ్య ప్రక్రియకు అంకురార్పణ చేశాడు. రచయిత ఊహలు భావాలు సృజనాత్మకతకు ప్రాధాన్యమిచ్చే కళారూపం భావకత. బావ కవిత్వం 18వ శతాబ్దంలో జర్మనీ, ఫ్రాన్స్ వంటి ఐరోపా దేశాల్లో ప్రారంభమైంది. ఈ కళా ప్రక్రియ చిత్రకారులను, రచయితలను, శిల్పులను, కవులను బాగా ప్రభావితం చేసింది. పాశ్చాత్య దేశాల్లో పరిమళమించిన ఈ భావకతను రాయప్రోలు సుబ్బారావు తెలుగులో బాగా ప్రాచుర్యంలోకి తీసుకొచ్చాడు. సంస్కృత సాహిత్యం నుంచి తెలుగు కవిత్వం వైపు మళ్లించిన గొప్ప వ్యక్తి. అయితే రాయప్రోలుది గుడ్డి అనుకరణ కాదు. తెలుగు, సంస్కృత భాష పటిమను ఆయన విడలేదు. మన సమాజానికి అనుగుణంగా భావ కవితను కవితకు అల్లి తెలుగు కవితకు కొత్త సొగసులు అద్దాడు. రాయప్రోలు సుబ్బారావు గొప్ప జాతీయ వాది, ఆయన దేశభక్తి గేయాలను ఎంతో అద్భుతంగానూ ఉత్తేజకరంగా ఉండేటట్లు రచించారు. ఆయన రచనలు ప్రధానంగా ఖండ అవి తృణ కంకణము, ఆంధ్రావని, కష్ట కమల, రమ్యా లోకము, వనమాల, విశ్వమంజరి, స్నేహలతా దేవి, స్వప్న కుమారము, తెలుగు తోట, మాధురి దర్శనం, రూపన వనీటం, రవీంద్రుని అస్తమయం మొదలగునవి. అనువాదాలు.. అనుమతి, భజగోవిందము, సౌందర్యాల హరి, దూత మత్తేభము, లలిత అనేక రచనలు చేశాడు. ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా.. నీ జాతి గౌరవాన్ని.. అంటూ దేశభక్తి గేయాలు రాస్తూ.. పరోపక్క తెలంగాణలో ప్రజలు రాజ్యముతో విరోచితంగా పోరాడుతుండగా నైజం రాజ్యాన్ని పొగుడుతూ రగడ రచించారన్న పేరు మూట కట్టుకున్నాడు. అయినా వారి రచనలు ఆంధ్ర దేశాన్ని

"ఏ దేశమేగినా ఎందుకాలిడినా
ఏ పీఠ మెక్కినా ఎవ్వరే మనిన
పొగడరా నీ తల్లి భూమి భారతిని

నిలుపరా నీ జాతి నిండు గౌరవము...
శ్రీలు పొంగిన జీవగడ్డయి
పాలు పారిన భాగ్యసీమ యి
రాలినది ఈ భర్త ఖండము
భక్తి పాడరా తమ్ముడా ....
వేదశాఖలు పెరుగనిచ్చట
ఆదికావ్యం బందే నిచ్చట..

"అమరావతి పట్టణమున బౌద్ధులు విశ్వవిద్యాలయములు స్థాపించునాడు..
ఓరుగల్లున రాజ వీర లాంచనములుగా బలు వస్త్రశాలలు నిలుపునాడు...
విద్యానగర రాజవీధుల కవితకు పెండ్లి పందిండ్లు తప్పించినాడు...
పొట్నూరికి సమీపమున నాంధ్ర సామ్రాజ దిగ్జ స్తంభం మెట్టించునాడు
ఆంధ్ర సంతతికే మహితాభిమాన
దివ్య దీక్ష సుఖ స్ఫూర్తి టి వరించే
నా మహా దేశ మర్థించు యంత్రులారా
చల్లు గాంధ్ర లోకమున నక్షత్రాలు నేడు... తృణకంకణముల నుండి...
అడుగుల బొబ్బలెత్త ,వందనాంచల మందున చినుకు చెమ్మటల్. ..
మండు కనుమల పండంటి ఎత్తుగా
ఇలాంటిగులు గట్ట,మందుకానుమలాపుతెండ
పడంతి యేర్తు జా..

జనాధారణ పొందిన ఎన్నో కవితలు రచించిన రాయప్రోలు సుబ్బారావు జూన్ 30 1984లో మరణించాడు.

- చీఫ్ ఎడిటర్

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | వసుచరిత్రలోని వైచిత్రి | - డా॥. దొడ్డి ప్రవీణ | 8 |
| 2. | ఎంత చెప్పినా తరగని ఇందిరాగాంధీ | - డా॥. అంగటి పైడిరాజు | 12 |
| 3. | అభ్యుదయ కవిత్వం | - డా॥. బోయినిపల్లి ప్రభాకర్ | 15 |
| 4. | దళితోద్ధరణ పథకాలలోని డొల్లతనాన్ని ఎత్తి చూపిన నవల "అద్దంలో చందమామ" | - డా॥. పేరాల జ్ఞానానందం | 19 |
| 5. | జాతశ్రీ కథలు - కుల వృత్తుల విధ్వంసం | - డా॥. ఎన్. విద్యాప్రవీణ | 22 |
| 6. | భావ కవిత్వం - తెలుగు సాహిత్యంపై ప్రభావం | - డా॥. ఎన్. ఎం. తారకేశ్వర్ | 26 |
| 7. | తెలుగు భాషా పరిరక్షణ - కార్యచరణ | - కె. సురేష్ బాబు | 30 |
| 8. | ఆధునిక తెలుగు స్త్రీవాద సాహిత్యం - సరికొత్త సవాళ్లు | - రాఘవేంద్ర రావు | 34 |
| 9. | తెలంగాణ దళిత నవలల పాత్ర - చిత్రణ | - పుల్ల కుమారస్వామి | 37 |
| 10. | తేనె చుక్కలు - సామాజికత | - బుక్కే ధనకా నాయక్ | 43 |
| 11. | డా॥. రేవూరు అనంత పద్మనాభరావు రేడియో నాటకాలు - ఒక పరిశీలన | - ఎస్. శ్రీనివాసులు | 46 |
| 12. | ద్రావిడ వాద బౌద్ధ మత దళిత ఆలోచనా కెరటం ఇయోతీథాస్ | - డా॥. జి. తిరుమలవాసుదేవరావు | 51 |
| 13. | Thangalaan, a Film by Pa. Ranjith: A Critical Contemplation from Dalit and Subaltern Perspectives | - Komire Sai Kumar | 60 |

BHAVAVEENA
Vol. 22, Issue. 03, March 2025

భావవీణ

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# వసుచరిత్రలోని వైచిత్రి

- డా॥. దొడ్డి ప్రవీణ, తెలుగు అధ్యాపకురాలు, ఎస్.వి.ఎల్.ఎన్.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భీమునిపట్నం.

**వ్యాస సంగ్రహము :**

ఉత్తమ నాయకమై శృంగార రస ప్రధానమైన గిరికా వసువుల వివాహ కథ ప్రధానంగా చేసికొని రామరాజ భూషణుడు తన శ్లేష యమకాను ప్రాసాది కవితా వైచిత్రిని ప్రదర్శిస్తూ వసుచరిత్రను రచించాడు. వసుచరిత్ర అళియ రామరాజు తమ్ముడు అయిన తిరుమల దేవరాయలకు అంకితం ఇచ్చాడు. వసుచరిత్రకు రామరాజభూషణుని కావ్యత్రయమునందే కాక ఆంధ్ర ప్రబంధములలోనే విశిష్ట స్థానమున్నది. పద్యరామణీయకము, సాహితీ పటిమ, వ్యంగ్యశ్లేషాదులు వసుచరిత్రలో ముఖ్యమైనవి.

**ముఖ్యాంశాలు :**

"వసు చరిత్రలోని వైచిత్రి"ని భట్టు మూర్తి ఏ విధంగా చిత్రీకరించారో తెలియజేసే చిన్న ప్రయత్నం ఈ పరిశోధనా వ్యాసంలో చేశాను. దీనిలో ఇతివృత్త మూలము పరి చయము, చమత్కార వైచిత్రి, పదవైచిత్రి, శ్లేషవైచిత్రి, సంగీత వైచిత్రి, ప్రకృతి వర్ణనా వైచిత్రులను గురించి సూక్ష్మంగా వివరించే ప్రయత్నం చేశాను.

**ఉపోద్ఘాతం :**

ఆంధ్రభాష దానికున్న శక్తితో వృద్ధి పొందిన భాష. తెలుగు భాషను చూసి వ్యామోహపడి శ్రీకృష్ణదేవరాయలు ఆయన కర్ణాటకడు అయినా "దేశభాషలందు తెలుగు లెస్స" అని తన రాజ్యాంగమంతా తెలుగులో చేసి తెలుగు కవులను పోషించారు.

రామరాజభూషణుడనే బిరుద నామము గల భట్టు మూర్తి నరసభూపాలీయమనే నామాంతరము గల" కావ్యాలంకార సంగ్రహమ"నే అలంకారశాస్త్ర గ్రంథము, "వసుచరిత్ర" అనే మహా ప్రబంధము, "హరిశ్చంద్ర నలోపాఖ్యానమనే" ద్వర్థి కావ్యమును రచించెను. రామరాజభూషణుడు లాక్షణికుడు. బహుశాస్త్ర కోవిదుడు. సాహిత్య రస పోషకుడు. సంస్కృతాంధ్రబాషా సామ్రాజ్య సర్వంకష చతుర్విధ కవితా నిర్వాహకుడు. శ్లేషకవితా చక్రవర్తి. వసుచరిత్ర పీఠిక (పద్యం 17)లో అతడు అళియ రామరాయలను "బహు సంస్కృతాంధ్ర కృతులని బల్మారు మెప్పించి తత్కారుణ్యంబున రత్నహార హయ వేదండాగ్రహారాది సత్కారంబంది" అని పేర్కొన్నాడు. కాని ఈ గ్రంథములేవి నేడు మనకు లభించుటలేదు.

వసుచరిత్ర ఆంధ్ర భాషలో ఒక విలక్షణమైన కావ్యం. పంచ కావ్యాలలో ఒకటి అయిన వసు చరిత్రను రామరాజ భూషణుడు రాసిన నాటినుండి వసుచరిత్రయొక్క ప్రభావం ఆంధ్ర సాహిత్యం మీద ఉంది. అనడంలో సందేహం లేదు. "ఆనంద గజపతి వంటి రసిక ప్రభువుల కొలువుకూటములలో పండితుల ప్రజ్ఞ కదినికషోపల మయ్యెను.ప్రఖ్యాత కవి పండితుడు అప్పయ్య దీక్షితుల శిష్యుడు కాళహస్తికవి వసు చరిత్రను శ్రవ్యకావ్యముగా ననువదించినాడు"అని పుట్టపర్తి నారాయణాచార్యులు తెలిపారు.

సంస్కృతంలో భట్టబాణులపలుకబడి అనిర్వచ నీయం. "బాణోచ్ఛిష్టం జగత్సర్వం" అనిపండితులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. అతని తరువాత సంస్కృతంలో అటువంటివారు పుట్టలేదు. అలాగే తెలుగులో భట్టు మూర్తి భాషతో అతడు ఆడినది ఆట, పాడినది పాట. అతని నోట ఏ మాట వచ్చినా అందులో ఒకశ్లేష -ఒక వైచిత్రి ఉంటుంది.

**ఇతివృత్త మూలము :**

వసు మహారాజు శుక్తిమతీ కోలాహలుల పుత్రికయైన గిరికను వలచి వివాహమాడిన వృత్తాంతము వసుచరిత్ర లోని వస్తువు. రామరాజభూషణుడు ఈ కథను మహా భారతము నుండి గ్రహించాడు. భారతము ఆది పర్వములో నన్నయ 12 గద్య పద్యములలో ఉ పరిచరవసు వృత్తాంతమును చెప్పాడు. స్వల్పమైన ఈ కథను గ్రహించి రామరాజభూషణుడు "రసోచిత

చమత్క్రియా కల్ప భవ్యంబుగా" వర్ణనలను చేర్చి 800 గద్య పద్యములలో అద్వితీయ ప్రబంధముగా నిర్మిం చాడు.

## చమత్కార వైచిత్రి :

"అరిగా బంచమమేవగించినవలాలవ్వేళహిందోళవై
ఖరి బూనన్ బికజాతమాత్మరవభంగవ్యాకులంబైవనీ
ధరనాలంబితపల్లవవ్రతవిధుల్దాల్పందరీయధ్వనిన్
సరిగాగైకొనియెన్వసంతముమహాసంపూర్ణభావోన్నతిన్

శిశిర వసంతాల సంధి కాలం వచ్చింది. అప్పుడు యువతులు హిందోళ రాగంలో ఆలపించారు. ఆ రాగానికి పంచమ స్వరం వర్జ్యం. పికములకు పంచమస్వరమే ప్రాణం. అది లేని హిందోళం వాని చెవులకు వ్రోటైనది. ఎట్లా అయినా ఆ జవ్వనుల సంగీతంలో తాము స్థానం సంపాదించుకోవాలని అనుకున్నవి. అడవులలో చిగుళ్ళు మేయిచు వ్రతము పట్టినవి. వాని తపస్సు పండినట్లు వసంతము వచ్చింది. ఇక ఏముంది కలకంఠ నాదాలతో స్త్రీలుపల్లవులు మేలవించి వసంత రాగము ఆలపించారు. ఆ రాగం పికధ్వనినికూడా తనలో కలుపు కొని తన ఆదరతను ప్రకటించె నట. వసంతము షాడవ రాగము, కానీ రామరాజభూషణుని అభిమతమున అది సంపూర్ణమేమో.

"అరిగా- సరిగా" అన్న పదాలలో మరికొంత చమ త్కారం ఉంది. ఆ స్త్రీలు పంచమము "సరిగా" నేవగిం చారట. అనగా శత్రువుగా అన్న అర్థము స్పష్టమే. ఋషభ స్వర వర్జ్యముగానని అర్థాంతరము హిందోళమునందు- పంచమంతోపాటు ఋషభము కూడా వర్జ్యమే. వసంత పంచమమును "సంగా" స్వీకరించెను. అనగా ఆరోహ ణములో షడ్జ -ఋషభ -గాంధారయుక్తముగాననుట! ఇది రామరాజభూషణుడు చూపిన చమత్కారం .

## పద వైచిత్రి :

"చిగురు కొమ్మచే వగలవిగానుండగా నితరములేమని చెమ్మవలె" అనే ధ్వని పెద్దన మనుచరిత్రలో మూడవ ఆశ్వాసంలో "తామర తంపరై ప్రియులు దారు విహారము సల్పుచోట" అని "తామర తంపర" శబ్దాన్ని ప్రయోగిం చారు. "ఎక్కువగా" అనేఅర్థంలో వాడారు. భట్టుమూర్తి ఇలా వాడారు.

సీ . "తనయిల్లు దామరతంప మై మెఱయ సం
పన్నలినాక్షి గా పున్నచోటు,
వలరాజు ముజ్జగంబులు గెల్చి దర్ప మే
ర్పడ నిజాంకశరంబు లిడిన చోటు,
వలిగాలి వన్నగావలిగాహితగరాగ్ని
ఘోరసంజ్వరము వీడ్కొనిన చోటు..."

ఇక్కడ 'తామరతంపర" అనే శబ్దం తామరలల్లు కోవడంలో పుట్టింది. తరువాత ఆ పదం "దండిగా" అనే అర్థంలో ప్రయుక్తమయ్యింది. ఆపదం యొక్క మూలమును స్పృశించి, దానిని ఆ అంశంలోనే వాడడం భట్టుమూర్తి వైశిష్యం.

## శ్లేష వైచిత్రి :

శ్లేషను వాడడడంలో భట్టుమూర్తికి ఉన్న శక్తి మరెవ్వరికి లేదు. అతడా విద్యలోఎన్నో చమత్కారాలు చేశారు.

"ఆ రాజధానికధిపతి
యై రాజిలు వసునృపాలు డతడసిధారా
ధారాధర ధారాజల
భారాహత రాజహంస పద్మోదయుడై"

ఈ పద్యం రూపకాలంకార యుక్తమై అర్థం కొంచెం క్లిష్టంగా ఉన్నా పద్యంలోని శయ్య విన్న వెంటనే ఆనందాన్ని కలిగిస్తుంది. వర్షాకాలం వచ్చిందంటే హంసలు పారిపోతాయి. వాటికి వర్షంపడదు. 'మేఘ సందేశంలో కాళిదాసుకూడా ఈ విషయాన్నే చెప్పాడు. పద్మాలు కూడా వర్షానికి దళాలు రాలి కుళ్ళిపోతాయి. నన్నయ భారతంలో ఈ అంశం స్పష్టంగా చెప్పబడింది. వసురాజు ఖడ్గధార మేఘధారవంటిదయితే ఇక్కడ రాజహంస, పద్మోదయ శబ్దాలు శ్లేషిస్తాయి. రాజహంసలు అంటే రాజశ్రేష్టులు అని, పద్మోదయం అంటే ధనాభ్యుదయం అని చెప్పాలి. ఈ పద్యం ఇంతటి అర్ధచమత్కారం ఉన్నా అవిచారిత రామణీయకానిదే పైచేయి.

"అనుకూల ఖేలనాయత్త జీవన మైత్రి

నడరి నర్మద బోటియై భజింప,
నూర్మికా కంకణ ద్యుతి కలాపము దోప
బాహుద కైదండ బరిఢవింప,
సముది తారా వసంభ్రమ సాంద్రయై పారె
సారెవేత్రవతి హెచ్చరిక దెల్ప
గంభీర రస గుంభసంభృత ప్రౌఢిమ
తోసరస్వతి పల్కు దోడుగాగ,

తే. గులములో బెద్దయున మూల్య గుణ మణి ప్ర
కాండ పరిపూర్ణయును, గాన గారవమున,
నఖిల నదులునుఁదను, గొల్వనను దినంబు
నలువ కోలువునకేగునన్నది యతీంద్ర !

అనే చోట శుక్తిమతి నినది అనే అర్థంలోనూ, స్త్రీ అనే అర్థంలోను వర్ణించడం జరిగిన అలాగే "సుమనోధి వాస భాసుర అనే పద్యంలో పర్వతార్థం ప్రకృతమైనా కోలాహలునిపరమైన అర్థంలో పద్యం నడచినది. రామరాజ భూషణుని శ్లేషలో చూపించిన చిత్రము. ఇటువంటివి ఎన్నో చెప్పవచ్చు.

**సంగీత వైచిత్రి :**

వసుచరిత్రలో భట్టుమూర్తికి గల సంగీతాభినివేశాన్ని సూచించే పద్యాలు అధికంగానే ఉన్నాయి. గ్రంథమంతా ఆ విషయానికి ఉదాహరణగా చూడవచ్చు.

"ఇది సంధింపగ వేళయందు వసురాజేంద్రుండు నీరంధ్ర నీ
రదవార ప్రతి సీర వెల్వడిన తారాభర్త లీలన్లతా
చ్ఛద సంఛాదిక బాసి నిల్చె నెదుటన్ సారంగ రాగ భ్రమ
న్మద భృంగీరు ఆవంది మాగధ కథా మాధుర్యమున్ దేల్పగన్ "

అనే పద్యం సంగీతానుగుణంగా ఉంటుంది.

స్త్రీలకు సంగీతం, పురుషులకు సాహిత్యం తగిన విద్యలని భట్టుమూర్తి భావించారేమో, అతను స్త్రీలను గురించి చెప్పేటపుడు రాగాలను ధ్వనింపజేశారు. శుక్తిమతిని కళ్యాణి రాగంతో సంభోధించారు.

"చరణా గ్రానమితా చలేంద్రుడు, సదా సన్మార్గ సంచారిసు
స్థిర కల్యాణ సమాఖ్యుడా వసుధరా దీశుండు వో, గోత్రశే
ఖర ! గంగావచనంబ సార్థమగునే కల్యాణినీ కన్నె
నన్నర నాథాగ్రణి రాణిజేసి కనుమానానా విదైశ్వర్య ముల్."

**ప్రకృతి వర్ణనా వైచిత్రి :**

భట్టమూర్తి ప్రకృతి వర్ణనలో కూడా తనదైన స్థానం నిలుపుకున్నారు. సూర్యాస్థమయ వర్ణన, సాయం సంధ్య వర్ణన, చక్రవాక వర్ణన, రాత్రి వర్ణన , నక్షత్ర శోభ, చంద్రోదయం, వెన్నెలవంటి ప్రకృతి వర్ణనలు చేశారు.

"హరిదంబోరుహ లోచనల్లగన రంగాభోగ రంగత్తమో
భర నేపథ్యము నొయ్య నొయ్య సడలింపన్, రాత్రి శైలూషికిన్
వరుసన్ మౌక్తిక పట్టమున్, వితలమున్, వక్త్రంబునుం దోచెనా
హరిణాం కాకృతి వార్చెరే కయి, సగంపై, బింబమై తూర్పునన్"

ఇలా వసుచరిత్రలోని విశేషాలు అనేకం, "సాహిత్య-సమాలోచనామృతం" అనే మాట వసుచరిత్రకు సార్థకం అని చెప్పడంలో సందేహం లేదు.

**ముగింపు :**

గిరికా వసురాజుల ప్రణయ వృత్తాంతం ఇతివృత్తంగా వర్ణనా చతుర్యంతో శ్లేష ధ్వని చాతుర్యం చేత అలంకార విన్యాసం చేత, భాషా ప్రౌఢి చేత, కవితా పాటవము చేత వసుచరిత్ర ఆంధ్రవాఙ్మయంన ఒక అపూర్వ కవితా సృష్టి.

**ఉపయుక్త గ్రంథ సూచి:**

1. నాగయ్య జి. తెలుగు సాహిత్య చరిత్ర, రెండవ సంపుటి,స్టూడెంట్స్ ఆఫ్ సెట్ ప్రింటర్స్ , తిరుపతి, నాల్గవ ముద్రణ, 2003.
2. రామ రాజభూషణుడు, వసుచరిత్ర, ఎమెస్కో పబ్లికేషన్స్, ఏలూరు ,విజయవాడ , డిసెంబర్ 2002.
3. సుబ్రహ్మణ్యం, జి. వి. సారస్వత వ్యాసములు ప్రథమ సంపుటి, ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ, కళాభావన్ హైదరాబాద్ 4. ముద్రణా 1981.

★★★

# ఎంత చెప్పినా తరగని ఇందిరాగాంధీ

- డా॥. అంగటి పైడిరాజు, అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, డా॥. లంకపల్లి బుల్లయ్య కళాశాల, విశాఖపట్టణం.

**వ్యాస సంగ్రహం :**

ఎంత చెప్పినా తరగని ఇందిరాగాంధీ కథలో ఇందిరా గాంధీ గారి మాటతీరు, నడవడిక, ధైర్య సాహసాలు, రాజకీయ అంశాలు, ఇతర దేశనాయకులతో ప్రవర్తించే తీరు, ప్రెస్‌మీట్లలో అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే విధానం, ఇందిరాగాంధీ వ్యక్తిగత అంశాలను విశ్లేషించడం ఈ వ్యాసం ప్రధానోద్దేశం.

**ముఖ్యాంశాలు :**

సాహిత్యం, కథ, మానవ మనస్తత్వం, వ్యంగ్యం మొదలైనవి.

**ఉపోద్ఘాతం :**

మాలతీ చందూర్ గారు వెంకటాచలం, జ్ఞానాంబ దంపతులకు 1928 డిసెంబర్ 26న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా, నూజివీడులో జన్మించారు. 1947 చివరలో నాగేశ్వరరావు చెందూర్‌ని వివాహం చేసుకొని మద్రాసులో స్థిరపడ్డారు. 2013 ఆగష్టు 21 (84వ ఏట) చెన్నైలో పరమపదించారు. ఈమె ప్రముఖ భారతీయ రచయిత్రి. నవలా రచయిత్రి మరియు కాలమిస్ట్. ఈమె 1949లో నవలా రచయిత్రిగా తన వృత్తిని ప్రారంభించి తెలుగులో సుమారు 26 నవలలు, ఇతర భాషల నుంచి 300కి పైగా నవలలు తెలుగులోనికి అనువదించారు.

**రచనలు :**

**కథలు :**

అక్క, అచ్యుతం, ఎంతచెప్పినా తరగని ఇందిరా గాంధీ, ఎవరెంత?, ఏడుకొండలవాడా, ఏనాటి జగన్నాథ్, కాంతమ్మ రెండో కూతురు, కారుణ్యం, క్షణికం, జమున వేసిన భారం, జీవితపు విలువ, జూలీ, డాబాయిల్లు, తనూ నీరజా, త్రిమూర్తులు, నాన్న, పరీక్ష, పాప, ప్రేమలేఖ, బేబీ, బొన్సాయ్, మద్రాసీ, మన్ను, మాటివ్వండి, మేఘా పహరణం, మైకం, రక్షించా, రాజీవలోచన, రేణుకాదేవి, ఆత్మకథ, లక్ష్మీదేవి నవ్వు, లగ్న బలిమి, లజ్ కార్నర్, వాకింగ్ హాస్పిటల్, వారి సఖి, విజయ రానన్నది, విలువ ఎంత, వెన్నెల్ల సన్నజాజులు, వేడి కాఫీ, వ్యాధిగ్రస్తుడు, శానమ్మ, శునకముఖి, షణ్ముగం, సంప్ పెళ్లి, సామాజిక స్పృహ, సుశి మొదలైనవి కథలను వ్రాయగా, అవి ఆనందవాణి, జ్యోతి, ఆంధ్రజ్యోతి, పారిజాతమ్, వనిత, ఆంధ్ర పత్రిక, ఆంధ్రప్రభ, కిన్నెర, ఇండియా టుడే వంటి దిన, వార, పక్ష, మాస, వార్షిక ప్రత్యేక సంచికల్లో ముద్రింపబడి ప్రజల మన్ననలను చూరగొన్నాయి.

**నవలలు :**

శతాబ్ది సూరీడు, శిశిర వసంతం, హృదయనేత్రి, భూమిపుత్రి, మధుర స్మృతులు, ఆలోచించు, ఏమిటీ జీవితాలు, మనసులోని మనసు, కలల వెలుగు, కాంచన మృగం, బ్రతక నేర్చిన జాన, ఏదిగమ్యం? ఏమి మార్గం, మేఘాల మేలిముసుగు, వైశాఖి, ఓ మనిషి కథ, లావణ్య, రెక్కలు చుక్కలు, గౌతమీ పుత్రి, సద్యోగం, ఎన్ని మెట్లెకెనా, జయలక్ష్మి, కృష్ణవేణి, రాగరక్తిమ, నన్ను అడ గండి, నవలా మంజరి(1 నుండి 6 భాగాలు) మొదలైనవి.

**అవార్డులు :**

1987లో తన 'హృదయనేత్రి' నవలకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, 1992లో ఇదే నవలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, 1990లో ప్రతిష్టాత్మకమైన భారతీయ భాషా పరిషత్ అవార్డు, 1996లో రాజా లక్ష్మీ అవార్డు, తెలుగు విశ్వవిద్యాలయం అవార్డు, 2005లో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆమెకు గౌరవ డాక్టరేట్ మరియు ఆంధ్ర విశ్వకళాపరిషత్ వారు కళా ప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది. 2005లో చెందూర్ దంపతులకు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ స్థాపించిన మొదటి లోక్ నాయక్ ఫౌండేషన్ అవార్డును అందుకున్నారు.

**ఇందిరాగాంధీ ఎదుర్కొన్న సవాళ్లు :**

ఎంత చెప్పినా తరగని ఇందిరాగాంధీ కథలో ఎన్నో

సవాళ్లను ఎదుర్కొన్నారు. "లక్షలూ, కోట్లూ శరణార్థులు మా దేశం మీదకి వచ్చి పడుతున్నారు. మీరు పాకిస్తాన్‌తో సంప్రదించి వారిని తిప్పిపంపగల పరిస్థితులు కల్పించండి దేశ విదేశాలకి వెళ్లి చెప్పినప్పుడు, ఎవరూ వినిపించు కోలేదు సరికాదా, ఇండియా శరణార్థులను ప్రోత్సహిస్తోం దని అన్నారు".

ఆ కాలంలోనే జయప్రకాష్ నారాయణ్ బంగ్లాదేశాన్ని గుర్తించడంలో ఇండియా జాప్యం చేస్తున్నదని అన్నప్పుడు 'జయప్రకాష్ నారాయణ్ స్వతంత్ర భారతీయ పౌరుడు. ఆయనకు గల స్వతంత్రం ప్రధానమంత్రిగా నాకు లేదు. నా ప్రజ, నా దేశ శాంతి భద్రతలు నా ప్రథమ బాధ్యత. దీని తరువాతనే మిగతావి. పాకిస్తాన్ అకారణంగా మమ్మల్ని రెచ్చగొట్టి దాడి చేస్తే, ఆ సంగతి వేరు. పరిస్థితిని బట్టి ఏం చెయ్యాలో మాకు తెలుసు' అన్న సమాధానం తన దేశం పట్లా, ప్రజల పట్లా గల ప్రథమ బాధ్యత విశదమైనది.

ఆమె ప్రధాని అయ్యే నాటికి మనదేశం ఆహార ధాన్యా లను దిగుమతి చేసుకునేది. ఒక పదేళ్ళలో ఇండియా ఆహార ధాన్యాలని ఎగుమతి చేయగలిగి నంతటి సుస్థిరత సంపాదించగలిగిందంటే ఇదంతా ఇందిరాగాంధీ 'గ్రీన్ రివల్యూషన్' ద్వారా తెచ్చిన మార్పే. భారతదేశంలోని బీద రైతులకు ఆమె ఇచ్చిన చేయూత, ఇండియా చేసిన ఈ కృషిని అంతర్జాతీయ స్థాయిలో అందరూ గుర్తించారు. అన్నిటికంటే ఆసియాలో జరిగిన పదిహేనవ 'ఎఫ్.ఎ.ఓ. (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్) కాన్ఫరెన్సులో ఆమె ఇచ్చిన ఉపన్యాసం విని ముగ్ధుడై, ఒక శ్రోత అక్కడి కక్కడ డెబ్బయివేల డాలర్లు డొనేషన్ ఇచ్చి, ఈ డబ్బు ఎలా వినియోగించాలన్నది నిర్వాహకు లకు వదిలేశాడు. ఆ ధనాన్ని ఎలా వాడాలని, ఏ పథకా నికి వాడాలని నిర్వాహకులు ఇందిరాగాంధీని అడగ్గా (చివరివారు, గుర్తు తెలియనివారు, అడుగునున్న వారు, అతి చిన్నవారి కోసం) వాడమన్నారట.

## ఇందిరాగాంధీలోని హాస్య కోణం :

ఇందిరాగాంధీ గారి గురించి కొందరు మాట్లాడుతూ, ఆమెకి నవ్వడం చేతకాదు, మొండితనంతో పాటు విపరీతమైన సీరియస్ నెస్ కూడా వుందంటుంటారు. అయితే వ్యక్తిగతంగా పరిచయం ఉన్నవారు మాత్రం ఇందిరాగాంధీ తనను చూసి తాను నవ్వుకోవడమే కాదు, ఇతరుల బలహీనల పట్ల సునిశితమైన హాస్యం వెదజల్ల గలదంటారు.

ఇందిరాగాంధీని అనేకమంది ఫోటోగ్రాఫర్స్ ఫోటోలు తీశారు. పెయింట్ చేశారు. కార్టూన్స్ వేశారు. కార్టూన్స్‌లో ఎక్కువభాగం ఆమె ముక్కు సాగదీయడం చేస్తుండే వారు. ఒకసారి ఇందిరాగాంధీని ఒక ఫారిన్ జర్నలిస్టు ఫోటో తియ్యబోతుంటే, ఫోటోకి సిద్ధం అవుతూ 'దయచేసి నా ముక్కును మటుకు మరీ పొడుగ్గా తియ్యకు, ఇప్పటికే చాలామంది సాగదీసి పారేశారు కార్టూన్స్‌లో' అని తను నవ్వి, అందరినీ నవ్వించారట ఇందిరాగాంధీ గారు.

## ఇందిరాగాంధీలోని వ్యంగ్య కోణం :

అమెరికన్ ప్రెస్ ఎంత నిర్దాక్షిణ్యంగా ప్రశ్నలు వేసి, వుక్కిరిబిక్కిరి చెయ్యగలదన్నది ప్రపంచ విదితమైన విషయం. అలాంటి ఎన్.బి.సి. స్టూడియోస్ వెళ్లింది ఇందిరాగాంధీ ప్రోగ్రాంలో పాల్గొనడానికి.

మీకు లిండన్ గెట్టిన్ బర్గ్ ఎడ్రస్ కంఠతా వచ్చా? వొప్పచెప్పగలరా? అని ప్రశ్నించారక్కడి ప్రెస్‌లోని ప్రతి నిధులు. దేనికా ప్రశ్నని అడగ్గా మా దేశం గురించి మీకెంత తెలుసో కనుక్కుందామని అన్న ప్రశ్నకు జవాబుగా, ఆ ముందురోజు ఆమెతో అమెరికా ప్రెసిడెంట్ కెనడీ చెప్పిన మాటలు చెబుతూ ఇలా అన్నారు. సిమ్హపు గుహలోకి అడుగుపెడ్తున్నావని హెచ్చరించిన విషయం వారితో అనగా, మేము సింహాలము కాదు. మీ మీద గౌరవమూ, అభిమానమూగల వ్యక్తులని ప్రెస్‌క్లబ్ విలేకరులు సంజాయిషీ చెప్పకుంటుంటే" ఈ మధ్య నేను ఆఫ్రికా వెళ్ళొచ్చాను. అక్కడి అడవిలో సింహాలు కూడా చాలా మర్యాదగానూ, అభిమానంతోనూ ప్రవర్తించాయి" అంటూ వ్యంగ్యంగా బదులిచ్చారు ఇందిరాగాంధీ గారు. ఇదంతా ఇందిరాగాంధీ గారు ప్రధాని కాని రోజుల్లో జరిగింది.

## ఇందిరాగాంధీ రాజకీయరంగ ప్రవేశం :

ఇందిరాగాంధీ రాజకీయ ప్రవేశానికి వెనుక నెహ్రూ

గారి ప్రణాళికలు, ప్రయత్నాలు వున్నాయని విమర్శించే వారే ఆమెలోని రాజకీయ విజ్ఞతకి ఆశ్చర్యపడుతుండే వారు. ఆమె ఒక నిశ్చయానికి వచ్చేదాకా ఎంత మదనపడి, ఎన్ని దేశాల ప్రతినిధులతో చర్చించేదో బంగ్లాదేశ్ విమోచన సమయంలో అందరూ ఎరుగుదురు.

ఘటికురాలు, రాజకీయ పరిణతి గల ఈమెని చూసి చూడగానే, అందరికీ ఈమె అబల, గట్టిగా గాలి వీస్తే పడిపోయేంత అర్భకురాలుగా అనిపించేది. పైకి అబల వలె కనిపించే ఈమె, వజ్ర సంపల్పురాలన్న విషయం కాలక్రమేణా ప్రపంచ నాయకులకు తెలిసివచ్చింది. అయితే ఈమెని మొదటిసారి చూసినపుడు, అప్పటి అమెరికన్ ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్ 'మొరటుగా, మొండితనంతో ఎత్తులు వేసే పురుష ప్రపంచపు జిత్తుల రాజకీయాలలో ఈ అబల ప్రవేశించింది. నాజూగ్గా, చిగురుటాకులా వున్న ఈమెను రాజకీయపు తాకిడుల నుంచి కాపాడాలి, నేను కాపాడుతాను' అన్నారట ప్రక్క వారితో. ఆ మాటలు విన్న ఇందిరాగాంధీ మనసులో ఎంతగానో నవ్వుకున్నారు.

## ఇందిరాగాంధీ వ్యక్తిగతం :

ఇందిరాగాంధీ గారికి చిన్న పిల్లలంటే చాలా మక్కువ. అందుకే చిన్న పిల్లల విషయంలో ఇందిరాగాంధీకి గల ఆరాటం ఈ నాటిది కాదు. పండిట్ నెహ్రూ ప్రధానిగా వున్న రోజుల నుంచీ ఆమె భావి పౌరుల కోసం చిత్రకళ, సినిమాలు, బాలల ఉత్సవాలు ఇలా ఎన్నో కొత్త పథకాలు రూపుదాల్చడానికే ప్రయత్నాలు చేస్తుండేది. ఈనాడు అంతర్జాతీయ స్థాయిలో బాలలకు చిత్రకళలో పోటీలు నిర్వహిస్తున్నారంటే అందుకు ప్రాతిపదిక వేసిన వ్యక్తి ఇందిరాగాంధీ. 'శంకర్ వీక్లీ'లో వెయ్యి మంది పిల్లలతో ఆరంభమైన పోటీ ఈనాడు దేశ దేశాల బాలలకు పాకింది.

నెహ్రూ కాలంలో అంటే అరవైల్లో ఇందిర ఆధ్వర్యంలో ప్రజాహిత కార్యాల కోసం నిధులు సేకరించడం జరిగింది. ఈ డబ్బు ఎలా వినియోగించాలో అన్నది నెహ్రూ గారు తన సహజ ధోరణిలో పొడవాటి జాబితాతో చిన్న ధర్మోప దేశం ఇచ్చారు కూతురుకి. ఆ ఉపన్యాసం అంతా విని, ఇందిరాగాంధీ 'నాన్నా, ఈ డబ్బుని ఏం చెయ్యాలో, ఎలా వినియోగించాలో ముందే నిశ్చయం చేసుకున్నాం. ఇది చిల్డ్రన్స్ ఫండ్‌కి కేటాయిస్తున్నాం' అంది నవ్వుతూ దృఢమైన కంఠంతో.

ప్రఖ్యాత గాయని ఎం.ఎస్. సుబ్బలక్ష్మి తమ తండ్రి కాలం నాటి కుటుంబ స్నేహితురాలైనా, ఆ స్నేహాన్ని అలానే పదిలంగా కాపాడుకుంటూ రావడం ఆమెకి ఆమే సాటి. ఎం.ఎస్. సుబ్బలక్ష్మి అతిథిగా వున్న రోజుల్లో ఆ సంగీతకారిణి కంఠం దెబ్బతీసేవి, ఆమెకు సరిపడనివైన పదార్థాలను భోజనాల బల్ల దగ్గరకు రానిచ్చేది కాదు. అలాంటివి వండకూడదని ఆంక్షలు విధించేది ఇందిరా గాంధీ.

ఇందిరాగాంధీని చూడడానికి తల్లిదండ్రులతో పాటు వచ్చి, సెక్యూరిటీ కారణంగా సెక్యూరిటీ వారు తనని లోనికి రానివ్వని కారణంగా నిరాశతో బయట కూర్చున్న పదేళ్ళ అశోక్‌ని ప్రత్యేకంగా పిలిచి, మాట్లాడి, ఆ పసివాడితో కలిసి ఫోటో తీయించుకోగల హృదయ వైశాల్యం వున్న వ్యక్తి ఇందిరాగాంధీ.

## ముగింపు :

పువ్వులు మాట్లాడతాయి. పువ్వులకు హృదయం వుంది. క్రూర జంతువులకు బ్రతికే హక్కు వుంది. ఈ దేశానికి, ఈ ప్రజలకు స్వేచ్ఛతో బ్రతికగల నైతిక శక్తి వుంది అని వివిధ కోణాల నుంచి వివిధ రకాలుగా చూడగల జాతీయ, అంతర్జాతీయత మూర్తీభవించిన మానవతావాది ఇందిరాగాంధీ. అందుకే ఆమె ఒకసారి 'ఈ ఇందిరాగాంధీ వున్నా లేకపోయినా మా దేశవాసులు, మా భారతీయులు ఏనాడూ పిరికిపందని తమ నాయకునిగా ఎన్నుకోరు అన్న ప్రగాఢమైన విశ్వాసం నాకు వుంది' అని అనగలిగింది. ఈ ప్రజల పట్ల, ఈ జాతి పట్ల అంతటి ప్రేమాభిమానాలు గల స్థితప్రజ్ఞురాలు ఇందిరా గాంధీ అనడంలో ఎటువంటి సందేహం లేదు.

## ఉపయుక్త గ్రంథాలు :

1. ఎంత చెప్పినా తరగని ఇందిరాగాంధీ కథ. 2. శతాబ్ది సూరీడు నవల, 3. అంతర్జాలం ★

BHAVAVEENA
Vol. 22, Issue. 03, March 2025  ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# అభ్యుదయ కవిత్వం

- డా॥. బోయినిపల్లి ప్రభాకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ధర్పల్లి, నిజామాబాద్.

**ఉపోద్ఘాతం :**

తెలుగు సాహిత్యం వేయి సంవత్సరాలుగా ఎన్నో దశలను దాటుకుంటూ, సమాజంలోని మార్పులకు అనుగుణంగా మారుతూ వచ్చింది. సమాజానికి, సాహిత్యానికి చాల దగ్గరి సంబంధముందని ఆధునిక సాహితీ కర్తలు చక్కగా గుర్తించారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో సంఘ సంస్కరణ, జాతీయవాద, కాల్పనికవాద (భావ కవిత్వ) సాహిత్యాల తర్వాత క్రీ.శ. 1930-75 మధ్య కాలంలో శక్తివంతంగా వచ్చినదే అభ్యుదయ కవిత్వం. ఇది ఊహాలోకాల్లో విహరిస్తున్న ఆధునిక కవిత్వాన్ని భూమార్గం పట్టించి, సామాన్య మానవున్ని సాహిత్యానికి కేంద్ర బిందువును చేసింది.

ప్రసిద్ధ భావకవులైన రాయప్రోలు సుబ్బారావు, దేవుల పల్లి వేంకట కృష్ణశాస్త్రి కవిత్వాన్ని 1930 ప్రాంతంలో అనేక మంది సమకాలీన కవులు గుడ్డిగా అనుకరించి తమ కవిత్వాన్ని రచించారు. పదాల వ్యక్తీకరణకే ప్రాధాన్యత పెరిగి, అర్థ గాంభీర్యతకు స్థానం తగ్గడం; ఆత్మాశ్రయ ధోరణి పెరిగి సంఘదృష్టి మరుగున పడిపోవడం లాంటిస్థితిలో భావకవిత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి; వాస్తవిక దృక్పథం, మానవతావాదం, ప్రగతిశీల మార్పు ప్రధాన లక్షణాలుగా మార్క్సిస్టు దృక్పథంతో శిష్లా ఉమామహేశ్వరరావు, తిక్కవరపు పట్టాభిరామిరెడ్డి (పఠాభి), శ్రీరంగం శ్రీనివాసరావు, శ్రీరంగం నారాయణ బాబు, ముద్దుకృష్ణ, పురిపండా అప్పలస్వామి, అబ్బూరి రామకృష్ణారావు, రోణంకి అప్పారావు, ఆరుద్ర, దాశరథి కృష్ణమాచార్య, కాళోజీ నారాయణరావు మొదలైన కవులు తెలుగు సాహిత్యంలో అభ్యుదయ కవిత్వాన్ని రచించారు.

**నేపథ్యం :**

1. 1917 నాటి రష్యన్ సోషలిస్టు విప్లవం నెలకొల్పిన శ్రామిక వర్గ సమసమాజ నిర్మాణం ప్రపంచ వ్యాప్తంగా కవులనూ, కళాకారులనూ ప్రభావితం చేసింది.
2. 1934 నాటికి జర్మనీలో హిట్లర్, ఇటలీలో ముస్సోలినీ, జపాన్‌లో టూజో మొదలైన నియంతలు అధికారాన్ని చేజిక్కించుకోవడంతో రెండవ ప్రపంచయుద్ధ ప్రమాద సూచికలు కన బడ్డాయి. ప్రముఖ సోషలిస్టు రచయిత మాక్సింగోర్కి ప్రయత్నంతో 1935 ప్రారంభంలో సంస్కృతి పరిరక్షణ కోసం పారిస్‌లో అంతర్జాతీయ రచయితల సదస్సు జరిగింది. ఈ సదస్సులో క్రిస్టఫర్ కాల్డ్‌వెల్, లూయీ ఆరగాన్, రాల్స్‌ఫాక్స్ లాంటి విదేశీ రచయితలతో పాటు, ఆరోజుల్లో లండన్‌లో చదువు కుంటున్న భారతీయ విద్యార్థులు సజ్జాద్ జహీర్, ముల్క్‌రాజ్ ఆనంద్, కె.ఎస్.భట్, ఎం.డి. తాసీర్ కూడా హాజరయ్యారు. ఆ సదస్సులో జరిగిన చర్చలను, సాహిత్య విశ్లేషణలను విని ప్రేరణ పొంది 'భారత అభ్యుదయ ప్రణాళిక'ను తయారు చేశారు.
3. 1936 నాటి స్పెయిన్ అంతర్యుద్ధంలో వివిధ దేశాల కవులు, కళాకారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో 'అభ్యుదయ రచయితల సంఘం' ఏర్పడింది. ఈ సంస్థ ప్రేరణతో వెలువడిన కవిత్వం అభ్యుదయ కవిత్వంగా ప్రచారంలోకి వచ్చింది.
4. 1936 ఏప్రిల్ 9,10 తేదీల్లో లక్నోలో మున్షీ ప్రేంచంద్ అధ్యక్షతన 'అఖిలభారత అభ్యుదయ రచయితల ప్రథమ మహాసభలు' జరిగాయి. ఆంధ్ర ప్రాంతం నుండి అబ్బూరి రామకృష్ణారావు ఈ సభలలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. అక్కడి

నుండి తెచ్చిన ప్రణాళికను శ్రీశ్రీ, శ్రీరంగం నారాయణ బాబు, ఆరుద్ర, చాగంటి సోమ యాజులు, రోణంకి అప్పలస్వామి, పురిపండా అప్పలస్వామి మొదలైన సాహితీవేత్తలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఎంతో ప్రేరణ పొందారు. ఈ ప్రేరణతో వీరు రాసిన కవిత్వాన్ని తొలినాళ్ళలో అభ్యుదయ కవిత్వంగా గుర్తించడం ప్రారంభమైంది.

5. 1943లో ఆంధ్రప్రాంతంలో అభ్యుదయ రచయితల సంఘాన్ని ఏర్పాటు చేశారు. తాపీ ధర్మారావు అధ్యక్షతన తెనాలిలో ప్రథమ మహాసభ జరిగింది. ఆ తర్వాత అభ్యదయ కవిత్వం వేగాన్ని అందుకుని తెలుగునాట నాలుగు దిక్కుల్లో సామాన్య మానవుని జీవిత స్థితిగతులను బాగుచేయడానికి, ప్రజలను చైతన్యవంతుల్ని చేయడానికి ఎంతో కృషిచేసింది.

**1. అభ్యుదయం :**

'అభ్యుదయం' అనే పదానికి శుభం, మంగళం అని రూఢ్యర్థాలు. ఈ పదాన్ని ప్రగతి, పురోగమనం అనే అర్థాల్లో కూడా వాడుతున్నారు. ఇంగ్లీషు progress అనే మాటకు సమానంగా తెలుగులో ఈ పదాన్ని వాడు తున్నాము. కవిత్వంలో అభ్యుదయం గురించి 1946లో మూడవ అభ్యుదయ రచయితల మహాసభలో శ్రీశ్రీ అధ్యక్షోప న్యాసం చేస్తూ... "అభ్యుదయ రచయితలు తెచ్చిన విప్లవం రసావిష్కరణకు, రసాస్వాదనకు సంబంధించినది. సాహిత్యం ఒక భోగవస్తువుగా పరిగణించే దృక్పథం మీద వీరు తిరుగబడుతున్నారు. నేటి రచయితకు ప్రజలే ప్రమాణము. కొన్ని కారణాల వల్ల సాహిత్యానికి దూరమైపోయిన ప్రజల జీవితాలను మళ్ళీ సారస్వతోన్ముఖంగా తిప్పటానికి నేటి రచయితలు పాటుపడుతున్నారు" అని చెప్పాడు.

**2. అభ్యుదయ కవిత్వ ప్రధాన లక్షణాలు :**

1. సామాన్య మానవుని ప్రాధాన్యత
2. గతకాలపు ఘనకీర్తి నిరసన
3. వర్గ సంఘర్షణ
4. వీరగాథా కథనం
5. యుద్ధ విముఖత్వం
6. శాంతిప్రియత్వం
7. సమసమాజ నిర్మాణం
8. విశ్వమానవ శ్రేయస్సు
9. వాస్తవికతా దృష్టి
10. మార్క్సిస్టు దృక్పథం

**3. అభ్యుదయ కవిత్వం - తొలితరం కవులు :**

1930-40 ల మధ్య శ్రీశ్రీ, శిష్ట్లా, పఠాభి, నారాయణ బాబు, ముద్దుకృష్ణ, పురిపండా అప్పలస్వామి మొదలైన కవులు భావకవిత్వం మీద తిరుగుబాటు చేసి సరికొత్త ప్రయోగాలతో ఆధునిక సాహిత్యాన్ని ముందుకు తీసు కెళ్ళారు.

1. శిష్ట్లా 1930 నుండి తాను రచించిన వచన కవిత్వాన్ని 1938లో 'నవమి చిలుక', 'విష్ణుధనువు' కవితా సంపుటాలుగా వెలువరించాడు. తాను కొత్తగా రాసిన కవిత్వానికి 'ప్రాహ్లాద కవిత్వం' అని పేరుపెట్టాడు.

2. పఠాభి 1930లో కలకత్తాలో చదువుకుంటున్నప్పుడు ఆ నగరంలో విలయతాండవం చేసిన ఆకలి, దారిద్ర్యం, విలువలను కోల్పోయిన మనుష్యులను కళ్ళార చూశాడు. అప్పుడు అతనికి రవీంద్రుని సౌందర్య భావన, భావకవుల వర్ణనలు అర్థ రహితంగా అనిపించాయి. పాత విలువలను ధ్వంసం చేస్తూ 'ఫిడేలు రాగాల డజన్' పేరుమీద 12 వచన గేయాలు రాశాడు.

"నా ఈ వచన పద్యాలనే దుడ్డుకర్రల్తో / పద్యాల నడుముల్ విరగదంతాను / చిన్నయసూరి బాల వ్యాకరణాన్ని / చాల దండిస్తాను" అని తెలుగు ఛందస్సులపై, వ్యాకరణంపై దాడిచేశాడు. "అనుసరిస్తాను నవీన పంథా; కానీ / భావకవిన్ మాత్రము కాన్నే / నహంభావ కవిని" అనడాన్నిబట్టి పఠాభికి గల అహంకారం, విశృంఖలత్వం, వైచిత్రీ ప్రియత్వం వ్యక్తమగును.

3. భావకవిత్వంలోని ఆదర్శవాదంపై తిరుగుబాటు

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

చేసి వాస్తవికతా వాదాన్ని ప్రతిపాదించిన కవి శ్రీరంగం నారాయణబాబు. అతడు శ్రీశ్రీతో పాటు విప్లవశక్తులను ఆహ్వానించిన పురోగామి కవి. 'రుధిరజ్యోతి' అనే కవితా సంపుటిని రచించాడు. లోకంలో ఉన్నవన్నీ కవితా వస్తువులే అని తన అభ్యుదయ దృక్పథాన్ని వెల్లడించాడు. 1937లో రాసిన 'దేశమాత' గేయంలో ఒక స్త్రీ 'గుప్పెడు అన్నం గుక్కెడు నీళ్ళకు' తపించిపోయి, ఎండకాలపు మండుటెండలకు కమిలిపోయి కడకు, అసువులు వీడి చచ్చిన దేశమాతయై చాపచుట్టగ నేలకు వాలినదని వర్ణించాడు. ఆమె చావుకు 'వీధి కాలువను/ విశ్రమించిన / శ్వానాథుడొక్కడు / నిశ్వసించినాడు' అని అందరు హీనంగా చూసే బురదగుంటలోని కుక్క, ఎంతోమంది దేశ నాయకుల కన్నా మిన్న అని అభిప్రాయపడ్డాడు.

4. ముద్దుకృష్ణ 1932లోనే 'జ్వాల' అనే సాహిత్యపత్రిక స్థాపించి, తద్వారా భావకవిత్వ వ్యతిరేక ఉద్యమానికి నాంది పలికాడు. 'శాంతి' అనే శీర్షికతో 'బడలికకు తాళజాలక / సడలు అవయవాలను / ఆపి నిలపలేక / మానవాళి పొలిమేర / గుమ్మాల కడకు / వేచి వేచి నిలిచిన శాంతి / సొమ్మసిల్లినదని / దుర్వార్త తూరుపునుంచి' అనే అభ్యుదయ గేయాన్ని రచించి ముద్దుకృష్ణ శిష్టాతో పాటు తాను కూడా శ్రీశ్రీకి మార్గదర్శకుడైనాడు.

5. పురిపండా అప్పలస్వామి శ్రీశ్రీ సాహచర్యంతో జాగృతుడై అభ్యుదయ కవిత్వాన్ని రాశాడు. 'దైవం' అనే శీర్షికతో 'మోసం ద్రోహం ఈర్ష్యా క్రౌర్యం / ఫణాలు చాచిన పాప జగతిలో / మానవ శవాలు మంటపాలపై / ప్రభువుల పతాకలెగిరే భువిలో / రాతివిగ్రహం రక్షిస్తుందా? / పూజామంత్రం బువ్వెడుతుందా' అని అంధ విశ్వాసాల పట్ల తీవ్ర నిరసన తెలిపాడు. అలాగే తరతరాల నుండి దైవమనే భావన మానవులకు నల్లమందువలె మత్తెక్కించి ఆడిస్తున్నదని అధిక్షేపించాడు.

**4. అభ్యుదయ కవితా యుగకర్త 'శ్రీశ్రీ' :**

శిష్టా, పఠాభి, శ్రీరంగం నారాయణబాబు, ముద్దుకృష్ణ, పురిపండా అప్పలస్వామి మొదలైనవారు భావకవిత్వంపై తిరుగుబాటు చేశారే కాని కొత్తబాట వేయలేదు. అలజడే తప్ప ఆలోచనను అవలంబించలేదు. శ్రీశ్రీ నిర్మూలనం, నిర్మాణం రెండింటిని నిర్వర్తించి, సంప్రదాయాన్ని జీర్ణించుకున్న సరికొత్త ప్రయోగాలను చేసి అభ్యుదయ కవితా యుగకర్త అయ్యాడు. శ్రామిక వర్గ చైతన్యం ఊపిరిగా గల సరికొత్త కవితారీతికి పాదులు వేసిన స్రష్ట శ్రీశ్రీ. వ్యక్తి చైతన్యంతోపాటు సంఘ చైతన్యాన్ని సమానాధికారంతో ప్రవచించిన ప్రవక్త శ్రీశ్రీ.

'నేను సైతం ప్రపంచాగ్నికి / సమిధనొక్కటి ఆహుతిచ్చాను

.............................................................

నేను సైతం భువన భవనపు / బావుటానై పైకిలేస్తాను' అని 1933 సంవత్సరం జూన్ 2వ తేదీనాడు ఆత్మాశ్రయ రీతిలో రాసినప్పటికీ అందులోని వ్యక్తిచైతన్యం సామాజిక చైతన్యంలో భాగమై శ్రీశ్రీ అభ్యుదయ గొంతుకను లోకానికి చాటిన ప్రప్రథమ గేయం. 'జయభేరి' గేయకవిత తర్వాత శ్రీశ్రీ సమాజ జీవితంలోనే సౌందర్యముందని భావించి, అతీంద్రియ సౌందర్యం కొరకు అర్రులు సాచుట కన్న, మన చుట్టుపక్కల ఉన్న సజీవ ప్రకృతిలోనే సుందరమైన కవితా వస్తువులు నిక్షిప్తాలై ఉన్నాయని గ్రహించాడు. 'మరో ప్రపంచం మరో ప్రపంచం మరో ప్రపంచం పిలిచింది...' అనే చారిత్రాత్మక గేయమే అభ్యుదయ కవిత్వానికి నాందిగా మారి శ్రీశ్రీని ప్రపంచస్థాయి అభ్యుదయ కవిత్వ రచనకు పురికొల్పి 'మహాప్రస్థానం' గేయ సంపుటికి మకుటాయమైనది. మార్క్సిజం ముఖ్యసూత్రంగా, మార్క్స్ గతితార్కిక భౌతికవాదం పునాదిగా ఆనాటి అంతర్జాతీయ, జాతీయ, రాజకీయ, సాంఘిక స్థితిగతులకు నిలువుటద్దంగా శ్రీశ్రీ మహాప్రస్థానం నిలిచింది.

'ఏ దేశ చరిత్ర చూసినా / ఏమున్నది గర్వకారణం / నరజాతి చరిత్ర సమస్తం / పరపీడన పరాయణత్వం' అనే కవితా వాక్యాలు శ్రీశ్రీ గతి తార్కిక భౌతికవాద దృష్టికి నిదర్శనం. మానవజాతి చరిత్ర అంతా వర్గ సంఘర్షణ

ఫలితమే అనే మార్క్స్ సిద్ధాంత సారాన్ని శ్రీశ్రీ 'పరస్పరం సంఘర్షించిన / శక్తులలో చరిత్ర పుట్టెను' అని ఒక్క మాటలో నిర్వచించాడు. మహాప్రస్థానం, దేశచరిత్రలు, ప్రతిజ్ఞ, అవతారం, నవకవిత, బుక్కులు, నీడలు, పేదలు, వాడు, వ్యత్యాసం, గర్జించు రష్యా మొదలైన కవితల్లో శ్రీశ్రీ మార్క్సిస్టు తత్త్వం అణువణువునా మనకు కనబడుతుంది. శ్రీశ్రీ తన కవిత్వంలో వస్తు నవ్యత, భావనవ్యతలను సాధించి, తనకే సొంతమైన శబ్ద శక్తిచే అభ్యుదయ కవిత్వానికి నిర్వచనమయ్యాడు.

**5. అభ్యుదయ కవులు - రచనలు :**

1. శ్రీరంగం శ్రీనివాసరావు - మహాప్రస్థానం, ఖడ్గసృష్టి
2. శిష్టా ఉమామహేశ్వరరావు - నవమి చిలుక, విష్ణు ధనువు
3. పఠాభి - ఫిడేల్ రాగాల డజన్
4. శ్రీరంగం నారాయణబాబు - రుధిర జ్యోతి
5. ముద్దుకృష్ణ - 'శాంతి' గేయం
6. పురిపండా అప్పలస్వామి - పులి పంజా, అనల పతాకం
7. జరుక్ శాస్త్రి - ఆశ్వాసాంతం, ఆసుపత్రి కోకిల
8. ఆవంత్స సోమ సుందర్ - వజ్రాయుధం, కాహళి
9. అనిశెట్టి సుబ్బారావు - అగ్నివీణ
10. రెంటాల గోపాలకృష్ణ - సంఘర్షణ, సర్పయాగం
11. గంగినేని వెంకటేశ్వర రావు - ఉదయిని
12. కె.వి.రమణారెడ్డి - భువన ఘోష, అడవి, అంగార వల్లరి
13. కాళోజీ నారాయణరావు - నా గొడవ
14. ఆరుద్ర - త్వమేవాహం, సినీవాలి
15. కుందుర్తి ఆంజనేయులు - నగరంలో వాన, తెలంగాణ
16. దాశరథి కృష్ణమాచార్య - అగ్నిధార, రుద్రవీణ, పునర్ణవం, మహాంధ్రోదయం, తిమిరంతో సమరం
17. నారపరెడ్డి - అశ్రు మాల, నా వీణ
18. ఆలూరి బైరాగి - చీకటి నీడలు, నూతిలో గొంతుకలు
19. అజంతా - స్వప్న లిపి( చెట్లు కూలుతున్న దృశ్యం)

**ఆధార గ్రంథాలు :**

1. ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు : ప్రయోగములు : 1999 మార్చి, డా.సి.నారాయణ రెడ్డి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌజ్, హైదరాబాదు.
2. తెలుగు సాహిత్య సమీక్ష 2వ సంపుటము : 1996, డా.జి. నాగయ్య, నవ్యపరిశోధక ప్రచురణలు, తిరుపతి.
3. ఎం.ఏ. తెలుగు సాహిత్య చరిత్ర భాగం 17 : 2012, ఆచార్య యస్వీ సత్యనారాయణ, డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
4. సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు : 1991, First Edition, డా.జి.వి. సుబ్రహ్మణ్యం, తెలుగు అకాడమి, హైదరాబాద్.

★★★

# దళితోద్ధరణ పథకాలలోని డొల్లతనాన్ని ఎత్తి చూపిన నవల "అద్దంలో చందమామ"

-డా॥. పేరాల జ్ఞానానందం, తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్.

దళితుల ఉద్ధరణ ధ్యేయంగా ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పథకాలు, చేసిన చట్టాలు అమలులో ఎంత విఫలమవుతున్నాయో మనం నిత్యజీవితంలో చూస్తూనే ఉన్నాం. భూ సంస్కరణల చట్టం 'తెలుగు మాగాణి సమారాధన' పేరుతో ప్రభుత్వం తలపెట్టిన పథకాలలోని డొల్లతనాన్ని ఆచరణ శూన్యమైన సంస్కరణలోని బండారాన్ని బట్టబయలు చేసి చిత్రీకరించిన నవల అద్దంలో చందమామ.

తన చుట్టూ ఉన్న సమాజంలో నిత్యం కనిపిస్తున్న అస్పృశ్యత, అంటరానితనం, లంచగొండితనం, దళితులపై అగ్రవర్ణాల ఆగడాలను వస్తువుగా స్వీకరించి రాయలసీమ భాషలో అనంతపురం మాండలికంలో ప్రత్యేకించి తనదైన నుడికారంతో అణగారిన వర్గాలైన దళితుల జీవన స్రవాలను అక్షరరూపంలో పరవళ్ళు తొక్కించి సీమ సాహితీవనంలో విరజిల్లి దళితుల జీవన స్రవంతిని సాహితీలోకానికి పరిచయం చేసిన సుప్రసిద్ధ రచయిత చిలుకూరి దేవపుత్ర. వృత్తిరీత్యా రెవిన్యూ శాఖలో గుమస్తాగా పనిచేసన దేవపుత్ర ఆ వ్యవస్థలోని లోపాలను, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలోని లోపాలను, అసమానతలను, నడుస్తున్న దళిత ఉద్యమాల నేపథ్యాలను జోడించి రాసిన నవల అద్దంలో చందమామ.

**ఇతివృత్తం :**

నిచ్చెలమెట్ల కుల వ్యవస్థకి నిలయం, వర్ణ వ్యవస్థ బాగా పాతుకుపోయిన గ్రామం కొత్తపల్లె. ఊరికి దూరంగా మాల, మాదిగలు జీవిస్తూ ఉంటారు. ఊరిలో ఉన్న గుడిలో వారికి ప్రవేశం లేదు కాబట్టి వారే రామమందిరం నిర్మించుకొని దానిలో మూడు రాళ్ళను పెట్టుకొని పీర్ల పండగ సందర్భంగా వారు పూజలు చేస్తూ పాటలు పాడుకుంటూ ఉంటారు. దళితుల పిల్లలు చదువులో తమ పిల్లలను మించిపోయే ప్రమాదం ఉందని పసిగట్టిన ఆ ఊరి పెత్తందారులు ఊరిలో కొత్తగా వెలిసిన స్కూలును తమ పలుకుబడితో మూయించేదాకా నిద్రపోరు. దాంతో దళితులకు చదివే అవకాశాలు లేక చిన్నప్పుడే భూస్వాముల దగ్గర పశువుల కాపరులుగా, జీతగాళ్లుగా మారిపోతున్నారు.

ఊరి మాజీ కరణం మాధవరావు వచ్చి ల్యాండ్ సీలింగ్ చట్టం గురించి వివరిస్తూ మీ తాతలకి మీ నాన్నలకి లేని భూమి సంపాదించుకునే సమయం మీ ముందు ఉంది మీరంతా అర్జీలు పెట్టుకోమని చెబుతాడు. దానికి అక్కడ ఉన్న వారంతా సంతోషపడతారు. పెద్ద భూస్వాములైన తిప్పేస్వామి, ధర్మయ్యలకు ఎక్కువగా ఉన్న 600 ఎకరాలను ప్రభుత్వం భూ పరిమితి చట్టం కింద స్వాధీనం చేసుకున్నది. ఆ స్వాధీనం చేసుకున్న భూమిని దళితులకు ఒక్కొక్కరికి రెండు మూడు ఎకరాల పొలం వస్తుంది. అది పాడుభూమి కాదు. మాగాణి భూమి. దాంతో మీ బ్రతుకులు మారిపోతాయని కరణం ఆశ చూపిస్తాడు. ఆ విధంగా మాల, మాదిగల నుండి అర్జీలకని, లంచాలకని డబ్బులు వసూలు చేస్తారు. దళితులు భూమి మీద ఉన్న ఆశతో తమకున్న ఆస్థులను అమ్మి డబ్బులు కరణం చేతిలో పోస్తారు. తెలుగు మాగాణి సమారాధన పేరిత ప్రభుత్వ అధికారులు వచ్చి దళిఉతలకు పట్టాలు ప్రధానం చేస్తారు. తరతరాలుగా తమ వంశములోనే లేని భూమి వీరికొచ్చినందుకు ఎంతో ఆనందంతో, ఎంతో ఆశతో దున్నుకోవడానికి పొలంలోకి వెళ్తే అగ్రవర్ణాల వారు వారు వారిని పొలంలోనికి రానీయకుండా బెదిరిస్తారు. భూస్వాములపై దళితులు అధికారులకు ఫిర్యాదు చేస్తే నలుగురు పోలీసులు వచ్చి నిలబడతారు. అయినా భూస్వామి అనుచరులు దళిఉలను పొలంలోనికి

రానీయకుండా వారిపై దాడి చేసి చిన్నోడిని, హను మంతుని దారుణంగా కట్టి చంపేస్తారు. అది చూసి ఊరంతా భయభ్రాంతులవుతారు. అగ్రకుల భూ స్వాములు భయభ్రాంతులవుతారు. అగ్రకుల భూ స్వాములు అధికారులను, పోలీసులను లోపరుచుకొని వారి హత్యలను మాగాణి సరిహద్దు మధ్య గొడవలు వచ్చి వారికి వారే కొట్టుకొని మరణించారని చెప్పి పంపిస్తారు. ఆ విధంగానే దళితులందరి చేత సంతకాలు చేయిస్తారు. పెట్టకపోతే హనుమంతుకి, చిన్నోడికి పట్టిన గతే వారికి పడుతుందని వారికి బాగా తెలుసు. నాయకత్వాన్ని కోల్పోయిన దళితులు నిస్పృహతో, నిరాశతో వెనుకంజ వేస్తారు. దాంతో ఎక్కడి పరిస్థితి అక్కడే ఉంటుంది. రైతులుగా మారాల్సిన దళితులు కూలీలుగానే మిగిలిపోతారు.

వ్యవస్థీకృతమైన ధర్మం న్యాయం ఎవరి ప్రయోజనాలను రక్షిస్తుంది ఎవరి ప్రయోజనాలను కాలరాస్తుంది అనే విషయాన్ని పాఠకుల ముందు ఉంచుతాడు రచయిత. దళితుల జీవితాలకి వాస్తవికత పునాదిగా గల ఈ నవలలో ఒక వర్గం ప్రజల జీవనశైలులను వారి ఆరాటాలను ఆకాంక్షలను పోరాటాల స్వభావాన్ని నైరశ్యాన్ని విశ్వసనీయంగా చిత్రించాడు చిలుకూరి దేవపుత్ర. ఉన్నత, మధ్య తరగతికి అగ్రవర్ణ సంస్కృతికి భిన్నమైన దళిత సంస్కృతి చిన్నోడి పాత్ర ద్వారా మంచితనం, మమకారం, నిస్వార్థం, త్యాగం మొదలైనవి చూపిస్తాడు. ఒకపక్క ఆర్థికంగా రాజకీయంగా దళితుల అణచివేతను చూపిస్తూనే ఇంకోవైపు దళిత కుటుంబ జీవన చిత్రణను ఆసక్తికరంగా రచయిత ఈ నవల్లో చూపించాడు. కుటుంబంలో నీతిశాస్త్రం స్త్రీలకు మాత్రమే పరిమితం కాదు పురుషుడికి కూడా అది వర్తిస్తుందని చిన్నోడు వాదిస్తాడు. పట్టణ నాగరికతలో పుట్టిన పెరిగిన లచ్చుములకు మోటుగా ఉండే చిన్నోడుతో వివాహం జరిగితే పట్నంలోనే ఉంటూ ఫ్యాక్టరీ కూలీగా పని చేసుకోమని అక్కడే ఉండిపోదామని అంటుంది. కానీ చిన్నోడు తన ఊరితో, ఊరి వాళ్లతో ఉన్న అనుబంధాన్ని పెంచుకోలేక ఆమె కోరికను నిరాకరిస్తాడు. ఆమె అనుకోని రీతిలో వ్యభిచార గృహంలో ఉన్నా కానీ చిన్నోడు ఆమెను కలుసుకొని ఆమె కథ విన్న తర్వాత ఆమెను చేరదీసి, లచ్చుములు తప్పిదాన్ని మన్నించి పెద్ద మనసుతో స్వీకరించడంతో చిన్నోడు మన ముందు ఎంతో పెద్దోడిగా కనిపిస్తాడు. నీతిగా బతకడంలో చిన్నోడు చూపిన మార్గము అతని ఉన్నత వ్యక్తిత్వాన్ని చూపిస్తుంది.

దళితుల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశ పెడుతుంది. అయితే అవి కార్యరూపం దాల్చడంలేదు. అవి చట్టాల వరకు కాగితాల మీద మాత్రమే పరిమితం అవుతున్నాయి. పైగా ప్రభుత్వ యంత్రాంగమంతా భూస్వాముల కనుసన్నల్లో ఉంటుంది. ఇలా ఉన్నంత కాలం సామాన్యుడికి న్యాయం జరిగే అవకాశం లేదు. వాళ్లు బలమైన రాజ్యాంగశక్తిగా తయారై రాజ్యాంగాన్ని శాసిస్తున్నంతకాలం ఏ సంస్కరణలైనా, ఏ పథకాలైన కాగితాలకి పరిమితం కాక తప్పదు. దళితుల జీవన స్థితిగతులను గాని, సామాజిక పరిణామ క్రమాలను మార్చలేవు.

అద్దంలో చందమామ నవల భూ సంస్కరణలతో పాటు రిజర్వేషన్ల బండారాన్ని కూడా బయట పెట్టగిలింది. దళితుల రిజర్వేషన్ల పట్ల ఇతర కులాల వారికి ఉన్న ద్వేషాన్ని శ్రీనివాసులు మాటల్లో గమనించవచ్చు. రోజు పేపర్లలో రేడియోలో షెడ్యూలు కులాల వాళ్లకు ఉద్యోగ ప్రకటనలు ప్రకటిస్తుండాలి. ఆ ఉద్యోగాలకు అవసరమయ్యే క్వాలిఫికేషన్ పెద్ద నగరాలలో ఉన్న వాళ్లకే తప్ప గ్రామాల్లో ఉన్న వాళ్లకు ఉండే అవకాశం లేదు. చివరకు అభ్యర్థులు లేని కారణంగా ఇతర కులాలతో ఆ పోస్టులో నింపేస్తారు. కానీ ఆ ఈ సంగతి బయట లోకానికి తెలియక షెడ్యూలు కులాల వారిపై తమ ద్వేషాన్ని వెళ్లగొక్కుతారు అనే విషయాన్ని చిలుకూరు దేవపుత్ర ఈ నవలలో ప్రస్తావిస్తాడు.

అద్దంలో చందమామ అనే ఈ నవలను రచయిత సామాజికాంశాల పరంగానే రాజకీయ సమస్యను తెలియ పరిచాడు. దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని అగ్రవర్ణాల వాళ్ళు తెలివిగా అనుభవించే తీరును ఆధిపత్య నేపథ్యంలో మాల మాదిగలను బానిసలుగా

అణచివేసే విధానాన్ని చక్కగా వివరించాడు. రాజకీయంగా దళితుల రిజర్వేషన్ల వల్ల ఎన్నికల్లో పోటీ చేసి గెలవడానికి తగిన అర్థ బలం, అంగబలం, సామాజిక బలం లేక వాటికోసం అగ్రవర్ణ భూస్వాములను ఆశ్రయించక తప్పదు. గెలిచాక ఆ భూస్వామి ప్రయోజనాలను కాపాడుతూ తన కనుసన్నల్లో ఉంటూ వారి కాళ్ళ కింద చెప్పుల వారు చెప్పిందానికి తలాడిస్తూ వారి ప్రయోజనాన్ని కాపాడుతూ ఉండక తప్పదు.

చిలుకూరు దేవపుత్ర ఈ నవలలో ఫాంటసీ కథనం కనిపిస్తుంది. అంటే వాస్తవికత ఆధారంగా దళితుల ఊహాజనితమైన విషయాలు వివరించబడ్డాయి. దళితులకు భూములు వచ్చినట్టు భూమిని దున్ని వ్యవసాయం చేస్తున్నట్లు, పట్టాదారులు అయినట్లు కలలుగంటూ ఒక కాలాన్ని, ఒక ప్రాంతాన్ని, ఒక చరిత్రను, సంస్కృతిని ఇచ్చి పాత్రలకు రక్తమాంసాలు ఇచ్చి ప్రాణం పోసి సజీవంగా నిలిపి పాఠకుడికి ఒక మంచి అనుభూతిని ఇస్తాడు. ఈ నవల్లో సందర్భాన్ని బట్టి భాష వాడబడింది కథనం వ్యవహారికంలోనూ పాత్రల సంభాషణ వారి వారి స్థాయిని బట్టి వ్యవహారిక, రాయలసీమ మాండలికాన్ని, అక్కడి ప్రజల మాట్లాడా వివిధ పదాలను తీసుకొని దానికి అనుగుణంగా పాత్రల చేత సంభాషణ కథనాన్ని నేర్పుగా సాధించి సఫలీకృతుడయ్యాడు. ముఖ్యంగా అనంత పురంలో ఉన్న సజీవ భాషలో కథాకథనం సాగుతుంది.

మాదిగలతో పోలిస్తే మాలలకు ప్రత్యేకమైన కులవృత్తి లేకపోవడం వల్ల వారు వ్యవసాయ కూలీలుగా లేదా ఫ్యాక్టరీ కూలీలుగా తరలి తమ జీవితాలను మెరుగు పరుచుకోవడం, అందివచ్చిన విద్య అకాశాలను వినియోగించుకొని ఉద్యోగిగా మారిన బాలయ్య లాంటి జీవితం, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ద్వారా ఉన్నత ఉద్యోగాలను సాధించిన ఇలాంటి ఉదాహరణలు ఈ నవలలో చిత్రించబడ్డాయి. మారుతున్న తరాల, మెరుగుపడిన జీవితాలను రచయిత ఈ నవలలో తెలియజేస్తాడు". యుగయుగాలుగా దాస్య శృంఖలాలతో మగ్గిపోతున్న పీడిత వర్గాలను నా జీవిత కాలంలో పాలకులుగా చూడాలి. అదే నా జీవిత లక్ష్యం" అని అంబేడ్కర్ భావించాడు. కాబట్టి దళితులందరూ కలిసిమెలసి ఉంటూ అంబేడ్కర్ ఆశించిన రాజ్యాధికారం సాధించేందుకు కృషి చేయాలి అని రచయిత అభిప్రాయం.

కుల వర్గ దృక్పథాల నుండి దళిత సమస్యను విశ్లేషించిన నవల అద్దంలో చందమామ. భూ సంస్కరణల వల్ల దళితులకు జరిగిన లాభం ఏమిటి? సమకాలీన సమాజంలో దళితుడు ఎలా చైతన్యవంతం కావాలి? తమకు జరుగుతున్న అన్యాయానికి అటు భూస్వాముల మీద అటు ప్రభుత్వం మీద బడుగు వర్గాలు సమైక్యంగా పోరాటం చేసి భూమి కోసం భుక్తి కోసం ఉత్పత్తి కోసం సాధనాలు సంబంధాల కోసం జరిగే అంతర్గత పోరాటాలను వివరించారు దేవపుత్ర.

**ఉపయుక్త గ్రంథసూచి :**

1. అద్దంలో చందమామ - చిలుకూరి దేవపుత్ర.
2. 1980 తర్వాత తెలుగు దళిత నవల వ్యాస సంకలనం - రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి మరియు కె లక్ష్మీనారాయణ.
3. తెలుగు నవల నూరు సంవత్సరములు - ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురణ.
4. నవలా శిల్పం - వల్లంపాటి వెంకట సుబ్బయ్య.
5. దళిత సాహిత్య చరిత్ర - పిల్లి శ్యాంసన్.
6. చిలుకూరు దేవపుత్ర రచనలు - సమగ్ర పరిశీలన - దళిత దృక్పథం - డాక్టర్ పేరాల జ్ఞానానందం.

★★★

# జాతశ్రీ కథలు - కుల వృత్తుల విధ్వంసం

- డా॥. ఎన్. విద్యాప్రవీణ, తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎస్.ఆర్.ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ.

**వ్యాస సంగ్రహం :**

కథ చెప్పడం అదో కళ. ఈ విద్యలో నిష్ణాతులైన వారు తెలుగులో చాలామంది ఉన్నారు. వీరిలో కొందరు అంతర్జాతీయ సరిహద్దులు కూడా దాటారు. దేశ భాషల్లో తెలుగు కథలకు ఒక ఉన్నత స్థానాన్ని కల్పించారు. కథను ఒడిసిపట్టుకుని ఒద్దికగా గుప్పిటలోంచి ఒదిలిపెట్టడం, అవకాశాన్ని చూసుకుని పాఠకుడి గుండెల్లోకి సూటిగా విసరడం తెలుగు కథకుడికి బాగా తెలుసు. ఈ నేపథ్యంలో జాతశ్రీ కథల్లోని కుల వృత్తులు ప్రపంచీకరణ మూలంగా ఎలా విధ్వంసమయ్యాయో చిత్రించటమే ఈ వ్యాసం ముఖ్య ఉద్దేశం.

**కీలక పదాలు :**

కుట్ర, ప్రపంచీకరణ, విచ్ఛిన్నం, బతుకు తెరువు, ఆర్తనాదాలు, ప్రైవేటీకరణ, కులవృత్తి, దోపిడి వ్యవస్థ, వృత్తి కళాకారులు.

**ప్రవేశిక :**

కులాలను నిర్మూలించవలసిన అవసరాన్ని మర్చిపోయిన పాలకవర్గాలు ప్రపంచీకరణ విధానాలతో మానవ సంబంధాలనూ, కుల వృత్తులనూ విచ్ఛిన్నం చేస్తున్నారు. దీని వెనుక అంతర్జాతీయ కుట్ర దాగి ఉంది. ఆ కుట్రను బైటపెట్టిన ఈ కథల సంపుటికి "కుట్ర" అనే శీర్షిక పెట్టడం సార్థకమైంది.

"కుట్ర" కథలో వడ్రంగి వృత్తినే జీవనాధారం చేసుకొని జీవించే నాగముని గుండెచప్పుడు విన్పించిన కథ. వడ్రంగి వృత్తి చేసుకునే నాగముని ప్రపంచీకరణ పుణ్యమాని వచ్చిన మార్పుల వల్ల ఎన్ని ఇబ్బందులు పడ్డాడో వివరించిన కథ. ట్రాక్టరు వచ్చి నాగలి, గొర్రులను వాడకుండా చేసింది. ప్లాస్టిక్ వచ్చి మిగతా సామానులను అణచివేసింది. పాత రోజుల్లో ఎంతో తీరిక లేకుండా పనిచేసినా, వడ్రంగులకు ఇప్పుడు చేద్దామన్నా పని దొరకడం లేదు. నాగమునిని ఎంత కృంగదీసినా "గుండె చెదరలేదు పనితనముంటే ఎక్కడైనా మారాజులా బతకొచ్చని తండ్రి చెప్పిన మాటలు మననం చేసుకున్నాడు. రైతువారీ పనిముట్లకు గిరాకి తగ్గినా, ఇళ్లలో కావలసిన సామానులూ ఇండ్లు కప్పడం, అవోయివో పనులు చేసుకుంటూ బతగ్గలనులే అనుకున్నాడు తప్ప తన ధైర్యాన్ని కోల్పోలేదు." (కుట్ర -జాతశ్రీ - పుట 22)

మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లు అప్పటి వరకు స్వేచ్ఛగా తెచ్చుకున్న గుట్టగడ్డిని అటవీ అధికారులు అడ్డగించటం, అగ్నిప్రమాదాల వలన గడ్డి కప్పులకు బదులు సిమెంటు రేకులు ఆరంభించడం తట్టుకోలేక పోయాడు. పనితనం ఉన్నవాడు తిండిలేకపోయినా ఉండగలడేమోగానీ పనితనానికి అవకాశం లేకపోతే పిచ్చెక్కిపోతారు అంటూ నాగముని మనోవ్యధని వర్ణించారు జాతశ్రీ. కూతురు కాన్పుకి రావడంతో, ఖర్చులకోసం ఎవరిని అడిగినా ఫలితం లేకపోయింది అయినా గుండె నిబ్బరంగానే ఉన్నాడు. ఎల్లకాలం చీకటుండదురా ఎర్రినాగన్నా అంటూ తనలో తనే ఆత్మ స్థైర్యాన్ని నింపుకునేవాడు. చివరగా కొడుకు కోటిలింగం కోదాడలో నెల జీతానికి కుదిరి ఆ కుటుంబాన్ని గట్టెక్కిస్తాడు.

"చిరునామా" కథలో నేతన్నల జీవితాలను కళ్ళకు కట్టినట్లు చూపించాడు జాతశ్రీ. పల్లెల్లో సాలీలకు పనులు దొరక్క పట్నాలకు వలసపోయి అక్కడ తినీ తినక డబ్బుసంపాయించే యువకుడిగా ముక్కంటి పాత్రను చక్కగా తీర్చిదిద్దారు రచయిత. "పొరుగూరి సోలకూలి కన్న ఉన్నూరి గిద్ద కూలి మెరుగనీ ముక్కంటి మేనమామ, మిత్రుడు పెంటయ్య తల్లి పాత్ర ద్వారా చెప్పించారు రచయిత. కారం మెతుకులు తిన్నా అందరం కలిసి తింటే పరమాన్నంతో సమానం అనే సందేశాన్ని పాఠకులకు

అందించారు రచయిత. తండ్రి మరణాంతరం ముక్కంటి అమ్మను ఇద్దరు చెల్లెల్ని వదిలేసి ఒంటరిగా భీవండి వెళ్తాడు. అక్కడ నాలుగేళ్ళ పాటు మరమగ్గాలపై పనిచేస్తూ నెలనెలా కొంతడబ్బు పంపిస్తాడు. తల్లికి అనారోగ్యం కారణంగా ఊరికి తిరిగి వస్తాడు. ముక్కంటి ఊరిలోని పద్మశాలి కుటుంబాల్లో పేదరికం తాండవించడాన్ని, బతుకుదెరువు కోసం జీతగాళ్ళుగా కూలీ పనులు చేసుకోవడం, ఆటోలు నడపడం. సుతారి పనులకు వెళ్ళడం ఓపికుంటే దేశాలెమ్మటి తిరగడం అదీ చేత కాకపోతే పురుగుమందు త్రాగి ఆత్మహత్యలకు పాల్పడ టాన్ని గమనిస్తాడు. తల్లి సంతోషంకోసం ఊరిలోనే ఉండిపోవాలని అనుకున్నప్పటికీ, భీవండికి పోయి నాలుగు డబ్బులు సంపాదిస్తే మంచిదో, లేక ఊళ్ళోనే దొరికిన చిన్నాచితక పనేదో చేసుకుంటూ బతకడం మంచిదో ఎటూ తేల్చుకోలేక ముక్కంటి ఆలోచనలో పడతాడు.

కులవృత్తులు, ప్రపంచీకరణ విధానాల వలన ఒక్కసారిగా కుప్పకూలిపోవడం, దాని ఫలితంగా అనేక వృత్తులు, చిన్న పరిశ్రమలు నేడు అనేక సమస్యలకు గురవుతూ చివరికి మూసివేతలకు దారితీస్తున్నాయి.

"ప్రపంచంలో ఒక మూల నుండి ఇంకో మూలకి సరుకుల్ని వనరులు ఎటువంటి ఆంక్షలు, లేకుండా తరలించడం ఈ తరలింపు అంతర్జాతీయ వర్తక రూపంలో అనేక దేశాల్లో విస్తరించినపుడే బహుళజాతి సంస్థల రూపంలో జరుగుతుంది" (రాజకీయాల డిక్షనరీ- బాపూజీ బి. ఆర్. - పుట-78)

ప్రపంచీకరణ నేపథ్యంలో గ్రామాల్లో సైతం మిల్లు బట్టల నాడకం పెరిగి చేనేత వస్త్రాలకు ఆదరణ తగ్గడం, చేనేత మగ్గాలు మూలకు పడడంతో ఆ రంగాన్ని ఆశ్రయించిన కార్మికులు ఆకలి చావులకు గురై సంక్షోభం లోకి నెట్టబడిన దైన్యాన్ని జాతశ్రీ ఈ కథలో చిత్రించారు.

ఈ కథలో కన్పించే వాళ్ళంతా, మనందరికీ ఎప్పుడో ఒకప్పుడు అనుభవంలోకి వచ్చిన అభాగ్యులే, సరిహద్దులు దొరకని సంధ్యలలో సంచారం చేసేవాళ్ళే. వ్యత్యాసాలూ, విఘాతాలు అడుగడుగునా అనుభవిస్తున్న వాళ్ళే. జీవితపు సన్నని సందులలో ఆర్తనాదాలు చేసేవాళ్ళే.

వీళ్ళకు అన్నీ సమస్యలే సందేహాలే అడుగడుగునా ప్రశ్నల గతుకులే. సహస్ర వృత్తులు సమస్త చిహ్నాలను క్రమక్రమంగా కోల్పోతున్న అసంఖ్యాక శ్రామికులు వీళ్ళు. అలాంటి శ్రామికుల కథలు ఇవన్నీ వృత్తి కళా కారుల కథలు శ్రమ నిష్ఫలమై జన నిఘోరమైన అనేకుల, అభాగ్యుల కథలు ఒకప్పుడు సామాజిక గౌరవం పొందినా, ఇప్పుడు గౌరవంతో పాటు పిడికెడు తిండిని కూడా పొందలేని అశాంతుల కథలు.

"ప్రపంచీకరణ క్రమంలో పెరుగుతున్న డబ్బు అవసరాలు ప్రాధాన్యత వృత్తి పనుల వల్ల జీవితాల్లో వస్తున్న సంక్షోభం వీటి మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తించడానికి రచయితలు పడిన తండ్లాట ఈ దశపు తెలంగాణ కథకులలో కనబడుతుంది". (తెలంగాణ సాహిత్యం ప్రాంతీయ చైతన్యం - కాత్యాయనీ విద్మహే -పుట-169)

ప్రపంచీకరణ నేపథ్యంలో సంతళీకృత ఆర్థిక విధానాలు అమలు కావడం వల్ల ప్రైవేటీకరణ ఊపందుకున్నది. బహుళ జాతి సంస్థలు వెలువడం ప్రతిరంగంలో పెట్టుబడులు పెట్టి భారతదేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయడం జరిగింది. ఫలితంగా తెలంగాణ గ్రామీణ ప్రజల బతుకు చిన్నాభిన్నం కావడం మొదలైంది. సంప్రదాయ కులవృత్తుల మనుగడ ప్రశ్నార్థకమై స్వయం పోషకాలుగా ఉన్న గ్రామాల్లో సంక్షోభం చోటు చేసుకుంది. తెలంగాణాలో ప్రపంచీకరణ దుష్పరిణామాలు చాపకింది నీరులా, కులవృత్తులను ఆశ్రయించి బతికే బడుగు జీవుల్ని తడిపేశాయి.

"అంతర్ముఖం" కథలో గౌడ జీవనం అస్తవ్యస్తంగా మారిన వైనాన్ని జాతశ్రీ వాస్తవికంగా చిత్రించారు. గ్లోబలైజేషన్‌కు సంబంధించిన ఆనవాళ్ళు జాతశ్రీ 1978లో రాసిన ముళ్ళపొద కథలో ఉన్నాయని ప్రస్తావిస్తూ దాదాపు పాతికేళ్ళ కిందట రాసిన జాతశ్రీ అంతర్ముఖం చదివితే ఆయన స్థలకాల చైతన్యంతో వ్యవహరిస్తున్నారని బోధ పడుతుంది అంటారు ఆచార్య బన్న అయిలయ్య.

తరతరాలుగా వారసత్వంగా వచ్చిన గౌడుల కులవృత్తి కల్లుగీత. తాటి, ఈత చెట్లు ఎక్కి గెలలు గీసి, దానికి

లొట్టి కట్టి, అందులో పడిన కల్లు తెచ్చి అమ్ముకొని జీవించడం గౌడుల జీవనంలో ఒక ముఖ్య భాగం. కథలో మల్లేశం అనే గీతకార్మికుడు కల్లు అమ్ముతూ జీవనం గడుపుతాడు. భార్య, నలుగురు కూతుర్లు, ఇద్దరు కొడుకులు. ఇతని సంపాదనపై ఆధారపడి బ్రతికేవారు. మల్లేశంకు పిత్రార్జితంగా వచ్చిన మూడెకరాల మాగాణి, నాలుగెకరాల నల్లరేగడి చెలకా ఉన్నాయి. వర్షాలు సకాలంలో పడక ఐదేళ్ళ నుండి వ్యవసాయంలో కలిసిరాక కులవృతే జీవనాధారమైంది. పెద్ద కూతురు పెళ్ళికి చేసిన అప్పు, ఐ.టి.ఐ చేసినా, ఉద్యోగం దొరకక కువైట్ వెళ్ళడానికి యాభైవేలు తెచ్చిమ్మని పోరుపెట్టే పెద్దకొడుకు వల్ల అతనికి మనశ్శాంతి కూడా లేకుండా పోయింది. మరోవైపు ఊరిలో కోకాకోల లాంటి కూల్డ్రింక్స్ అమ్మకాలు పెరగడంతో పాటు కల్తీ కల్లుకు, గుడుంబాలకు జనం అలవాటు పడడంతో రోజు రోజుకు తాను తెచ్చే కల్లుకు గిరాకీ లేకపోవడంతో కుమిలిపోతాడు.

ఆరోజు కల్లు గీయడానికి వెళ్ళిన మల్లేశం... ఇటు జూస్తే నిఖార్సయిన కల్లుకు నూకలు దొరకడం లేదు. దూబగుంట కల్తీ కల్లూ, నల్లబెల్లం, దొంగ గుడుంబా, కలిసి గౌండ్ల బతుకుల్ని వెక్కిరిస్తున్నాయి.''.... అని విచారిస్తూ వెళ్తాడు. తాటి చెట్టు ఎక్కిన మల్లేశం గెలలుగీస్తూ...

''ఏదో గౌండ్లోడి బతుకు ఎక్కిదిగడమే తప్ప ఎదిగొచ్చినోడు ఎవడు లేడు. తాళ్ళ పాటపాడినోడు తప్ప, తాళ్ళు గీసినోడు బాగయ్యింది లేదు. చెట్టు గీసేవోడి కంటే చెట్టు మీంచి పడినోడికే ఇలవ''(ఆర్తారావం -జాతశ్రీ -పుట 20) అనుకుంటూ గెలలు గీస్తూ తల తిరిగినట్లనిపించి కాలు జారడంతో తాటి చెట్టు పై నుండి భీకరంగా కేకవేస్తూ జారి కింద పడ్డాడు.

తాటి చెట్టుకు కట్టే లొట్టిని ఇంటి ముందు దూలానికి కడతారు. నడుముకు కట్టుకునే మోకు(లావుతాడు) ముత్తాడు వాకిట్లో నిలబెడతారు. ఇంటి ముందుకెళ్లగానే వచ్చే కళ్ళు వాసనతో గౌండ్లోల్లని తెలుస్తుంది అని అన్నవరం దేవేందర్ గౌడ వృత్తులు చేసే వారి ఇండ్లను వివరించారు.

''ఎడారి గోడకాడ పాతలొట్టి
వాకిట్లో నిలబెట్టిన మొలకు ముత్తాడు
కమ్ముకున్న కల్లు పొంగు పసందు
అది గౌండ్లోల్ల ఇల్లు''
(ఊరి దస్తూరి - అన్నవరం దేవేందర్- పుట- 703)

ఇట్లా మల్లేశం బతుకు బుగ్గిపాలు కావడం వెనకా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని భావించవచ్చు. ఆబ్కారి ఆదాయం పెంచుకోవడానికి ప్రతియేటా వేలంపాటలు నిర్వహించే ప్రభుత్వం, గౌడుల సంక్షేమాన్ని మాత్రం పట్టించుకోకపోవడం, జనాన్ని మత్తుకు బానిసచేసి కల్తీకల్లు, గుడుంబాలను, బ్రాందీ, విస్కీలను అరికట్టకపోవడం, ప్రకృతి సిద్ధమైన కల్లు తీసే గీత కార్మికుల ఉపాధికి చొరవ చూపకపోవడం, వల్ల కల్లు గీత పనివారు దుస్థితికి లోనవుతున్నట్లు ఈ కథవల్ల విదితమవుతుంది. తెలంగాణలో ఏ మారుమూల పల్లెకు వెళ్ళినా యాభైకి పైగా కల్లుగీసే వారుంటే నేడు ఐదునుండి పదిలోపు కుటుంబాలే ఈ వృత్తిని ఆశ్రయించి బ్రతకడం గమనించవచ్చు. ఇట్లా అంతరించిపోతున్న కులవృత్తుల్లో కల్లుగీత వృత్తి ప్రమాదపుటంచుల్లో కొట్టుమిట్టాడుతున్నదనే విషయం యథార్థం.

ప్రపంచీకరణ వల్ల విధ్వంసానికి గురైన కులవృత్తుల్లో కుమ్మరుల వృత్తి ఒకటి. కుమ్మరులు మట్టి సేకరించి కుండలు, వివిధ మట్టి పాత్రలు చేసి అమ్ముకొని జీవనం కొనసాగిస్తారు. ''చలివేంద్రం'' కథ ప్రపంచీకరణ వల్ల ప్లాస్టిక్ వాడకం పెరిగిపోవడం వివిధ కంపెనీలు ఫ్రీజ్‌లు తయారు చేస్తూ, అమ్మకాలు చేయడం వల్ల కుండలకు, మట్టి పాత్రలకు గిరాకీ తగ్గడంతో పాటు దోపిడీ వ్యవస్థ కొనసాగడంతో కుమ్మరుల బతుకు అస్తవ్యస్తం కావడాన్ని చిత్రించింది.

''చలివేంద్రం'' కథలో వెంకన్న వంశపారంపర్యంగా వచ్చిన కులవృత్తినే నమ్ముకుంటాడు. కుండలు, మట్టిపాత్రలు చేసే పనిలో భార్య సహకరించగా నలుగురు పిల్లల్ని పోషిస్తూ, జీవనం కొనసాగిస్తాడు. కోడి కూయక ముందే నిద్రలేచిన వెంకన్న ఆ రోజు కొత్తగూడెం సంతలో కుండలు అమ్మడానికి కావిడిలో పెట్టుకొని, తిరిగి వచ్చేటప్పుడు జ్వరంతో బాధపడుతున్న కూతురుకు

మందులు తేవాలని మనస్సులో పెట్టుకొని ఇంటి నుండి బయలుదేరుతాడు. కావిడి భుజం మార్చుకుంటూ, బండ్ల బాట వెంబడి వట్టిపోయిన వాగులోంచి నడుస్తూ... కూటికి రానిది కుమ్మరోని బ్రతుకని పెద్దలు ఊరికే అనలే. కుంట నుంచి మట్టి కొనక్కొచ్చిన లగాయత్తు ఇంటిల్లాదులు చెమటోడ్చితే ఇరవైదినాలపైగా శరబడితే కుండ చేతికొస్తది. ఇంతజేసి అమ్మకానికి కొంచకపోతే ఖర్చట్టబోని ...దినం కూలన్నా పడదు దీని సిగదరుగ ... కుమ్మరోడి పనికంటే కూలోడి పనే సుఖం. పొద్దు గూకితే అంతో ఇంతో చేతుల పడుద్ది. ఆ పూటకి బెంగుండదు అని ఆలోచిస్తూ ఊరి దరిదాపుల్లోకి చేరతాడు. పోలీసులు అటకాయించి స్టేషన్లో చలివేంద్రం పెట్టాలని పది కుండలు కావాలని భేరం కుదుర్చుకుని, కొద్దిసేపు ఆగితే డబ్బులిస్తామని, ఆ తర్వాత వీడ్ని లోపల పడెయ్యమని బెదిరించడంతో డబ్బులు ఇవ్వకపోగా మీ ప్రాంతంలో కాల్పులు జరిగాయని మీ ఊరి వాళ్ళని లోపలెయ్యమన్నారని, నీవు పిల్లలు గలవాడవని జాలితో వదిలేస్తున్నానని ఇక్కడ కనపడకుండా వెళ్ళిపో అనగా కుండలకు డబ్బివ్వకున్నా సరే, కనీసం తన సంచిలోని డబ్బిమ్మని వెంకన్న ఎంతగా ప్రాధేయపడినా కనికరం చూపక గేటు బయటకు నెట్టివేస్తారు.

భారతదేశం అనేక కులాలకు మతాలకు పుట్టినిల్లు. వ్యవసాయమే జీవనాధారంగా బ్రతికిన ప్రజలు తమ అవసరాలకు తీర్చుకోవడానికి అనేక కులాలుగా ఆశ్రిత కులాలుగా విడిపోయారు. తాము చేస్తున్న పనిని వారసత్వంగా స్వీకరించి మనుగడ సాగిస్తూ వచ్చారు. ప్రపంచీకరణ నేపథ్యంలో నూతన యంత్రాలు, పరిశ్రమలు, పట్టణీకరణ వలన కుల వృత్తుల సమాజంలో పెను మార్పులు వచ్చాయి. ఎంతో నైపుణ్యం గల కుల వృత్తుల వారు ప్రత్యామ్నాయ వృత్తులను చేయవల్సి వచ్చింది. ఇవే అంశాలను తెలంగాణ కథకులు వారి కథల్లో చిత్రించారు.

**ముగింపు :**

ప్రపంచీకరణ మూలంగా కుల వృత్తులు విధ్వంసమైనా విధానాన్ని అలాగే కుల వృత్తులు చేసుకుని జీవించే బడుగు జీవుల కష్టాల్ని వాళ్ళ కష్టార్జితాన్ని అధికారులు నిస్సిగ్గుగా దోచుకుంటున్న వైనాన్ని, పల్లెల్లో విప్లవోద్యమాలు విస్తరించడం వల్ల, కులవృత్తుల వారికి పరోక్షంగా అవరోధం ఏర్పడిన సందర్భాన్ని జాతశ్రీ ఈ కథలో చిత్రించాడు.

**ఆధార గ్రంథాలు :**

1. ఆర్తరావం - జాతశ్రీ
2. కుట్ర - జాతశ్రీ
3. ఊరి దస్తూరి - అన్నవరం దేవేందర్
4. తెలంగాణ సాహిత్యం ప్రాంతీయ చైతన్యం - కాత్యాయనీ విద్మహే

★★★

# భావ కవిత్వం - తెలుగు సాహిత్యంపై ప్రభావం

- డా॥. ఎన్. ఎం. తారకేశ్వర్, ఆంధ్రోపన్యాసకులు, శ్రీ సాయి డిగ్రీ కళాశాల, గుత్తి, అనంతపురం జిల్లా.

## 1. ఉపోద్ఘాతం :

భావ కవిత్వం అనేది ప్రాధ్యా ప్రాచాత్య సాహిత్యంలో రేఖామాత్రంగా మొదట నుండి ఉండినదే. పాశ్చాత్య సాహిత్యంలో 19వ శతాబ్ది ప్రారంభంలో, మన సాహిత్యంలో 20వ శతాబ్దంలో హఠాత్తుగా మొలకెత్తినది కాదు. భావ కవిత్వం వస్తు ప్రధానమైన ప్రాచీన కావ్యాల్లో కూడా మనకు కవిత రేఖలు దర్శనమిస్తాయి. ఉదా, వర్జిత్ రచించిన వస్తు ప్రధానమైన ఈ నిడ్‌లో భావ కవిత్వ కాంతులు విరజిమ్మబడినాయని విమర్శకుల అభిప్రాయం. కాళిదాసులోని వినియోగ అనుభూతియే. విరహ గాధగా, సందేశ కావ్యమై, ''మేఘసందేశం'' రూపుదిద్దుకొందని చెప్పవచ్చు. సంజయ రాయబారంలో తిక్కన భావన శక్తిస్పష్టంగా కనిపిస్తుంది. భాగవతంలోని కావ్యాల్లో ఈ తా రేఖలు ఉన్నప్పటికీ అప్రధానంగా ఉండిపోయాయి. వానిలో భక్తి రక్తి ఇవన్నీ కూడా భావ కవిత్వంలోని దృక్పథాన్ని తాత్విక దృష్టిని అవి వ్యక్తిత్వం లోని విముఖత్వాన్ని ప్రదర్శించునవి కావు. శతకాలు సాధించిన విశిష్టతను, విలక్షణతను భావ కవిత్వం సాధించినది.

నవ్య కవిత్వంలో రాయప్రోలు యుగకర్తలుగా ప్రసిద్ధి చెందగా, దానిలోని రెండు ఉద్యమాలు ఉదయించాయి. 1. భావ కవిత్వం, 2. అభ్యుదయ కవిత్వం. రెండు ఉద్యమాల్లో భావ కవిత్వం, 30 సం॥లపాటు ఆంధ్ర సాహిత్యంలో పసిడి పంటలు పండించింది. ప్రాచీన ధోరణికి చెందిన శేషాద్రి రమణ కవులు, కొమండూరు కృష్ణమాచార్యులు వంటి మేధా కవులు కూడా భావ కవిత్వాన్ని సృజించగా పంచాజ్ఞుల ఆదినారాయణ శాస్త్రి వంటి విధ్వమర్శకులు శాస్త్రీయ దృష్టితో పరిశీలించిరి. అభ్యుదయ కవిత్వ యుగకర్త అయిన శ్రీశ్రీ సైతం తొలి రోజులలో అసంఖ్యకంగా భావకవిత్వ ఖండికలు రచించారు. ఒక్కమాటలో చెప్పాలంటే 1940 లోగా కలం పట్టిన ప్రతివారు భావ కవిత్వ ముద్రనుండి తప్పించుకోలేకపోయారు. వెంకట పార్వతీయులు, దువ్వూరి, బసవరాజు, నండూరి, నాయని, కాటూరి జాషువా, తుమ్మల, తల్లావర్ధల, బాపిరాజు వంటి కవి నక్షత్రాలు సాహిత్యంలో భావ కవిత్వ అక్షరకాంతిని సృష్టిని కురిపించిన వారు వీరే.

## 2. భావ కవిత్వం - నిర్వచనం :

రాయప్రోలు వారి కావ్యాల్లో పదం గీతం కనిపించుచున్నది. తరువాత వారి గిరి కుమారునిలో ప్రేమ గీతాల్లో, కృష్ణశాస్త్రి గారి ఊర్వశిలో భావగీతం ఉపయోగపడింది. తరువాత అనేకమంది ఈ పదాన్ని వాడారు. రానురాను, రాయప్రోలు, కృష్ణశాస్త్రి, వేదుల, నాయని, నండూరి, వహవారి వంటివారు భావకవులని వారి కవిత్వం భావ కవిత్వమని సాహిత్యలోకంలో రూఢీ అయినది. భావ కవిత్వం అనే పదానిన హరి సర్వోత్తమరావు గారు ఆంధ్రపత్రిక సహాయ సంపాదకులుగా ఉన్నప్పుడే సృష్టించారని, గిడుగు సీతాపతి ద్వారా తెలుస్తోంది.

## 3. భావ కవిత్వ రూపం లక్షణాలు :

భావ కవిత్వం లక్షణం అంతర్ముఖత్వం. నీ ద్వారా స్వానుభవాని వ్యక్తం చేసుకుంటాడు. ఈ కవిత మార్గాన పొరలలోని భావరేఖలను శుద్ధ చిత్రాన ద్వారా వ్యక్తపరచు కొనుటకు తీవ్ర ప్రయత్నం చేయవచ్చును. భావ కవిత్వం లోని బహిరా కృతిని దాల్చి నీచిపోతాయి. ఆనాటి సామాజిక పరిస్థితులు కూడా వారికి తోడైనవి స్త్రీ పురుషులలో సమానత్వం లేని దశ నుండి వారు అడుగు పెడుతున్న కాలమది. పూర్వ సాంప్రదాయం తరుణులకు సభల్లో, కళాశాలల్లో దర్శించే అవకాశం కలగడంతో భావ కవిత్వం కలిగిన యువకులు సౌందర్యారాదన అధికమై, సౌందర్య సంకేతంగా స్త్రీని దృష్టిలో ఉంచుకొని

ప్రేమగీతాలు అల్లసాగిరి. ప్రేమించిన స్త్రీలపై కొందరు కావ్యాలల్లితే భగ్న ప్రేమికుల వియోగ విషాద గీతాలను కొందరు ఆలపించారు.

పాతికేళ్లు నిండకముందే రాయప్రోలు, కృష్ణశాస్త్రి, వేదుల విశ్వనాథ, తల్లవజ్ఝల, పూరి వంటివారు సర్వోత్తమ కావ్యాలను రచించారంటే ఆ పరిస్థితులతో పాటు వయసు కూడా ప్రణయ కవిత్వానికి దారి తీసింది అని చెప్పవచ్చు. ప్రణయ కవిత్వంలో రెండు రీతులు ఉన్నాయి. ఆత్మాశ్రయరీతి, వాస్తవశ్రయ రీతి, దీనిలో మొదటిదే బలీయమైనది. తెలుగులో కృష్ణశాస్త్రి వారు కృష్ణపక్షం, బాపిరాజు గారి శశికళ, కవి సామ్రాట్ వారి కిన్నెరసాని పాటలు, మంచి పాటలు మొదలగు వానిలో ఆత్మాశ్రయ రీతికి చెందిన ప్రణయతత్వం ప్రతిఫలించింది. ఇక అబ్బూరి వారి మల్లికాంబ, దువ్వూరి వారి కడపటి వీడ్కోలు, వెంకట ప్రణయతత్వం ప్రతిఫలించింది. ఇక అబ్బూరి వారి మల్లికాంబ, దువ్వూరి వారి కడపటి వీడ్కోలు, వెంకట పార్వతీశం కవుల జలజల మాలిక వంటి కావ్యాలు వస్తావా శ్రేయరీతికి ప్రతీకలు.

## 4. దేశభక్తి కవిత్వం :

ఒక జాతి సంస్కృతి పర ప్రభుత్వ పాలనలో అణగారి నప్పుడు దానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చెలరేగి నప్పుడు వాటిని గుర్తించకుండా కవి ఊరకుండా ఉండలేడు. జాతీయ అభిమానం అంకుర స్థితిలో ఉన్న దశలో 1905, ఆంగ్ల ప్రభుత్వం వంగదేశాన్ని రెండు ముక్కలుగా చేయడంతో భారతీయులకు గుండె భగ్గుమంది ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ అందించిన ప్రేరణతో చిలకమర్తి ఆ సభలోనే భరత ఖండంబు చక్కని పాడియావు హిందువులు లేక దూడలే ఏడ్చుచుండ తెల్లవారం గడుసరి గొల్లవారు పితుకు చున్నారు మూతలు బిగియగటి అని ఆవేశంగా చదివారు. అబద్ధం హరికథలలో జిహ్వాగ్రాం తాండవించింది. దాంతో గత వైభవ పునరుద్ధరణ కవిత్వంలో చోటుచేసుకున్నాయి. గురజాడ గారి దేశభక్తి గీతాలు, జాగృతి కలిగించే గేయాలుగా నిలిచిపోయాయి.

ఇంకా బసవరాజు గారి గీతాలు, విశ్వనాథ వారి పౌరుషం పెనుకొండ లక్ష్మీ, కొడాలి వారి హింపిక్షేత్రం, దేశభక్తి కవిత్వానికి ప్రతీకలు. ప్రకృతి కవిత్వం అసలు కవిత్వం అవతరణమే ప్రకృతి వర్ణానతోనే ప్రారంభమైన దనవచ్చు. గడగడ మని మేఘం గర్జించినప్పుడు తళు క్కున మెరుపు మెరిసినప్పుడు వెన్నెల విరిసినప్పుడు, పెళ్లపెళమని పిడుగు పడినప్పుడు, వాన కురిసినప్పుడు అది మానవుని మనసులోని ఉల్లాసాలు ప్రకృతిని వర్ణించకుండా లేడు. ప్రకృతిని మాతృమూర్తిగా దేవతగా గ్రహించుట ప్రకృతి సందర్శనంతో అంతర్ముకలై పోవుట వంటి అనుభూతులు చెంది కావ్యాల్లో ప్రవేశపెట్టిరి. విశ్వనాథ వారి కోకిలమ్మ పెళ్లి వేదుల వారి దీపావళి, దువ్వూరి వారి కృషీవలుడు, రెంటాల వారి సర్పయాగం వంటివి ప్రకృతి కవిత్వానికి ప్రతిబింబాలు.

## 5. సంఘసంస్కర్త కవిత్వం :

వ్యక్తికి వ్యక్తికి మధ్య హద్దులను తుంచివేసి గోడలను కట్టి, వర్ణవ్యత్యాసాలు జ్ఞానవికాసానికి నిరోధకాలు కాకూడదని స్పష్టీకరించింది కవిత్వం. సంఘసంస్కరణ ఉద్యమం సమాజంలో జరిగిన సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమాన్ని ప్రవేశపెట్టింది. రాజా రామ్మోహన్ రాయల్‌చే మనదేశంలో అడుగుపెట్టిన సంస్కరణ ఉద్యమం తెలుగు లోనూ 19వ శతాబ్దంలో అడుగుడింది. వీరేశలింగంతో మొదలుపెట్టిన కరనోద్యమం గురజాడ పూర్ణమ్మ, రాయప్రోలు స్నేహలత, పింగళి కాటూరి సౌందర్య నందనం, జాషువా గబ్బిలం, ఇంక దేవులపల్లి వంటి వారి చేత కావ్యాలు వ్రాయించినది. భక్తి కవిత్వం అస్తిత్వ భావ కవిత్వ లక్షణాల్ల ఒకట, భావకవుల్లో అధికులు మధురభక్తని ఆశ్రయించిరి. ప్రకృతి పుష్పం కవికీ వంతుని ప్రణయ లేఖగా భాషించినది. కృష్ణశాస్త్రి కవిత్వానికి, వెంకట పార్వతీశ కవులు కాంతసేవకు, బసవరాజు గారి గోపిక గీతములు, మధురభక్తి కవిత్వానికి ఉదాహరణలు. మధురభక్తిలో శ్రీకృష్ణని వేణుగానానికి ఎనలేని ప్రాముఖ్యం ఉంది.

## 5. స్మృతి కావ్యాలు :

ఆంగ్ల కాల్పనిక కవిత్వంలో ఎలిజి దేశ నాయక పరంగా, మిత్రపరంగా రూపొందగా తెలుగులో శోక గీతం

అని, శోక కావ్యమని, పర్యాయపదాలుగా వాడబడినవి. తెలుగు స్మృతులు నాలుగు విధాలు. 1. దేశనాయిక స్మృతి, 2. సతీ స్మృతి, 3. సుతాధిక స్మృతి మరియు 4. ఆర్త స్మృతి.

**దేశనాయక స్మృతి :**

గురజాడ మరణం సందర్భంగా కృష్ణశాస్త్రి రాసిన గేయం, గాంధీ నిర్యాణ సందర్భంగా జాషువా రాసిన బాపూజీ దేశనాయక స్మృతి గీతాలు.

**సతీ స్మృతి :**

విశ్వనాథ వారి వరలక్ష్మీ త్రిశతి, దువ్వూరి భగ్న హృదయం, బలాంతపు వెంకటరావు గారి విరహ సంగీతం ఇందుకు ఉదాహరణలు.

**సుతాధిక స్మృతి :**

దువ్వూరి వారి శిశుయోగం, బసవరాజు గారి నిర్యాణ సుఖం. ఉదాహరణలు.

**ఆర్త స్మృతి :**

నాయని సుబ్బారావు గారి మాతృగీతాలు, దువ్వూరి వారి సోదర స్మృతి వంటివి, విశ్వనాథ సత్యనారాయణ కావ్యాలు రసప్రధానాలు, కండకావ్యాలు భావ ప్రధానాలు. ప్రత పద్యము నందు భావము ఉండవచ్చును కానీ కావ్యం సమిష్టిగా రసాభిముఖం వైపే పోవును. కండ కావ్యాల్లో భావాలు రసమంబకాలు కావచ్చును గాని అవి ప్రధానంగా ఒక భావాన్ని ఆశ్రయించి ఉండును. అందుచేత దీనిని భావ కవిత్వం అనవచ్చును.

## 6. శ్రీశ్రీ :

హృదయాలను కలవరపరుస్తూ అల్లకల్లోలంగా మారే ప్రమాద ప్రాంతాలలో కవికి నిరాఘాటంగా విహరించే అధికారం కలదు. అట్టి అతని సంచారాలలో ఏ సుముహర్తములోనూ కావ్య గీతం ఒకటి మెరుగులు తీరిన రచనా విలక్షణ ధోరణిలో వెలుగు చూస్తుంది ఆ గీతం కవి అనుభవించిన రసస్థాయిని సమగ్రంగా పారాకునిలో ఆవిష్కరింపగలుగుతుంది. ఉత్కృష్ట భవగీతానికి నా నిర్వచనమే అంటే కవి హృదయంలో తటాలున మెరసి పోయిన భావాల అక్షరాకృతియే భావ కవిత్వమని శ్రీశ్రీ భావం.

## 7. సి.నా.రె :

కవిత్వానికి వస్తు, భావ, రచన అని మూడు అంగాలు ఉన్నాయి. ప్రాచీన కావ్యాలన్నీ కథత్మాకమైనవి అంటే వస్తు ప్రధానమైనవి. ప్రబంధాలు అల్పవస్తు కాలే అయిన, వస్తు బలాన్ని మించిన శైలి, రమ్యత, సమా సంచలనం, వృత్తి నిర్మాణం పద గుంపనం వంటి గుణాలను, రచన ఆశ్రయించినది. వస్తు భావ రచనలను త్రిగుణాలలో పురాణేతిహాసాల ప్రబంధాలు భావము అంతగా సమాధరింపలేదు. ఈ రెండింటిలోనూ లోటును తీర్చుటకు వెలువడిన కవిత్వమే భావ కవిత్వం. భావం గుండెలో నుండి దూసుకుపోవునట్లు ప్రకటించుట భావ కవిత్వ లక్షణం. అయితే భావ కవితకు రసపుష్టి, విభావాది సామాగ్రి పుష్కలంగా లేదని విమర్శ. ప్రాచీన లక్షణాలను బట్టి చూస్తే వాస్తువస్త్యం. కానీ శతకాదులకు రససిద్ధి ఉండదు.

## 8. ముగింపు :

ఆంధ్రదేశంలో భావ కవిత్వం లాగా విమర్శలకు గురైన కవిత్వం లేదనవచ్చు. ఇది బయలుదేరినప్పటి నుండి సంప్రదాయవాదులు, అడ్డుపుల్ల వేయసాగిరి. దాదాపు భావకవులంతా వ్యవహార ఉద్యమం మద్దతు వారి అయినందువల్ల ఆంధ్ర సాహిత్య పరిషత్తు వంటి గ్రాంధికాంధ్ర సురక్షత సంస్థలు ఎదురొడ్డి నిలిచాయి. భావ కవిత్వానికి నిరసనగా కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి వంటి వారు గ్రంథాలను రచించారు. విమర్శలకు ఎక్కువగా గురైనవారు పల్లి కృష్ణశాస్త్రి గారు. కానీ శాస్త్రి గారు ప్రత్యక్షులచే ఎంతగా దూషింపబడినారో సహృదయ లచే అంతగా పూజింపబడినారు. కవులు కావ్యాలను ప్రాధేయతముగా, మూట కట్టుకొని వీరు చేసిన ప్రయాణాలు ఎవరు చేయలేదు. సాహితీ సమితి స్థాపనతో ఒక వలలో గూడు ఏర్పడినది. నవ్య సాహిత్య పరిషత్తు స్థాపనతో అది అపరంజి మేడగా రూపొందింది. ఎవరు ఎంతగా విమర్శించినా దుమ్మెత్తి పోసిన ఆటుపోట్లు

వచ్చినా, అలా అంచలంచలుగా దశాబ్దాల పాటు సాగిపోయిన కవిత్వ ఉద్యమం.

**ఆధార గ్రంథాలు :**

1. ఆధునిక - ఆంధ్ర కవిత్వము - సంప్రదాయములు - ప్రయోగములు, డా॥. సి. నారాయణరెడ్డి.
2. భారతి సాహిత్య మాసపత్రిక, జూన్ 1982.

★★★

# తెలుగు భాషా పరిరక్షణ - కార్యచరణ

- కె. సురేష్ బాబు, తెలుగు అధ్యాపకులు, ఎస్.వి.కె.పి అండ్ డా. కె.ఎస్. రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, పెనుగొండ.

జాతి మనుగడకు, జాతి జీవన వికాసానికి అతి ముఖ్యమైనది మాతృభాష. భాష లేని జాతిని ఊహించలేము. కావున భాష జాతి ఉనికిని తెలియజేస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. మాతృ భాష అనగా స్వీయ భాష, సొంత భాష అని అర్థం. మనసులోని భావాన్ని వ్యక్తీకరించేది భాష. ఆదిమ కాలంలో మానవుడు సైగలతో భావాన్ని వ్యక్తికరించేవాడు. క్రమపి భాషకు లిపి ఏర్పరచుకొని తరువాత తరానికి తన ఆలోచనలను భావాలను అందించగలుగుతున్నాడు.

మన మాతృ భాష తెలుగు, తెనుగు, ఆంధ్రము అని పర్యాయపదాలుగా వ్యవహరిస్తాము. మనది అజంత భాష, 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అని పాశ్చాత్యులు ప్రశంసించినారు.

### తెలుగు భాషా ప్రశంస :

తెలుగు మాటలనంగ వలదు వేదముల
కొలదియు కాజూడు దిలనెట్టు లనిన
బాటి తూమునకును బాటి యౌనేని
బాటింప సోలయు బాటియ కాదె

- పాల్కురికి సోమనాథుడు

తెలుగు దేల యన్న దేశంబు తెలుగేను
తెలుగు వల్లభుండ దెలుగొకండ
యెల్ల నృపులు గొలువ నెఱుగనే బాసాది
దేశ భాషలందు దెలుగు లెస్స

- శ్రీకృష్ణదేవరాయులు

కమ్మని తెల్లటంచు నుడికారము సొంపుల నీవిశాల
వి
శ్వమ్మున దీని బోలిన వచస్సు నభస్సుమ మంచు
వేయు వా
క్యమ్ముల నేను మెచ్చుటయు కాదు రసజ్ఞులు దార
వెల్ల ఖం
డమ్ముల మెచ్చి దిచ్చిరి వినమ్రతవైగవరంపు
టారతుల్

- తుమ్మల సీతారామ మూర్తి చౌదరి

### తెలుగు జాతి - తెలుగు నేల :

తెలుగు జాతి చాలా పురాతనమైంది. తెలుగు నేల ఋగ్వేదానికి చెందిన ఐతరేయ బ్రాహ్మణంలో (క్రీ.పూ 1000) హరిశ్చంద్రోపాఖ్యానంలో ఆంధ్ర (ఆంధ్రా) పదం జాతి పరంగా ప్రయోగింప బడింది. భరతుని నాట్య శాస్త్రంలో ఆంధ్రజాతి ప్రసక్తి ఉంది. భారతీయ సాహితి సంస్కృతులకు మూల స్తంభాలుగా మనం భావిస్తున్న భారత భాగవత రామాయణాలో ఆంధ్ర జాతిని పేర్కొన్నాయి. రామాయణంలో శ్రీ రాముడు తండ్రి ఆజ్ఞను శిరసావహించి వనవాసం కోసం దండ కారణ్యానికి వచ్చినపుడు దక్షిణా పథంలో ఆంధ్రులున్నట్లు పేర్కొనబడింది. సుగ్రీవుడు సీతాన్వేషణ కోసం వానరులను పంపే ఘటంలో ప్రాచ్య దేశీయులైన ఆంధ్రుల ప్రసక్తి ఉంది. మహాభారతంలో రాజసూయ యాగానికి ముందు సహదేవుడు దక్షిణ దిక్షిజయ యాత్రకు పోయి ఆంధ్రులను జయిస్తాడు. భాగవతంలో కంసుని సభలో చాణుక్యాంధ్రులున్నారు. దేవి భాగవతంలో సింహళ దేశపు రాజు తన కుమార్తెను ఆంధ్ర దేశపు రాజులకివ్వాలని రాయభారం నడిపారు. క్రీ. శ 1వ శతాబ్దంలోనే 'టాలమి' అనే గ్రీకు భౌగోళికుడు భారతదేశ భౌగోళిక ప్రదేశాలను పేర్కొంటూ ట్రిలింగాన్ అనే దేశాన్ని పేర్కొన్నాడు. ఇదే త్రిలింగ దేశమని నేటి తెలుగు ప్రదేశమని పరిశోధుకుల అభిప్రాయం.

### తెలుగు భాష ప్రాచీనత :

మొన్నటి దాకా క్రీ.శ 1వ శతాబ్దానికి చెందిన అమరావతీ స్తూపంలో కనిపించే "నాగబు" అనేది మనకు లభిస్తున్న తొలి తెలుగు మాటగా పరిశోధకులు పేర్కొంటూ వచ్చారు. అయితే ఇటీవల విశాఖపట్నం జిల్లా

ఎలమంచిలి దగ్గర కొత్తూరులో క్రీ.పూ 200 నాటి ప్రాకృత శాసనం లభించింది. ఇది బ్రాహ్మి లిపిలో ఉంది. అందులో "తమ్మయదానం" అనే మాట ఉంది. ఇది తంబయ్య దానం అనే తెలుగుమాట. బౌద్ధ బిక్షువులకు తంబయ్య అనే తెలుగు వ్యక్తి చేసిన దానాన్ని ఈ శాసనం పేర్కొంది. హలుడనే శాత వాహన రాజు సంకలనం చేసిన "గాథా సప్తశతి" అనే ప్రాకృత కవిత్వ సంకలనంలో అత్త, పాడి, అమ్మ, పొట్ట, పిల్ల, కండె, అద్దం,పంది, బింకం, అయ్యో, అమ్మ, అయ్య, ప్రత్తి వంటి ఎన్నో తెలుగు పదాలు కనిపిస్తున్నాయి. భాషా వాచకంగా తెలుగులో మొదటి శాసనం క్రీ.శ 576 లో కడప జిల్లా కమలాపురం తాలూకా ఎర్రగుడిపాడులో "ఎరికల్ ముత్తురాజు" వేయించిన మొదటి శాసనం.

## తెలుగు సాహితీ వైశిష్యం :

తెలుగు భాషకు వెయ్యేళ్ళకు మించిన లిఖిత సాహిత్యముంది. అపారమైన జానపద సాహిత్యముంది. క్రీ.శ 11వ శతాబ్దం నాటి నన్నయకు ఆదికవిగా ఆయన భారతాన్ని తొలి తెలుగు కావ్యంగా మనం పేర్కొంటున్నా నన్నయ కన్నా ముందే చాలా సాహిత్యం ఉండి ఉం టుందని పరిశోధకుల అభిప్రాయం.

తూర్పు చాళుక్య రాజు గుణగ విజయాదిత్యుని సేనాపతి పండరంగడు గుంటూరు జిల్లా ఒంగోలు తాలుకా అద్దంకిలో క్రీ.శ 848 ప్రాంతంలో వేయించిన శాసనంలో ఒక తరువోజు. ఒక వచనం కనిపిస్తున్నాయి. మనకు లభిస్తున్న తొలి పద్యం ఈ తరువోజు. ఆతర్వాత క్రీ.శ 898-934 మధ్య కాలానికి చెందిన యుద్ధమల్లుని బెజవాడ శాసనంలో 5 మధ్యాక్కరలున్నాయి. నన్నయ నుండి తీసుకున్నా నేటి దాకా మనకు వెయ్యేళ్ళ లిఖిత సాహిత్యముంది.

పాశ్చాత్యుల పాలనలో పారిశ్రామిక నాగరికతా పరిచయంతో అచ్చుయంత్రం రావడంతో పాశ్చాత్య పరి చయం కలగడంతో తెలుగు సాహిత్యం కవిత్వంగా, నాటకంగా, కథానికగా, నవలగా ప్రక్రియా వైవిధ్యాన్ని సంతరించుకుంది.

తెలుగు భాష ప్రాచీనమైనదే కాదు. చాలా శక్తి వంతమైనది కూడా. ఏ భాషా పదజాలాన్నైనా యధా తథంగా గాని, కొంచెం మార్పులతో గాని తనలో కలుపు కొని భావ ప్రకటనకు శక్తివంతమైన అభివృద్ధి సాధనంగా ఉపయోగపడుతుంది. తెలుగు భాషకు తొలి నాళ్ళలో సంస్కృత పదజాలాన్ని మలినాళ్ళలో ఉర్దూ పారసీక పదాలను ఇవాళ ఆంగ్ల పదాలను తెలుగు భాష అలా కలుపుకోగలుగు తున్నది. ఎంత సున్నితమైన భావాన్నైనా. ఎంతటి ప్రౌఢ భావాన్నైనా బలంగా చెప్పగలిగిన శక్తి తెలుగు భాషకుంది.

తమిళులు జాతీయ కవిగా భావించే సుబ్రహ్మణ్య భారతి 'సుందర తెలుంగు" అని ప్రశంసించారంటే మన తెలుగు భాష ఇతర భాషా వ్యవహర్తలను ఎలా సమ్మో హన పరచిందో వ్యక్తమౌతుంది. "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' గా తెలుగు భాషను నికొలాయ్ డి కాంటి వంటి పాశ్చాత్యులు ప్రశంసించారు. శ్రీనాథుడు తన తెలుగు ను 'కర్ణాట భాష" అన్నారు. పాల్కురి సోమనాథుడు "జాను తెనుగు" అన్నారు. ఎప్పటికైనా భారత దేశంలో జాతీయ భాష కాగల సత్తా, అవకాశం దక్షిణాది భాషల్లోని తెలుగుకే ఉంది. అన్నారు శ్రీశ్రీ . భారత దేశానికి జాతీయ స్థాయిలో దేనికైనా అధికార భాష చేయాలంటే అందుకు అన్ని విధాలా అనువైనది. యోగ్యతా, అర్హత కలిగినది తెలుగు భాషే అని జె. బి. ఎస్. హాల్డెన్ అనే పండితుడు అభి ప్రాయపడ్డాడు.

## జాతి ఉనికి - భాష :

నువ్వెవరివి? అని మనల్ని ఎవరన్నా అడిగితే సమా ధానం చెప్పడానికి అనేక ఆధారాలున్నాయి. మన తల్లి దండ్రులను దృష్టిలో పెట్టుకొని ఫలానా వారి అబ్బాయి అని చెబుతాం. కులాన్ని బట్టి, మతాన్ని బట్టి, ప్రాంతాన్ని బట్టి, వృత్తిని బట్టి, ఉద్యోగాన్ని బట్టి, పదవిని బట్టి నేను ఫలానా అని చెబుతాం. అట్లాగే మనం మాట్లాడే భాషను బట్టి కూడా మేము తెలుగు వాళ్ళం, ఉర్దూ వాళ్ళు. తమిళులం అని చెబుతాం. అనగా ఒక వ్యక్తి ఉనికిని చాటే అనేకాంశాలలో భాష కూడా ఒకటి అని అర్థం. అదే ఒక జాతి ఉనికిని చెప్పడానికి భాషే ప్రధాన ఆధారం. మన భాష లేకుండా మన జాతి మనుగడ సాధ్యం కాదు.

## తెలుగు భాష - పొంచి ఉన్న అపాయం! :

తెలుగు భాషే మరణిస్తే తెలుగు జాతి మనుగడ ఏమిటి? అన్నది ఇవాళ మన ముందున్న ప్రశ్న. ప్రపంచ వ్యాప్తంగా వ్యవహారంలో ఉండిన ఆరువేల భాషల్లో ఇప్పటికే మూడు వేల భాషలు మరణించాయని, పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరి కొన్ని భాషలు మరణిస్తాయని, వాటిలో తెలుగు భాష ఒకటిగా ఉండబోతుందని యునెస్కో ప్రకటించింది.

"అ అవ్వే మరణిస్తే ఆ పాపం ఎవ్వరి"దని శ్రీశ్రీ అన్నట్లు ఆపాపం మనందరిది.

మన భాషను మనం మూడు రంగాలలో ఉపయోగిస్తూ ఉంటాం.

1. దైనందిన కార్యకలాపాలలో- ఇంటా, బయటా.
2. విద్యారంగంలో
3. పాలనారంగంలో

నిత్య వ్యవహారంలో మనం ఇంకా చాలా కాలం మన తల్లి భాషన ఉపయోగిస్తేం. భయం లేదు. విద్యారంగంలో ఇవాళ ప్రైవేట్ విద్యా సంస్థల ప్రాధాన్యం పెరుగుతున్నది. ప్రైవేట్ పాఠశాలలో, కళాశాలలో దాదాపు ఆంగ్ల మాధ్యమంలోనే నడుస్తున్నాయి. తెలుగు ఒక సబ్జెక్టుగా మాత్రమే ఉంటున్నది. తక్కిన సబ్జెక్టులన్ని ఆంగ్ల మాధ్యమంలోనే బోధింపబడుతున్నాయి. అంతా ఆంగ్లమయునప్పుడు ఒక్క సబ్జెక్టుగా బోధింపబడ తెలుగు బోధింపబడే తెలుగు పట్ల ఎంత ఆసక్తి ఉంటుందో చెప్పవలసిన పనిలేదు. ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో విద్యార్థులు ఆంగ్లంలోనే తరగతి గదిలోను, వెలుపల కూడా మాట్లాడాలనే కఠిన నిబంధనలు పెడుతున్నట్లు తెలుసున్నది. వీళ్ళంతా సహజంగానే మాతృ భాష నుంచి దూరమౌతారు. అందువలన మన భాషను మనం రక్షించుకోవలసిన అవసరం ఉంది.

## తెలుగు బాషా పరిరక్షణ :

ఇంటా బయటా బంధువులలో, మిత్రులతో చిన్న పిల్లలతో చక్కగా తెలుగులోనే మాట్లాడుకుందాం. మనం ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చు. మన జీవితానికి పనికొచ్చె భాషను మరచిపోకుండా ఉంటే చాలు. విద్యారంగంలో మాతృ భాషకు ప్రాముఖ్యం కల్పించాలి. పాఠశాల స్థాయిలో మాతృభాషా మాధ్యమంలో బోధన జరగవలసిన అవసరాన్ని ఎందరో మేధావులు ఇది వరక అభిప్రాయపడ్డారు.

"శిశువుకు తల్లి పాలు ఎలాంటిదో విద్యార్థికి మాతృ భాషలో బోధన అలాంటిది"

- రవీంద్ర నాథ్ టాగూర్

"విద్యార్థి మాతృభాషలో విద్య నభ్యసించినపుడు పరిపూర్ణ మూర్తి మత్వాన్ని అభివృద్ధి చేసుకొనగలడు"

- మహత్మ గాంధీ

'మాతృ భాషలో బోధనే మంచి విధానం, మాతృభాష మీద పట్టు సంపాదించిన తరువాతనే ఇతర భాషలను నేర్చుకోవాలి'

- అరవింద ఘోష్

'అన్ని విద్యా దశలలోను మాతృభాష బోధనా భాషగా ఉండాలి'

- కోఠారి కమిషన్

అందువల్ల కనీసం అయిదవ తరగతి దాకా విద్యార్థులందరు మాతృభాషా మాధ్యమంలోనే చదువుకుంటే విద్యార్థుల సాంస్కృతిక నేపద్యం బలపడుతుంది.

- అనువాదం అభివృద్ధి అయిన కొలది మన తెలుగు భాష కూడా శక్తివంతం అవుతుంది.
- మన తెలుగు గ్రంథాలు ఇతర భాషల్లోకి అనువాదం అవుతాయి.
- అన్ని రకాల ఉత్తర ప్రభుత్తరాలను, రికార్డులను తెలుగులో నిర్వహించాలి.
- మన పాలనా రంగంలో రాష్ట్ర సచివాలయం నుండి గ్రామ సచివాలయం వరకు తెలుగు భాషా పరిమళం వెదజల్లవచ్చు.
- ప్రభుత్వము తయారుచేసే ప్రతి చట్టాన్ని మొదట తెలుగులో రూపొందించాలి.
- శాసన సభల్లో గౌరవ సభ్యులందరూ అధికార భాషలో మాట్లాడాలి.

- న్యాయవ్యవస్థలో న్యాయవాదుల వాదోపవాదాలు, తీర్పులు పూర్తిగా తెలుగులో ఉండాలి.
- తెలుగు భాషా సంరక్షణలో ప్రసార మాధ్యమాల పాత్ర అనిర్వచనీయమైనది.
- "దేశ క్షేమమునకు భాషా క్షేమము పునాది" దిగిడుగు రామమూర్తి పంతులు.

తెలుగు భాష పరిరక్షణ తెలుగు వారందరి బాధ్యత
మన జాతి క్షేమం మన భాషా క్షేమంలో ఉంది.
మన భాషా క్షేమం మన చేతిలోనే ఉంది!

**ఆధార గ్రంథాలు :**

1. తెలుగు భాష - అమర్త్య గుజ్జర్లమూడి కృపాచారి
2. తెలుగు భాషా చరిత్ర - ఆచార్య బద్రిరాజు కృష్ణమూర్తి విశాలాంధ్ర ప్రచురణలు.
3. తెలుగుభాష - చిలుకూరి రంగారావు
4. ఆంధ్ర భాషా చరిత్ర - గంటి జోగి సోమయాజులు
5. తెలుగు భాషా దర్పణం - ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న

★★★

# ఆధునిక తెలుగు స్త్రీవాద సాహిత్యం - సరికొత్త సవాళ్లు

– రాఘవేంద్ర రావు, తెలుగు ఉపన్యాసకులు, ఎం వి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహబూబ్ నగర్.

## 1. ఉపోద్ఘాతం:

సాహిత్యం సమాజ హితం కోరి, సమాజ శ్రేయస్సు కోసం పాటు పడేది సాహిత్యం. సమాజంలో ఉన్న సమస్యలపై ప్రజల్లో చైతన్యం కలిగించి వాటి పరిష్కారానికి దారి చూపించేది సాహిత్యం.ఆధునిక స్త్రీవాద సాహిత్యం అనేది మహిళల జీవిత అనుభవాలు, బాధలు, ఆశలు, హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛలను కేంద్రంగా తీసుకుని రూపుదిద్దుకున్న సాహిత్య ధోరణి.ఆధునిక స్త్రీవాద సాహిత్యం కొత్త సవాళ్లను ఎదుర్కొంటోంది; పాత పితృస్వామ్య అడ్డంకులతో పాటు, సమకాలీన సమాజంలోని కొత్త రూపాలైన మీడియా ప్రభావం, వర్గ-జాతి-ప్రాంత భేదాలు, డిజిటల్ వేదికలలో దృక్కోణాల పోటీ కూడా దీనిని పరీక్షిస్తున్నాయి. తెలుగు స్త్రీవాద కవిత్వం 1975 తర్వాత రూపుదిద్దుకుని 1985 నుంచి స్థిర పడిందని, ఇది ఆధునిక తెలుగు సాహిత్యంలో ముఖ్యమైన ఉద్యమాలలో ఒకటని పరిశోధనాత్మక రచనలు చెబుతున్నాయి. ఆధునిక సాహిత్య సమాజంలో ప్రస్తుతం స్త్రీలు ఎదుర్కొంటున్న సరికొత్త సవాళ్లను ఈ వ్యాసంలో పరిశీలిద్దాం.

## 2. సమాజంలో స్త్రీల పట్ల వివక్షత:

ప్రాచీన భారతీయ సమాజం పురుషాధిక్య సమాజం. స్త్రీలను రెండవ శ్రేణి పౌరులుగా పరిగణింపబడేవారు. దీనికి కారణం స్త్రీల పనులు కేవలం వంటింటికి మాత్రమే పరిమితం అయ్యేవి. దానివల్ల కుటుంబానికి పెద్ద ఆర్థిక ప్రయోజనం ఉండేది కాదు. పురుషులు బయట పనులు చేసి డబ్బులు సంపాదించేవారు. కేవలం ఈ కారణం వల్లే స్త్రీలను వివక్షతకు గురి చేశారు. బాల్య వివాహాలు, సతీసహగమనం, వితంతు వివాహాన్ని ప్రోత్సహించక పోవడం, వరకట్నం మొదలకు సాంఘిక దురాచారాలకు స్త్రీలు లోనయ్యారు. దానికి తోడు సామాజిక కట్టుబాటులు నెపంతో స్త్రీలను విద్యకు దూరం చేశారు. అంతేకాకుండా స్త్రీలు పిల్లలల పోషణ చూసుకునే మర మనిషిలా చూశారు. కాలానుగుణంగా సమాజంలో వచ్చిన మార్పుల ఫలితంగా స్త్రీలు ఉన్నత విద్యావంతులై దాదాపు అన్ని రంగాలలో డాక్టర్లు, ఇంజనీర్, సైంటిస్ట్, రాజకీయ నాయకులుగా, పురుషులతో పోటీపడి ఉన్నత స్థితికి చేరుకున్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులుగా, ఆచార్యులుగా, అధ్యాపకులుగా, సాహితీవేత్తలు కవులు కళాకారులుగా సమాజంలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. అయినప్పటికీ స్త్రీలు ఏదో ఒక రంగంలో ఏదో విధంగా స్త్రీ వివక్షత గురవుతూనే ఉన్నారు. ముఖ్యంగా తెలుగు సాహిత్యంలో స్త్రీలు కొత్త సవాళ్లు ఎదుర్కొంటున్నారు.

## 3.తెలుగు సాహిత్యంలో స్త్రీవాద ఉద్యమం:

19 వ దశాబ్దంలో స్త్రీలు నవలలు, కథలు రాసినా స్త్రీవాద దృష్టితో ఏనాడూ రాయులేదు. స్త్రీవాద దృక్కోణంతో చలం మొదలు పెట్టిన ప్రస్థానం 1980 నాటికి స్త్రీవాద ఉద్యమంగా రూపుదిద్దుకుంది. వాస్తవానికి గురజాడ స్త్రీకోణం నుంచి ఆలోచించడం మొదలు పెట్టిన మొదటి రచయిత. స్త్రీల అనుభవం, పురుషుల అనుభవం కంటే భిన్నంగా ఉంటుందని ఆయన భావించాడు. స్త్రీల ప్రశ్నలు స్త్రీ జీవితానుభవం నుంచి వస్తాయి కాబట్టి వాటిని జవాబు చెప్పగల సత్తా పురుషుడికి లేదని గురజాడ అభిప్రాయం. ఇలా స్త్రీల కోణంలో ఆలోచించిన ప్రథమ రచయితగా గురజాడ అప్పారావును చెప్పుకోవచ్చు భారతదేశ జనాభాలో సగంమందికి పైగా స్త్రీలున్నా సాంఘికంగా స్త్రీ సమాజంలో అడుగడుగునా మోసగింపబడుతోంది. స్త్రీ కేవలం ఒక పనిముట్టుగా అంగడిలో సరుకులుగా చూడబడుతుంది. వారికి ఆర్థిక స్వేచ్ఛ ఉండటం లేదు. మత గ్రంథాలలోను, సాహిత్యంలో కూడా స్త్రీ నీచంగా చిత్రించబడింది. వ్యాపార ప్రకటనలలో, సినిమాలలో స్త్రీని ఒక ఆటబొమ్మగా సెక్స్ సింబల్

గా మాత్రమే చూపిస్తున్నారు. అన్ని చోట్లా పురుషాధిక్యత తాండవిస్తోంది. కాబట్టి స్త్రీకి సాంఘిక న్యాయం చేకూరాలని స్త్రీవాదం బయలుదేరింది. తెలుగు సాహిత్యంలో స్త్రీవాదంలో కొత్త సవాళ్లు ఎదుర్కొంటున్నారు.

## 4.తెలుగు స్త్రీవాద సాహిత్యం సాహిత్యం- కొత్త సవాళ్లు:

తెలుగు సాహిత్యంలో స్త్రీవాద ఉద్యమం కొత్త ఒరవడి సృష్టించిదని చెప్పవచ్చును. ఫలితంగా ఎంతోమంది స్త్రీలలో నూతన నూతన చైతన్యతను సృష్టించింది అని చెప్పవచ్చు. తెలుగు సాహిత్యంలో స్త్రీవాద ఉద్యమం 1980లు, 1990లలో బలపడింది. గురజాడ వెంకట అప్పారావు 'కన్యాశుల్కం' నాటకం మరియు చలం రచనలు మహిళల స్వేచ్ఛకు పునాదులు వేశాయి.

స్త్రీలు సమాజంలో స్వేచ్ఛ ఉండాలని చలం కోరుకున్నాడు. ఆ తర్వాత కాలంలో సమాజంలో మహిళలపై జరుగుతున్న నిందలు,అవమానాలు, అణచివేతకు, అసమానతలు, వివక్షతకు వ్యతిరేకంగా కొంత మంది స్త్రీ వాద రచయిత్రులు తమ గళం విప్పారు. ఓల్గా, కాత్యాయనీ విద్మహే, జయప్రభ కె.సత్యవతి వంటి రచయిత్రులు కవిత్వం, కథలు, విమర్శల ద్వారా స్త్రీల స్వయంప్రతిపత్తిని, హక్కులను కాపాడటంలో కీలక పాత్ర పోషించారు.1972సం.లో ఓల్గా రాసిన "ప్రతి స్త్రీ ఒక నిర్మల కావాలి" అనే కవితను తొలి స్త్రీవాద కవితగా మంచి గుర్తింపు వచ్చింది. స్త్రీ వాద కవిత్వంలో స్త్రీలు పురుషాధిక్య సమాజాన్ని వ్యతిరేకంచడమే కాకుండా స్త్రీ అస్తిత్వాన్ని, స్త్రీ స్వేచ్ఛ స్వతంత్రాలను, సామాజిక గౌరవాన్ని నిలబెట్టుకోవడానికి స్త్రీవాద సాహిత్యం బాగా .తోడ్పడింది ప్రారంభంలో కుటుంబ సమస్యలు వ్యక్తిగత సమస్యపై దృష్టి పెట్టారు. ఓల్గా, జయప్రభ, రేవతీదేవి వంటి రచయిత్రులు ఈ ధోరణిని బలంగా ముందుకు తీసుకెళ్లారు;

జయప్రభ రచనలలో ముఖ్యంగా మహిళల సమస్యలు, శక్తి, గౌరవం మీద నిలిచాయి, ఉదాహరణకు, జయప్రభ రాసిన "చూపులు", "పైటని తగలెయ్యాలి" వంటి కవితలు సాహిత్య లోకంలో చర్చను రేపాయి అదేవిధంగా ఓల్గా కవిత్వం కూడా మహిళలపై జరిగే నిందలు, అవమానాన్ని దోపిడీని ఘాటుగా వెలుగులోకి తెచ్చింది.

ఇక సరికొత్త సవాల్ అంటే, నేటి స్త్రీవాద సాహిత్యం ఎదుర్కొంటున్న కొత్త ప్రశ్నలు. గతంలో ప్రధానంగా "స్త్రీకి హక్కులు కావాలి" అనే స్థాయిలో పోరాటాలు జరిగాయి. ఉదాహరణకు, ఓల్గా కవిత్వంలో తిరుగుబాటు మాత్రమే కాదు, మానవతా దృష్టి కూడా కనిపిస్తుంది . అదేవిధంగా, జయప్రభ కవిత్వం ఆగ్రహంతో పాటు అనుభూతి, విశ్లేషణ, స్పందనలను కలిపి చూపుతుంది . ఈ విధంగా స్త్రీవాద రచనలు వ్యక్తిగత అనుభవాన్ని సామాజిక సమస్యగా మార్చి, సమాజ చైతన్యానికి దోహదం చేస్తాయి

## 4. స్త్రీ వాద సాహిత్యం - సమానత్వం:

స్త్రీవాద సాహిత్యంలో "సమానత్వం" అనేది కేవలం లింగ సమానత్వం మాత్రమే కాదు---కులం, తరగతి, విద్య, ఆర్థిక స్వాతంత్ర్యం వంటి అంశాలతో కలిపి చూసే సామాజిక సమానత్వం.

స్త్రీవాద సాహిత్యంలో సమానత్వం అనే భావన బహుళ స్థాయిల్లో కనిపిస్తుంది:

### 4.1. లింగ సమానత్వం:

పురుషాధిక్య సమాజ నిర్మాణాలను, సంప్రదాయ నమ్మకాలను ప్రశ్నించడం; స్త్రీ అనుభవాలకు, ఆలోచనలకు సాహిత్యంలో ఎక్కువ చోటు కల్పించడం.

### 4.2. సామాజిక న్యాయం:

స్త్రీలకు సామాజికపరమైన న్యాయం కోసం ఉద్యమించడం; భారతదేశ జనాభాలో సగం మంది స్త్రీలున్నా సాంఘికంగా మోసగింపబడుతున్నారని గుర్తించడం.

### 4.3. కుల--లింగ ఖండన (దళిత స్త్రీవాదం) :

దళిత స్త్రీవాదం కులం, లింగ పాత్రలను ఏకకాలంలో ప్రశ్నిస్తుంది; దళిత స్త్రీల అనుభవాలు, సాక్ష్యాలు సాహిత్యంలోకి రావాలని వాదిస్తుంది.

ఆర్థిక-విద్యా స్వాతంత్ర్యం : స్త్రీ స్వాతంత్ర్యం, భావ స్వాతంత్ర్యం, ఆర్థిక స్వాతంత్ర్యం గురించి చర్చించడం ద్వారా సమానత్వానికి పునాదులు వేయడం.

స్త్రీ వాద సాహిత్యం పురుష వ్యతిరేకం సాహిత్యం అని భావం ప్రచారంలో ఉంది. అపవాదును తొలగించు కోవాల్సిన అవసరం ఉంది. ఇది పితృస్వామ్య భావాలకు వ్యతిరేకమే. కానీ పురుష వ్యతికి కాదు నిరూపించవలసి ఉంది. కొంతమంది పురుషులు కేవలం పురుషులనే ముసుగులో విచక్షణకు పాల్పడుతున్నారు. కాబట్టి సమతుల్యతలో నుండి సాహిత్యం రావాల్సి ఉంటుంది. మహిళలు చదువుకొని పురుషులతో సమానంగా ఉద్యోగం చేస్తున్నారు. ఆఫీసుల్లో మానసిక ఒత్తిడి, హింసకు గురవుతున్నారు. ఆఫీసు పనులే కాక ఇంటి బాధ్యతలు కూడా మోయవలసి ఉంటుంది. ఈ సంక్లిష్టతను అక్షర బద్ధం చేయాల్సిన అవసరం ఉంది.

## 5. ముగింపు:

1990 నాటికి అంతర్జాతీయ ప్రభావంతో ప్రత్యేకంగా 'స్త్రీవాద సాహిత్యం' ఒక ఉద్యమ రూపం దాల్చింది.

ఎందరో స్త్రీవాద రచయిత్రులు స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి అంశాలపై వారు కలమెత్తారు. అంతేకాకుండా దళిత స్త్రీవాదం కూడా ప్రారంభమైంది.

సాధారణ స్త్రీవాదానికి భిన్నంగా కులం, వర్గం, లింగం అనే త్రివిధ అణచివేతలను ఎదుర్కొంటూ దళిత మహిళల గొంతుక వినిపించింది. వారిలో చల్లపల్లి స్వరూపరాణి, జూపాక సుభద్ర, గోగు శ్యామల వంటి రచయిత్రులు దళిత స్త్రీల జీవితాలను సాహిత్యంలోకి తీసుకువచ్చారు.

స్త్రీవాద కవిత్వం స్త్రీలపై జరుగుతున్న వివక్ష, అణచివేత, హింస, అసమానతలను వెలుగులోకి తెచ్చి, పితృస్వామ్య వ్యవస్థను ప్రశ్నిస్తుంది. ఇది కేవలం పురుష వ్యతిరేకత కాదు; స్త్రీకి స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం, స్వీయగౌరవం, నిర్ణయాధికారం కల్పించాలనే సామాజిక చైతన్య ఉద్యమం. తెలుగు సాహిత్యంలో స్త్రీవాద కవిత్వం స్త్రీ అనుభవాలకు స్వరాన్ని అందించి, ఆమెను అణగారిన వ్యక్తిగా కాకుండా ఆలోచించే, ప్రశ్నించే, పోరాడే వ్యక్తిగా ప్రతిష్ఠించింది. అందువల్ల స్త్రీ--పురుషుల మధ్య ఉన్న ద్వంద్వ ప్రమాణాలు తొలగి, సమానత్వం ఆధారంగా సమాజం నిర్మితమయ్యే వరకు స్త్రీవాద కవిత్వం తన ప్రాసంగికతను కోల్పోదు. అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, మార్పు కోసం ప్రజల్లో చైతన్యాన్ని రగిలించడం దాని ప్రధాన లక్ష్యం.

## ఆధార గ్రంథాలు:

1. తెలుగు సాహిత్య చరిత్ర ... ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న
2. తెలుగు సాహిత్య చరిత్ర.. డాక్టర్ ద్వానా శాస్త్రి
3. వికీపీడియా

★★★

# తెలంగాణ దళిత నవలల పాత్ర - చిత్రణ

- ఫుల్ల కుమారస్వామి, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగము, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

## పరిచయం :

ఆధునిక సాహిత్యంలో నవల అనేది చాలా విస్తృత పరిధిని కల్గి ఉన్న ప్రక్రియ. జీవితాన్ని కథగా మలిచే ప్రక్రియ నవల. ఈ నవలలో నిరూపించబడే వ్యక్తి వైశిష్ట్యాన్ని తెలిపేది పాత్ర చిత్రణగా చెప్పవచ్చు. నవలలో ప్రధానమైనవి కథ, కథా వస్తువు, కథా నేపథ్యం, పాత్రలు. వీటిలో పాత్రలు కూడా ముఖ్యమైనవే. కథలేనివి, కథా వస్తువులేని నవలలు ఉండొచ్చుగాని పాత్రలు లేకుండా నవల రాయడం సాధ్యమయ్యే పని కాదు. నవలలో పాత్ర చిత్రణకు సంబంధించి విమర్శకులు కొన్ని నిర్వచనాలు ఇచ్చారు. వాటిని ఒకసారి పరిశీలిద్దాం.

"కథ కల్పనయందే ఆయా పాత్రలు రూపురేఖలు తీర్చిదిద్ది మన మనోనేత్రములకు సాక్షాత్కరించేటట్లు చేయగల నేర్పు ప్రతిభా నవలా రచయితకు ఉండాలి. అప్పుడే పాత్రలు సజీవ సంపన్నంగా మన ముందు ప్రత్యక్ష మయినప్పుడే మనకు అవి ఆనందమును చేకూర్చగలవు" "కథా వస్తువును భరించేవారు, కథను నడిపించేవారు పాత్రలు".

"కొన్ని నవలల్లో ఒకటి కంటే జీవితాల చిత్రణ ఉంటుంది. ఈ జీవితాల ప్రతినిధులైన పాత్రలు పరస్పరం ఆధారపడి ఉంటాయి. అప్పుడు ప్రధాన పాత్రలు రెండు కంటే ఎక్కువగానే ఉంటాయి". నవలకు ఇతివృత్తం అస్థిపంజరమైతే, పాత్రలు జీవం వంటివి కాబట్టి పాఠకుడిలో సానుభూతి కల్గించి, రసానందానికి ప్రధానంగా పాత్రలే దోహదపడుతాయి. నవలల్లో రచయితల భావ ప్రకటనకు ప్రధాన ఆకారం పాత్రలే. నవలా కారుడు ప్రతి పాత్రను ప్రయోజనకరంగా మలుస్తాడు.

నవల ప్రధానంగా సమకాలీన యధార్థ జీవితాన్ని చిత్రించేది కాబట్టి పాత్రలు సజీవంగా యధార్థంగా కనిపించాలి. సామాన్యంగా రచయిత నిత్య జీవితంలో తాను చూసిన వ్యక్తులను నవలలో పాత్రలుగా చిత్రిస్తాడు. అప్పుడు నవలలోని ఇతివృత్తం ఆ పాత్రల చర్యలే కాని వేరు కాదు. అంటే రచయిత యధార్థ వ్యక్తులను వాళ్ళ చర్యలను సంఘటనలను నవలలో ఇతివృత్తంగా మలచవచ్చు. నవలలోని ఇతివృత్తంలో వాస్తవికతను తేవాలంటే సజీవ పాత్ర చిత్రణ చాలా అవసరం.

నిత్య జీవితంలో ఒక వ్యక్తిని కొద్దికొద్దిగా అర్థం చేసుకుంటాం. కాలం గడిచిన కొద్ది అభివృద్ధి చెందిన సంబంధం వల్ల మరికొంత అవగాహన కలుగుతుంది. అలాగే నవలలోని పాత్రను గూర్చి మొదట్లో కొద్దిగా తెలిసినా, కాలక్రమంలో పాఠకుడి అవగాహన పెరుగుతుంది. అంటే పాత్ర క్రమంగా ప్రాణం పోసుకుంటుందన్న మాట. ఈ ప్రాణం పోసుకోవడం వెనుక పరిణామం చెందుతుంది.

ఏ రచయిత అయినా ఎప్పటికి కొత్త పాత్రలను సృష్టిస్తూ ఉండలేడు. కానీ అతను ముఖ్యంగా చేయవలసిన పని పాత్రల ద్వారా పాఠకుడి హృదయాలపై గాఢముద్ర వేయడంలోనే పాత్ర చిత్రణ అనే సమస్య ఇమిడి ఉంటుంది. వస్తువును ఎన్నుకొని తగిన ఇతివృత్తాన్ని అంటే కార్యకారణ సంఘటిత కథాక్రమాన్ని నిర్ణయించుకున్న తర్వాత రచయిత పాత్రల సంఖ్యను, వాటి తరతమ ప్రాధాన్యాన్ని నిర్ణయించుకుంటాడు. ఆ తర్వాత తన కథా ప్రణాళిక, రచనా సిద్ధాంతాల ఆధారంగా పాత్ర చిత్రణకు పూనుకుంటాడు. కాని ఈ పాత్రలెప్పుడూ తన ఆధీనంలో ఉండవని వాటిని సృష్టించడం వరకే తన బాధ్యత అనీ, ఆ పాత్రలే తమ నడవడికని తీర్చిదిద్దుకుంటాయి. అసంకల్పితంగా ఆయా పాత్రల ప్రవర్తన, స్వభావం కథాక్రమాన్ని బట్టి మారడం అసంభవం కాక పోయినా సాధారణంగా పాత్రచిత్రణ పూర్తిగా రచయిత ఆధీనంలోనే ఉంటుంది. ఈ అసంకల్పిత పరిణామాలు కూడా రచయిత సుప్తచేతనలోని భావాల ఫలితాలుగానే చెప్పవచ్చును. డా॥. ఎమ్. ప్రసన్నాంజనేయులు గారు

విశ్వనాథ నవలాశిల్పం అనే గ్రంథంలో పాత్రపోషణను మూడు ప్రధాన పద్ధతులుగా చెప్పడం జరిగింది. మొదటిది వర్ణనాత్మక పద్ధతియందు రచయిత ఒక పాత్రలో సర్వవిషయాలను తానై స్వయంగా చెపుతాడు. రెండవ విశ్లేషణాత్మ పద్ధతియందు పాత్రల మానసిక ప్రవర్తనాదులను మనస్తత్వ శాస్త్రానుసారంగా విశ్లేషించి చెపుతాడు. మూడవది సంభాషణాత్మక పద్ధతియందు పాత్రల పరస్పర సంభాషణ మూలమున పాత్రచిత్రణ మొనర్చుతాడు. ఈ మూడు పద్ధతులను శ్రేష్టమైనవేగాని సంభాషణాత్మక పద్ధతి సర్వశ్రేష్టమైనది అని చెప్పడం జరిగింది.

నవలలో పాత్రల వలన కలిగే ప్రయోజనం ఏమిటి అన్నప్పుడు పాఠకుల వ్యక్తిత్వానికి పాత్రలు మార్గనిర్ధేశాన్ని ఇస్తాయి. ''పాత్రలు మంచివై ఉండాలి. జీవితానికి దగ్గరగా ఉండాలి. సహజంగా ఉండాలి. ఏకరూపత అనే గుణాన్ని కలిగి ఉండాలి. అంటే ఒక వ్యక్తి చపలుడైనా, ఆ చపలత్వం స్థిరంగా ఉండడమే ఏకరూపత. ఆ గుణం పాత్రల్లో ఉండాలి అంటాడు అరిస్టాటిల్''. ఏ సృనాత్మక రచనలో అయినా ఆ రచన పాత్రచిత్రణ విధానాన్ని బట్టి కథ రసవత్తరంగా ఉంటుంది. కథ, నవల, నాటకం వంటి వాటికి వస్తువు, శిల్పంతో పాటు పాత్ర చిత్రణ అత్యంత ముఖ్యం. ఏ ప్రక్రియలోనైనా పాత్రల ద్వారా గందరగోళం ఉండకూడదు. గందరగోళం ఉంటే రాసిన రచన అర్థం కాదు. ఏ పాత్రకు ఆ పాత్ర విడివిడిగా ఉంటూ విషయ విశ్లేషణ క్లుప్తంగా ఉండాలి. ఈ నవలలో మనం గమనించి నట్లయితే పాత్రచిత్రణ చాలా చక్కగా క్లుప్తంగా ఉంటూ నవలకు చక్కని సౌందర్యం చేకూర్చింది. పరిమితమైన పాత్రలు ఉన్నాయి. ''కథాగమనమునందలి వివిధ సన్ని వేశములలో తదుచితముగా ఆయా పాత్రల చేష్టాదికము లతో, మనఃప్రవృత్తులలో గలుగు క్రమో న్మీలమును పూర్వావర సందర్భంఆ ప్రపంచించి నిరూపించుట పాత్ర చిత్రణ మనవచ్చు''.

ఏ సాహితీ ప్రక్రియయైనా సమాజాన్ని ప్రభావితం చేసే శక్తి కలిగి ఉంటుంది. ఆ కథకు ప్రాణాధారమైన పాత్రల లోని మంచిని సామాజికుల గ్రహించడానికి అవకాశం ఉంటుంది. ప్రత వ్యక్తిలోనూ కొంత మంచి, కొంత చెడు ఉండటం సహజం. సమాజాన్ని ప్రభావితం చేయగలిగేవి పాత్రలే. పాఠకులు మంచిచెడు మధ్య విభేదాన్ని చెడుని అధిమించి, మంచిని అలవరచుకోవలసిన అవసరాన్ని సూచించాలంటే అవి మంచి చెడుల సమ్మేళనాలై ఉం డాలి. ఒక పాత్రలోని చెడు అతనిని అధోలోకానికి నెట్టివేస్తూ ఉండగా అతనిలోని మంచి మేల్కొన్ని ఆ చెడుని ఓడించి వ్యక్తిని సక్రమమార్గగామిగా చేయడం అంటే అంతిమ విజయం మంచికి లభించే విధంగా చిత్రించడం సమాజ శ్రేయస్సును కోరే రచయిత చేసేపని. ఈ మంచి చెడుల సమ్మేళనమే పాత్రలను సజీవంగా చూపింపజేసే గుణం. తెలంగాణ దళిత నవలలో ఉన్న పాత్రచిత్రణలు ఎలా ఉన్నాయి ఏ ప్రయోజానాన్ని తెలిపాయి, నవలను నడిపించడంలో పాత్రలు ఎంతటి ప్రాముఖ్యతను వహించాయి అనే అంశాలను ఈ నవలలో మనం చూద్దాం.

## పురుడు - పాత్ర చిత్రణ :

పురుడు నవల రచయిత భూతం ముత్యాలు. ఈ నవల మొత్తం పాత్ర చుట్టూ తిరుగుతూ ఉంటుంది. సత్యం చదువుకున్న యువకుడు. ఈ నవలలో ప్రధానంగా పల్లెటూర్లో పుట్టి పెరిగి చదువుకోసం పట్టణానికి వెళ్ళి అక్కడి వాతావరణానికి అలవాటు పడి గ్రామాన్ని వదిలి పెట్టి పట్టణంలో జీవనం కొనసాగిస్తూ కటుంబ బంధుత్వా లను వదులుకొని చివరకు డబ్బు మీద వ్యామోహంతో తన తోడబుట్టిన అక్కతో పాటు తల్లిండ్రులను దూరం చేసుకుంటాడు. డబ్బులు అన్నీ అయిపోయిన తర్వాత తిరిగి గ్రామ ముఖం పడతాడు. గ్రామంలో ఉండే పరిస్థితులు అన్ని చూసి చివరకు ఎస్సీ రిజర్వేషన్ వల్ల గ్రామ సర్పంచ్ అయి జీవనం కొనసాగిస్తాడు. చివరకు తన తప్పును తెలుసుకొని తన కుటుంబానికి దగ్గర అవుదామనుకుంటాడు. ఇలా ఒక్కో పాత్ర నవలా నిర్మాణాన్ని చక్కగా ముందుకు తీసుకెళ్ళాడు రచయిత. ఇందులో ప్రధానంగా ఎనిమిది పాత్రలతో నవల ముందుకు నడుస్తుంది. ఇందులో కొన్ని ప్రధాన పాత్రలను గురించి చర్చిద్దాం.

## సత్యం :

ఈ నవలకు ప్రధాన పాత్ర సత్యం. రాములు,

రాములమ్మల ముద్దుల కుమారుడు సత్యం. పట్నంలో చదువుకున్నవాడు. చిన్నప్పటినుండి తల్లిదండ్రుల మాట జవదాటని వాడు. ఒకవైపు చదువుకుంటూనే తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉంటాడు. తన అక్క లచ్చువమ్మకు కుమారుడు పుట్టినందుకు ఎంతో సంతోష పడతాడు. ఒక్కగానొక్క అక్కకు తల్లిదండ్రుల కోరిక మేరకు తన ఆస్థిలో సగభాగం పంచివ్వడానికి సిద్ధపడి పెద్ద మనుష్యుల సమక్షంలో బాండు పేపర్ మీద సంతకం చేస్తాడు. తర్వాత తన తల్లి కోరిక మేరకు తన మేన మరదలు సుగుణమ్మను పెళ్ళి చేసుకోవడం జరుగుతుంది. కాని తర్వాత జీవన గమనంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటాడు. పట్నంలో ఉండే పద్ధతులకు అలవాటు పడి ఇంటికి వచ్చి పనిపాట లేకుండా ఉంటాడు. ఒకవేళ పని చేస్తే అంరు ఏమనుకుంటారో అనే సిగ్గుతో పట్నంలోనే కొంతకాలం జీవనం కొన సాగిస్తాడు. పట్నంలో ఉండాలని భావించి ఊర్లో ఉన్న భూమిని అమ్ముకొని పట్నంలో ఇల్లు కొనుక్కొని హాయిగా జీవనం సాగించాలని అనుకుంటాడు.

తన తల్లిదండ్రుల భూమి అమ్మే విషయంపై చర్చించి అక్కకు రాసిచ్చిన భూమి కూడా నాకే వర్తిస్తుంది అని చెపుతాడు. తల్లిదండ్రులు సత్యం అలా అనడం చూసి బాధపడతారు. చివరకు సత్యం, పంచాయితీ పెట్టించి ఊర్లో పెద్దమనిషి పటేలు దగ్గరకు వెళుతాడు. అప్పుడు సత్యం "అదేం లేదు పటేలా నా భూమి అమ్మాలని అంటున్న ఆళ్ళు ఇంటలేరు మీరే చెప్పండ్రి. మీరు మట్కు అమ్ముకుంట లేరా ఏంది".

"మాకు నీకు లింకు బెట్టకురా ఉన్నదంత నువ్వమ్ముకుంటే పట్నంపడ్తే గీ ముసలోల్లకు ఎవడ్రా దిక్కు" "ఆళ్ళను నేను తీస్కపోయి సాకుతా పటేలా" "ఒయిబ్బో ఏం ఇగురం వొచ్చిందిరా కొడుక్కి ఈన్నే ఇ ట్ట తూర్పాల వడ్తుండు ఈడు సాకుతాడు ఆడు సాకినా మేంబోం మా మనమున్నంత వరకు ఈ ఊళ్కనే ఉంటం ఈన్నే జీవిడిస్తం. "మీ అమ్మ అట్లంటుంది? నువెట్లంటవ్" "ఏముంది కాకుంటే ఆల్లో రెండెకరాలు ఉంచుకోమను తతిమ్మ ఎనిమిది ఎకరాలు అమ్ముకుంట" (పుట : 68)

ఇలా మొత్తానికి చెరిసగం అక్కకు ఐదెకరాలు, తమ్ముడికి ఐదకరాల చొప్పున రాసిస్తే సత్యం ఉన్న ఐదెకరాలు అమ్ముకుని డబ్బు ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెడతాడు. డబ్బులు మొత్తం అయిపోతాయి. చివరకు సత్యం మామ కూడా చనిపోతాడు. చివరకు సత్యం అప్పులపాలవుతాడు. ఏం చెయ్యాలో అర్థం కాక తిరిగి ఊరికి వస్తాడు సత్యం. ఎస్సీ రిజర్వేషన్ ఎలక్షన్స్‌లో పటేల్ల దగ్గరకు వెళ్ళి లక్ష రూపాయలు ఊరికి ఖర్చు పెడతానని చెప్పి ఏకగ్రీవంగా ఎన్నుకోబడుతాడు. చివరకు ఊరికి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. తాను సర్పంచి అయినా కూడా తన కుటుంబీకులు తనను ఒక్క సహాయం కూడా అడగరు. చివరకు తనకు తానే కుటుంబ విలువలు తెలుసుకుంటాడు.

ఇలా ఈ పాత్ర ద్వారా మనం ఎంత చదువుకున్నా గ్రామాభ్యుదయానికి తోడ్పడాలని తెలుసుకుంటాం. ఎంతమంచి స్థానంలో ఉన్నా కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి ఉండాల్సిందే అని తెలుపుతాడు. అలాగే చివరకు సత్యం పాత్ర ద్వారా మనకు ఎన్ని పదవులు వచ్చినా, మనం ఏ స్థాయిలో ఉన్నా మానవ విలువలను మరిచి పోకూడదు అనే సందేశాన్ని అందించాడు రచయిత.

**లచ్చువమ్మ :**

లచ్చువమ్మ రాములు భార్య భర్తలు. రాములమ్మల బిడ్డ సత్యం కొడుకు మల్లయ్య భార్య రాములమ్మ. ఈమె ఒక రకంగా అదృష్టవంతురాలు. తాను గర్భంతో ఉన్నప్పుడే బాయిలోపడి బతికి మగబిడ్డకు జన్మనిస్తుంది. లచ్చువమ్మ ఆవును చాలా గట్టిది అని అందరు సంతోషపడతారు. విషయం తెలుసుకున్న రాములమ్మ సంతోషించి తన బిడ్డ దగ్గరకు వస్తుంది. తల్లి వచ్చిన సంతోషంలో లచ్చువమ్మ తన పుట్టింటికి వెళ్ళి అక్కడే ఉంటుంది. తల్లిగారింటి దగ్గర వ్యవసాయ భూమి ఉంది కాబట్టి అక్కడికి తన భర్త మల్లయ్యను తీసుకొని వెళుతుంది. అక్కడే ఏదో ఒక పని చేసుకుంటూ జీవనం సాగిస్తారు. తన తమ్ముడు సత్యంకి అండగా ఉంటూ అతని యోగ క్షేమాలు చదువు సంధ్యలను ఎప్పటికప్పుడు తెలుసు కుంటుంది. అందరితో కలుపుగోలుతనంగా ఉంటుంది.

లచ్చువమ్మ తల్లిగారింట్లోనే ఉంటూ అక్కడికే తన భర్తను తీసుకొచ్చి దొరికిన పనికి పంపుతుంది. కొంతకాలానికి తన తల్లి రాములమ్మ లచ్చువమ్మకు పనిచేసుకోవడానికి కొంత భూమి ఇస్తానని అంటే ఎందుకు అమ్మ తమ్ముడిని విచారించందే ఈ నిర్ణయం తీసుకోకు అని చెబుతుంది. అప్పుడు తమ్ముడిని ఒప్పించి నంకే తన పేరున రాయించుకుంటుంది. తర్వాత కొన్ని రోజులకు తమ్ముడు సత్యం భూమి ఇద్దరికి కావాలని పంచాయితీ పెట్టించి పెద్దల సమక్షంలో చెరిసగభాగం తీసుకొని తమ్ముడు ఆ భూమిని అమ్ముకుంటే లచ్చుమమ్మ మాత్రం మన బతుకు మొత్తం భూమి మీదనే అని భూమిని అమ్మనివ్వదు. తర్వాత తమ్ముడు భూమి అమ్ముకొని తల్లిదండ్రులకు దూరం అయి డబ్బు అంతా నాశనం చేసుకొని తిరిగి ఇంటి ముఖం పట్టి నప్పుడు లచ్చవమ్మ తమ్ముడిని ప్రేమతో దరి చేర్చు కుంటుంది. "సాన దినాలకు ఊరిబాట పట్టిండు లచ్చ తమ్ముడు. అమ్మయ్యలు అన్ని జూసి ఇసుక్కున్నా లచ్చిమట్కు రాకరాక తమ్ముడొచ్చిండని ఉర్కుర్కిలాడి పని చేయబట్టింది. లచ్చువమ్మ పని జేస్కుంటనే మంచి చెడు ఇషారించసాగింది. తమ్మునికి కాళ్లడ్కొమని నీళ్లిచ్చి 'బాగుంటివా తమ్మి' అని అతని యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటుంది.

సత్యం అక్కయ్య లచ్చువమ్మ చదువుకోనిదే అయినా చాలా బుద్ధివంతురాలుగా ఉంటుంది. చదువు కున్నోళ్ళకంటే ఎక్కువ ఆలోచన చేసి మాట్లాడుతుంది. ఎక్కడ కూడా అసహనానికి లోనవకుండా అందరికి బుద్ధిమాటలు చెబుతుంది. చివరికి తమ్ముడు ఊరి సర్పంచ్ అయినప్పుడు ఎంతో సంతోషపడుతుంది. ఆయన గొప్పతనం ఊరి వాళ్లకు చెపుతూ ఆయన పట్ల ప్రజలకు మంచి భావన ఉండే విధంగా ప్రవర్తిస్తుంది. ఊరి పిల్లలకు సరైన విద్య అందించి, పాఠశాలలో సరైన వసతులు కల్పించాలని కోరుతుంది.

### మల్లయ్య :

మల్లయ్య లచ్చువమ్మ భర్త. ఈ నవలలో తన పాత్ర చాలా పరిమితంగా ఉంటుంది. తన అత్తగారింట్లో తలలో నాలుక లాగ మెదులుతాడు. తన కష్టం మీద తాను జీవనం కొనసాగిస్తాడు. తన భార్య లచ్చువమ్మ మగబిడ్డకు జన్మనిచ్చిన తర్వాత తనను మాంసం ఇష్టం అని "మల్లిగాడు పెండతట్ట గొడ్డలి చిప్ప దీస్కొని గొడ్డుగోసె తాన్కి పోయిండు. పోతాల్కి గొడ్డు తోలు వొల్చ సాగింగ్రు. మల్లడు ఓ పక్కన తాని తన వొంతుగ పని చేయ బట్టిండు".

"గొడ్డుకూరంతా దాని తోలు మీదనే ఇరవై ఐదు పోగులేసింగ్రు కూర బాగుంది. అని మా మాదుగులు ఈగలెక్క జమయ్యింగ్రు. ఎన్కొనికి దొర్కకుంట మీద మీదే అంరద్కుంగ్రు. వొంద రూపాలంటే లెంకే చేస్తలేరు. ఎన్కొచ్చి నోన్కి కూర దొర్కకుంట అయింది. చేతులు గుంజ్కొట వొచ్చినోల్ళు ఒక్కొక్క పోగున బాగాలుగ పంచుకుంగ్రు. మల్లిగాన్కి అనిపాలు శెల్లేంక ఓ పెండ తట్టెడు దక్కింది. తనుగింత కూర దీస్కొని ఎల్లిండు". పోగు దీస్కున్నోళ్ళు బొక్కలు బొట్ర వొండ్కొని తుంకలు మట్కు ఎండకు దోర్నాలు గట్టి ఇంటి ముంగట ఆరేస్కుంగ్రు. వొట్టి తుంకల రుషే ఏరాయేమరి మల్లిగాడు సుత వొట్టి తుంకలు లచ్చికోసం ఏండేసింండు దాన్కి వొట్టియంటే మహాఇష్టమాయే మరి". (పుట : 24) ఇలా తన భార్యకు ప్రేమతో ఇవ్వడం జరుగుతుంది.

మల్లయ్య తన కుటుంబ జీవనం కోసం తన అత్తగారింటి దగ్గరే ఉండి మామకు చేదోడువాదోడుగా ఉంటాడు. దొరికిన పనికిపోయి జీవనం సాగిస్తాడు. తన బామ్మర్ది సత్యం సర్పంచ్ అయినా కూడా తనను సహాయం అడగకుండా తనకు తాను జీవనం సాగిస్తాడు. తల్లిదండ్రులను దూరం చేసి తనకున్న భూమిని అమ్ము కుంటా అంటే తల్లిదండ్రులు అడ్డంటే వారి మీదకి కొట్టడానికి సత్యం పోతాడు. అప్పుడు మల్లయ్య మామ వైపునిలిచి వారిద్దరిని సముదాయించి గొడవ సద్దు మనిగిస్తాడు. ఇలా అత్తగారింటి కాడనే ఉండి తన ఊర్లో ఉన్న భూమి అమ్ముకొని తన అత్తగారిచ్చిన భూమికి తోడు ఇంకా కొంచెం కొనుక్కొని తన కొడుకు జానడితో హాయిగా ఉంటాడు. ఇల్లరికం అల్లుడుగా, అత్తామామ లకు నమ్మకమైన వ్యక్తిగా, కొడుకు సత్యం పట్నం పోతే

కొడుకు స్థానాన్ని భర్తీ చేసిన వ్యక్తిగా ఈ నవలలో మల్లయ్య కన్పిస్తాడు. ఈ పాత్ర ద్వారా అంటే మల్లయ్య తన సొంతంగా పనిచేస్తూ అత్తమామలను మంచిగా చూసుకుంటూ వారికి ఇష్టమైన వాడుగా ఉంటూ మరియు బావమర్ధిని సర్పంచిగా చేయడానికి కృషి చేస్తాడు.

**రాములు - రాములమ్మ :**

సత్యం తల్లి రాములమ్మ తాత భూస్వామి. తన తండ్రి చెన్నకేశవులు తన బిడ్డకు పదెకరాల భూమిని ఇస్తాడు. దాంట్లో రాములు, రాములమ్మ వ్యవసాయం చేసుకుంటారు. వీరి కూతురు లచ్చువమ్మ. లచ్చువమ్మకు కుమారుడు జన్మించాడు అని తెలవగానే చాలా సంతోషపడతారు వీరిద్దరు కూడా. రాములమ్మ కూతురు దగ్గరకు వెంటనే వెళ్లి తన కూతురును పుట్టింటికి తీసుకొని వచ్చి పదహారు రోజుల పండుగను ఊర్లో ఎవ్వరు చేయని విధంగా ఈ దంపతులు చేస్తారు. కుమారుడు సత్యాన్ని మంచిగా చదివిస్తారు. కాని సత్యమే పట్నంలోకి వెళ్ళి అప్పులపాలవుతాడు. కుమారుడు తప్పు దారిలో వెళుతున్నాడని ఎన్నో బుద్ధులు చెబుతారు.

రాములమ్మ అన్న కూతురుతో తన కొడుకు పెళ్ళి చేస్తారు. మేనరికం వదులుకోవద్దని తల్లి కుమారుణ్ణి ఎంతో ఒప్పించే ప్రయత్నం చేస్తుంది. చివరకు తన కొడుకును ఒప్పించి పెళ్ళి చేస్తుంది. తనకు ఇద్దరు సమానమే అని తనకున్న ఆస్థిని ఇద్దరికి చెరిసమానంగా పంచివ్వాలని కూతురుకు, కొడుకు సత్యంకు చెరి సమానంగా పంచిస్తాడు. చదువుకున్న కుటుంబాలలోనే కూతుళ్ళ పట్ల వివక్ష చూపిస్తున్న ఈ రోజుల్లో ఎంటువంటి అక్షరజ్ఞానం లేని ఈ దంపతులు కూతురు, కొడుకును సమానంగా చూడటం, ఆస్థిలో సగభాగం ఇవ్వడం చూస్తే వీళ్ళు ఎంత ఆదర్శ దంపతులో గమనించవచ్చు.

**నర్సిమ్మ :**

రాములమ్మ చిన్నాన్న కొడుకు నర్సింమ్మ వరుసకు అన్న అవుతాడు. తన కుటుంబ గొప్పతనం తెలుసుకొని తన కూతురు సుగుణమ్మను రాములమ్మ కొడుకు సత్యంకు ఇవ్వాలని రాములమ్మను ఎంతో బ్రతిమాలుతాడు. చివరకు సత్యంను తన కూతురును ఇచ్చి పెళ్ళి చేస్తాడు. కూతురు పెళ్ళికి అప్పులు చేసి కాలం సరిగ్గా కాక వర్షాలు పడక, పంటలు సరిగ్గా పండవకపోవడం వల్ల అప్పులపాలై చివరికి చనిపోవడం జరుగుతుంది. ఈ పాత్ర ద్వారా వ్యవసాయం చేసే రైతుకు కాలం సరియైన సమయంలో సహకరించకపోతే రైతు ఏ విధంగా బాధ పడతాడో నష్టపోతాడో తెలియజేసింది. వ్యవసాయం చేసే వాళ్ళ జీవితం నష్టం వచ్చినప్పుడు చివరకు జీవితం ఎలా అర్థాంతరంగా ముగుస్తుందో ఈ పాత్ర చెపుతుంది.

**మంగళి లింగమ్మ :**

లచ్చువమ్మ గర్భిణి స్త్రీగా ఉన్నప్పుడు బాయిలో పడుతుంది. వెంటనే మొగిలయ్య గౌడ్ బాయిలో దిగి ఆమెను కాపాడుతాడు. వెంటనే మంగళి లింగమ్మ వచ్చి తనకు కాన్పు పోస్తుంది. కుమారుడు పుట్టాడని సంతోషపడి కుమారున్ని, తల్లి లచ్చువమ్మను బతికిస్తుంది. పచ్చి బాలింతరాలు కాబట్టి ఆమె దగ్గర ఎవరు లేరు కాబట్టి తన తల్లి వచ్చేంత వరకు మంగళి లింగమ్మే దగ్గరుండి అన్ని పనులు చేస్తుంది. ఇలాంటి పాత్రల ద్వారా తెలంగాణలోని ఎస్.సి., ఎస్.టి., బి.సి, మైనార్టీలు అంటే ఈ బహుజనులు ఈ విధంగా ఒకరికి ఒకరు సహాయం చేసుకునే విధమును తెలియజేస్తుంది. మంగలి లింగమ్మ పరోపకార గుణాన్ని, త్యాగబుద్ధిని తెలియజేస్తుంది.

**ఇగురం నవల - పాత్రచిత్రణ :**

ఈ నవలా రచయిత భూతం ముత్యాలు. ఈ నవలలో ప్రధానంగా అగ్రవర్ణాలకు, దళితులకు మధ్య తేడాను చాలా స్పష్టంగా తెలియజేశాడు రచయిత. అధికార దాహంలో ఎప్పుడు అగ్రవర్ణాలవారు ఉంటారు. కాని రాజ్యాంగబద్ధంగా ఎలక్షన్లో ఈసారి ఎస్సీ రిజర్వేషన్ కింద సర్పంచ్ పదవి అనేది ఎస్సీలకు రావడం జరుగుతుంది. అలా వచ్చిన సర్పంచ్ స్థానంలో దళితుల్లో దళితులకే గొడవలు పెట్టి హాయిగా ఎంజాయ్ చేస్తారు అగ్రవర్ణాలకు సంబంధించిన వ్యక్తులు. ఇలా ఈ నవల మొత్తం కూడా కులాల పోరుతో హోరెత్తుతుంటుంది. రాకరాక వచ్చిన సర్పంచి పదవి కూడా సరిగ్గా చేయనీయకుండా రకరకాల సమస్యలతో ఊరును నాశనం చేస్తారు. కింది కులాలకు చెందిన నాగులు లాంటి వ్యక్తులు ఎంత ప్రయత్నం చేసినా అగ్రకులాలకు చెందిన వారే ఊరందరిని తన చేతిలోకి మలుచుకోవడం కన్పిస్తుంది. ముఖ్యంగా

నాగులు లాంటి అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తి అక్కడున్న దళితులందరిని ఐక్యం చేసినా వారందరిని విచ్ఛిన్నం చేయాలనే కుట్రలు చేస్తుంటారు అగ్రకుల వ్యక్తులు. ఈ క్రమంలో అగ్రకులాల పెత్తందారితనం, దళితుల సంస్కృతి, ఆచారాలు, పద్ధతులు తెలుపుతూ ఈ నవల కొనసాగుతుంది. ఇందులో ప్రధాన పాత్రలు నాగులు, వల్లి, జానయ్య, చెన్నకేశవస్వామి, ఎంకట లచ్చిమి, సిద్ధయ్య, సాయిరెడ్డి. ఈ నవలలో మనకు కనబడేది, అగ్రకుల నాయకులు ఎప్పుడు చిన్న కులాలైనటువంటి దళితులను కలిసివుండకుండా గొడవలు చేస్తూనే ఉంటారు. అంటే ఐకమత్యంగా ఉండనివ్వరు.

**నాగులు :**

ఈ నవలలో ప్రధాన పాత్ర నాగులు. ఇతను ఒక దళిత మాల కులానికి చెందిన వ్యక్తి. నిరక్షరాస్యుడు అయినప్పటికీ చాలా తెలివికలవాడు. ఊర్లో అందరితో కలుపుకొని పోయి ఆప్యాయమైన పలకరింపుతో మంచి నడవడికతో ఉంటాడు. ఇతనికి ఒక్కగానొక్క కొడుకు చిన్నప్పుడే గ్రామం నుండి పారిపోయి తిరిగి పదిహేను సంవత్సరాలకు వస్తాడు. కావున కొడుకంటే అమితమైన ప్రేమ నాగులుకు. నాగులు భార్య పేరు వల్లి. నాగులు తన కులవృత్తి బ్యాగరితనం చేస్తూ అప్పుడప్పుడు ఊర్లో పనులకు వెళ్తుంటాడు. కులవృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తాడు. చాలా సంవత్సరాల తర్వాత తిరిగి వచ్చిన తన కొడుకును ఒక ఇంటివాన్ని చెయ్యాలని కొడుకు పెండ్లిలాగ ఊర్లో ఎవ్వరు కూడా చేయకూడదని చాలా ఘనంగా పెళ్ళి చేస్తాడు.

ఒక ఊరికి సేవ చేయాలనే ఆలోచనతో ఎలక్షన్‌లో అభ్యర్థిగా నిలబడతాడు. కాని ఊర్లో దొరల, రెడ్ల రాజకీయాల వల్ల విసిగుపోతాడు. అయినా ఎన్నికల్లో ధైర్యంగా నిలబడి తన జాతిని చైతన్యపరిచే ప్రయత్నం చేస్తాడు.

"నిజమే రాజన్నది నిజమే ఏది ఉద్దెమం?
దొరలు గురివిందనీతి వల్లిస్తుంటే
ఎన్నేండ్లు బాంచెబత్కు
ఎన్నేండ్లు దొరల దోపిడి

మాలమాదిగ చిందు బ్యాగరి బత్కులు ఇగనన్న మారవా ఎన్ని దినాలు ఇట్ల ఎదగని మస్తిష్కంతో బతుకుందాం అంటాడు. వాళ్లను చైతన్యపరుస్తూ ఎన్నో విషయాలు మాట్లాడుతాడు. ఎంతోమంది ప్రజలను చైతన్యం చేస్తాడు. తక్కువ కులం పేరుతో అగ్రవర్ణ పెత్తందార్లు దళితులను మోసం చేస్తున్న తీరును పూసగుచ్చినట్లు తెలుపుతాడు. నాగులును ఒకవైపు సపోర్టు చేస్తూనే మరోవైపు కుట్ర చేసేది మాత్రం ఆ ఊరు దొరే. అగ్రవర్ణ దొరల సపోర్టు లేకుండా మనం గెలవలేము అన్న విషయం కూడా తెలుసు. కాని చివరికి ఊర్లో అగ్రవర్ణాలంటే ఒక భయం అనేది ఉండాలనే కుట్రతో నాగులుకు ఎలక్షన్లో సపోర్టు చేస్తూనే అతని మీద దాడి చేసే ప్రయత్నం చేస్తాడు. ఈ పరిణామాలు అతన్ని క్రుంగదీస్తాయి, విసిగిస్తాయి. అయినా ఆ విసుగుదల లోంచే ఒక పట్టుదల కసి పెరుగుతుంది. అక్కడున్న దళితులకు ఒక భరోసాను అందిస్తాడు. ఇప్పుడు ఎలాగైనా మనం ఎలక్షన్‌లో గెలిచాము కాబట్టి ఇప్పటి నుండి మన పనితనం చూపిద్దాం అనే భరోసాను కల్పించి అందరికి ఆదర్శంగా నిలుస్తాడు నాగులు. ఇలా నాగులు ఈ నవలలో అభ్యుదయవాదిగా అంబేడ్కర్ వాదిగా మనకు కన్పిస్తాడు. తన మంచితనం, సూటితనం తనకు గౌరవాన్ని చేకూర్చినా, తనను అగ్రకులాల వారు ఎప్పటికప్పుడు అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నా వాటిని అధిగమించే ప్రయత్నం చేస్తాడు నాగులు.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. పద్మారావు కత్తి, 2014 దళితుల సామాజిక సాంస్కృతిక చరిత్ర, లోకాయుత ప్రచురణలు, పొన్నూరు.
2. ప్రసన్నాంజనేయులు ఎం, 2007, "విశ్వనాథ నవలా శిల్పం, స్వీయ ప్రచురణలు, నెల్లూరు.
3. మల్లయ్య కాలువ, 2015, మాదిగ విజయం, సామాజిక భారత్, బి.వి.వి. ఛారిటబుల్ ట్రస్ట్, హైదరాబాద్.
4. మధుసూదనరావు త్రిపురనేని, 1997, 'సాహిత్యంలో వాస్తు శిల్పాలు', పర్‌స్పెక్టివ్ పబ్లికేషన్స్, హైదరాబాద్.

★★★

# తేనె చుక్కలు - సామాజికత

- బుక్కే ధనకా నాయక్, పరిశోధక విద్యార్థి, ఆచార్యా నాగర్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

**ఉపోద్ఘాతం :**

ఏ భాషలోనైనా సాహిత్యం బ్రతికుండడానికి కారణం కవులు,రచయితలు, వారు రాసే రచనలే. సాహిత్య ప్రక్రియల్లో అన్ని రచనలు సాహిత్యానికి విస్తృత ప్రచారాన్ని కలిగిస్తున్నాయా అంటే లేదు. కాదు. కొన్ని గొప్ప రచనలే సాహిత్యానికి జీవనాధారం. గొప్ప రచనంటే సరైన శైలి, శిల్పం చాలా అవసరం. అలాంటి కోవకు చెందినదే "తేనె చుక్కలు" (రవ్వలు) ఈ రచనకు కర్తఆచార్యనారిశెట్టి వేంకటకృష్ణా రావు. "తేనె చుక్కలు" ఒక తెల్లటి కాగితంపై చలనచిత్రాన్నే చూపిస్తుంది. ఒక్కొక్క రవ్వ పాఠకులని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది, బాధిస్తుంది. ఆలోచింప జేస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే నవరసాలను పండించగలుగుతుంది.

కొన్ని రచనల్లో మానవుడి పుట్టుక, జీవనం, మరణం ఒక కావ్యం సంపూర్ణంగా చదివితే గానిఅర్థమవదు. కానీ ఈ ఒక్కరవ్వ సమస్త జగత్తు యొక్క గూఢత్వాన్ని కళ్ళ ముందు చాపలాపరిచింది.

ఊరి మొదట బడి
ఊరి మధ్యన గుడి
ఊరి చివర స్మశానం

- మనిషి జీవితం సంపూర్ణం !

కొన్ని సామెతలు క్రియాశీలత్వాన్ని చూపిస్తాయి. ఉదాహరణకు ఇంటిని చూసి ఇల్లాలిని చూడమంటారు. ఇల్లు చక్కగా, శుభ్రంగా ఉంటే ఆ ఇంటి ఇల్లాలి పనితీరు, పరిశుభ్రత, క్రియాశీలత సంపూర్ణంగా అర్థమవుతుంది. అలాగే పై ఉదహరించిన రవ్వకి మనిషి పుట్టుకకు దైవానుగ్రహం కావాలి. మనిషికి భక్తిశ్రద్ధలు కలిగి ఉం డాలి. విద్య అనే సంపదను సంపాదించి, మరో తరానికి పంచి తన కాలాన్ని ముగించుకొని తనువు చాలించాలని అర్థం. ఇదే అర్థం. పరమార్థం. మనిషి జీవితానికి సంపూర్ణ అర్థం.

శాశ్వతమైన భూమిపై మనిషిచుట్టం మాత్రమే. ఎప్పటికీ శాశ్వతం కాదు. ఈకొద్ది కాలానికే మనిషి తాను శాశ్వతం అనుకుంటున్నాడు. ధన, మొహ, కామ క్రోధాల్లోపడి నలిగిపోతున్నాడు.

పుడితే వచ్చేది ప్రాణం
చస్తే పోయేది జీవం
ఈ రెండింటి మధ్య ఆరాటం.

-అదే జీవన్నాటకం !

లయకారుడు ఆడించే ఆటలో మానవుడు ఒక బొమ్మ మాత్రమే. జీవ మరణాల మధ్య మనిషి ఆరాట పడుతున్నాడు ధనం, మోహం, కామ, క్రోధంతో హత్యలు, మోసాలు, ద్రోహం, కుళ్ళు, కుతంత్రాలు చేస్తున్నాడు. అదే జీవనమని భ్రమిస్తున్నాడు. తన జీవనానికై మనిషి ఏదైనా చేయగలుగుతాడుఅని ఈ రవ్వ చెబుతుంది.

కప్పగంతులు
పిచ్చి చేష్టలు
చిలిపి పనులు

- బాల్యం ఓ అనుభూతి కళ !

ఏవి తిరిగివచ్చినా సమయం, వయసు తిరిగి రాదంటారు అది నిజమేనని ఈ చిన్ని రవ్వతో నిరూపిం చారు రచయిత. మనిషి ఎంత ఉన్నతుడైనతన బాల్యం గుర్తుకొస్తే పసిపిల్లవాడే. పైన ఉదహరించిన రవ్వ చూడగానే ప్రతి పాఠకుడికి తనకు తెలియకుండానే చిరునవ్వు ఉప్పొంగి వస్తుంది. బాల్యంలో ఒక మధు రానుభూతి. బాల్యంలో భాధ్యతలు మనపై ఉండదు. కప్పగంతలు, పిచ్చి చేష్టలు, చిలిపి పనులు ఎన్నో చేస్తాం. అవన్నీ గొప్ప కళలు. అది బాల్యానికే సరిపోతుంది. అవి మళ్ళీ తిరిగి రావు. వయసు పెరిగాక మళ్లీ వస్తుందంటే అది కలమాత్రమే.పెరిగే కొద్దీబాధ్యతలు మోయాలి. అది ధర్మం.

పడి పడి ఏడ్వకు
పోయినోళ్ళు తిరిగి రారు
అందరిదీ అదే దారి

- జనన మరణాలు నిత్యసత్యాలు !

ఏడుపు, బాధ మనిషిని కృంగదీస్తుంది. క్షీణింప జేస్తుంది. చివరకు ఆత్మహత్యకు పాల్పడేలా మార్గం చూపిస్తుంది. ఏడుపు, బాధ మంచివి కాదు. అవి మనిషికి శాపాలు.మన పుట్టుకకు కారకులైనా, మనకు పుట్టిన వారైనా, తోబుట్టువులైనా, బంధువులైన ఎవరు కాలం చేసినా రాబోయే రోజుల్లో వారితో పాటేమనపయనం.ఎంత దాచినాఇది ఎప్పటికీ సత్యామే. ఉన్నన్ని రోజులుసుఖంగా జీవించడమే ఉచితమంటూ రచయిత గూఢంగా తెలియ జేశారు.

ఉన్నవాళ్ళకి బొమ్మల కొలువు
లేని వాళ్ళకి బతుకులు బరువు
మధ్య వాళ్ళవి మజ్జిగ బతుకులు

- సమన్యాయం ఎక్కడా కనిపించదు !

వేదాలలో వర్ణ వ్యవస్థ ఉంది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర. ఇది అప్పటి పవిత్ర, ఇప్పటి అపవిత్ర వ్యవస్థ. కుల, మత కల్లోలంలో ప్రాణ బలులు ఎన్నో జరిగాయి. జరుగుతున్నాయి. ప్రస్తుత సమాజంలో వర్ణ వ్యవస్థకు బదులుగా ఆకలి అని మరో వ్యవస్థ ఏర్పడింది. ఉన్నవారు, లేనివారు, మధ్యతరగతి అంటూ సంబో ధిస్తూనే ఉన్నాం. ఉన్నవారు అలంకరణకి ప్రాధాన్యత నిస్తున్నారు. ఇంటిని ఒంటిని. మధ్యతరగతి వాళ్లు ఉన్న దాన్ని సర్దుకుంటూ, సర్దుకుంటున్నాం అనుకుంటూ, నటిస్తూ బతుకుతున్నారు. లేనివాడు ఈ రోజు ఎలా గడుస్తుంది అని ఆలోచిస్తున్నాడు. ఉన్నవాడు లేని వాడికి ఇవ్వడు. లేనివాడు ఎక్కువ రోజులు ఉండడు. ఇది ప్రస్తుత సమాజానికి నిలువుటద్దం. ఇక్కడ ధర్మం లేదు. సమన్యాయం లేదు అంటూ రచయితమదనపడ్డారని అర్థమవుతుంది.

స్వర్గం
నరకం
ఎక్కడుంటాయ్

- సంతానంచేతుల్లో !

ఈ పై ఉదాహరణ మనసును కబళించివేస్తోంది. స్వర్గనరకాలుధనం,సంపద, రాజ్యాధికారంలోనే ఉం టుందని, కొందరు చెబితే విన్నాం. కొన్ని పుస్తకాలలో చదివాం. అవేవీ నిజాలు కావు. స్వర్గ నరకాలు మనకు పుట్టిన బిడ్డల చేతుల్లోనే ఉంటుందని బల్లగుద్ది చెబుతోంది ఉదాహరణ. తల్లిదండ్రులకు పిల్లలు మీద ప్రేమ అపారమైనది. అమితమైనది. కానీ తల్లిదండ్రుల జీవనం స్వర్గమా, నరకమా అని నిర్ణయించేది పిల్లలు మనపై చూపించే ప్రేమలో తెలుస్తుంది. పిల్లలు తల్లి దండ్రులను ప్రేమగా చూసుకుంటే స్వర్గంగాను నిర్దాక్షిణ్యంగా వదిలేస్తే అదే నరకంగాను ఉంటుందని రచయిత ఒక్క రవ్వతో తెలిపారని అర్థమవుతోంది. అర్థమవ్వవలసిన అవసరమూ ఉంది. కొందరికి. అందులో మరీ కొందరికికడుపున పుట్టేది కొడుకే ఉండాలని ఆశ. స్వార్థం. కూతురు పుడితే ఇచ్చి పంపించాలి. శాశ్వతంగా ఇంటిని వదిలి సంపదను కూడా జత చేయాలి. కొడుకు అయితే తల్లిదండ్రులని సంపదను కూడా చూసు కుంటాడు. ఆస్తంతస్తులు వారితోనే ఉంటాయి కదా. నిజానికి అవి ఎప్పటికీ శాశ్వతం కాదు. దానికే కొడుకే కావాలంటూ మారం చేస్తున్నారు. కడుపున నలుసును నలిపేస్తున్నారు. అది ఇప్పుడు సర్వసాధారణమై పోయింది. అది

అమ్మాయి వద్దు
అబ్బాయి ముద్దు
ఎవరైతే ఏమిటి ?

- కడుపు పంటకు తేడాలెందుకు ?

అంటూ సమాజాన్ని ప్రశ్నిస్తూ, దౌర్జన్యాన్ని ఎత్తిపోస్తూ, అపోహలను కాలరాయాలంటూ సమాధానమిస్తూ, తేనె చుక్కలతో నిప్పురవ్వలు విసిరారు రచయిత.

సబలన్నావ్
శక్తన్నావ్
దేవతన్నావ్‌జి

- చెప్పు కింద చోటే వదల్లేదు !

ఈ పై ఉదాహరణ నిజంగా నిజాన్ని నిలబెడుతుంది. అబద్ధం ఎప్పటికీ అబద్ధమేనని నిరూపిస్తుంది. మనిషిచెప్పే మాటలకు, చేసే పనులకు పొంతన లేదు అంటుంటాం. అది అక్షరాల సత్యం. స్త్రీని దైవంగా భావించాలి. ఆదిపరా శక్తితో సమానం ఎప్పటికీ స్త్రీలను గౌరవించాలి, అది మన సనాత ధర్మాలు చెబుతున్నాయి అది పాటించక తప్పదు. అదే ధర్మం అంటూ సభల్లోనూ, ఇతరేతర సమావేశాల్లోనూ, స్త్రీలను ఆకాశానికి మోస్తాం. కానీ సమర్థులు, శక్తిమంతులైన మహిళల్లో ఎంతమందికి అవకాశాలు వచ్చాయి. ఎంత మంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారు అంటే లెక్క చెప్పడానికి సమాజం తడబడుతుంది. స్త్రీలు శక్తిమంతులేనని అణిచి పెట్టకుండా అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాలలోనూ రాణించాలని, రాణిస్తారని కవి ఆకాంక్ష

**ముగింపు :**

సాహిత్యం ఒక సాగరం.చాలా విశాలమైనది.ఆధునిక యుగంలో కావ్యాలు విశాలంగా ఉన్నాయి. వాటి విస్తృతం కూడా ఎక్కువే. పరిగెడుతున్న కాలాన్ని బట్టి మనిషి కూడాపొట్టకూటి కొరకు పరిగెడుతూనే ఉన్నాడు. వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు, నాటకాలు, నవలలు, కథలు, మినీ కవితలు, రవ్వలు ఇలా ప్రతి ప్రక్రియ యొక్కవిస్తీర్ణం తగ్గుతూనే వస్తుంది. కానీ వాటి పరమార్థం సంపూర్ణంగా తెలియజేసే పూర్తవుతుంది.

తేనె చుక్కలనే రవ్వల సంపుటి అతి చిన్నదైనాదాని అర్థం, పరమార్థాలు విశాలమైనది. మనిషికి పుస్తకానికి ప్రేమ తగ్గిపోతున్న ఈ ఆధునిక యుగంలో మనిషికి మనసుకి అక్షరానికి పుస్తకానికి అత్యంత ఆత్మీయతను కలిగిస్తూ మనిషికి పుస్తకానికి మధ్య ఉండే ఎడబాటును తగ్గిస్తూ మషుసుల హృదయాలను ఆలింగనం చేసు కుంటున్నాయి ఈ తేనె చుక్కలు. ఇది కేవలం మాటల్లో చెబితే అర్థమయ్యేది కాదు. రవ్వలు చదివితే తేనె చుక్కల మాధుర్యం తెలుస్తుంది. ఉన్నతమైన, ఉత్తమమైన భావాల్ని కలగజేయడంలో ఎలాంటి కొరతను కలగ జేయదు ఈ తేనె చుక్కలు. ప్రపంచం మొత్తాన్ని నాలుగు పాదాలలో చూపించగలిగే సామర్థ్యంఈ "తేనె చుక్కలు" కి బలంగా ఉంది. వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు, మహా కావ్యాల సారమంతా కాలం మనుగడను తెలియ జేశాయి. వీటికి సమంగాకాలం మనుగడను "తేనె చుక్కలు" అనే రవ్వలతో తెలియజేశారు ఆచార్య నారిశెట్టి వేంకట కృష్ణారావు. ఈ విధంగా ప్రతి రవ్వలోనూ సామాజిక, వాస్తవికతలను గుర్తించి గుర్తుంచుకోమని గుర్తు చేస్తున్నారు రచయిత.

**ఆధార గ్రంథాలు :**

1. తేనె చుక్కలు, రవ్వల సంపుటి, ఆచార్య నారిశెట్టి వేంకట కృష్ణారావు, వెన్నెల ప్రచురణలు, గుంటూరు.
2. రవ్వలలో లఘు సమాజ చిత్రణ, వ్యాసం, ఆంధ్రజ్యోతి పత్రిక, జూన్, 2022.
3. లఘురూప ప్రక్రియలు, సంతోష్‌బాబు పున్నాగు, విజయ ప్రచురణలు, హైదరాబాద్.
4. నూతన సాహిత్యం, చెంగూరు బాలాజీ, విశాలాంధ్ర పబ్లికేషన్స్, విజయవాడ.
5. సంపెంకలు, రవ్వల సంపుటి, దానూరు దాసు, లోకిలి ప్రచురణలు, విజయవాడ.
6. అత్యాధునిక ప్రక్రియ రవ్వ, వ్యాస సంకలనం, ముద్ర ప్రచురణలు, హైదరాబాద్.
7. రవ్వలు, విశ్వేశ్వరవర్మ భూపతి రాజు, విజయలక్ష్మి ప్రచురణలు, విశాఖపట్టణం.

★★★

# డా॥. రేవూరు అనంత పద్మనాభరావు రేడియో నాటకాలు - ఒక పరిశీలన

- ఎస్. శ్రీనివాసులు, పరిశోధక విద్యార్థి, తెలుగు అధ్యయన శాఖ, బెంగళూరు విశ్వవిద్యాలయం, బెంగళూరు.

## నేపథ్యం :

ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగు సాహిత్యంలోకి ప్రవేశించిన నవల, కథ, నాటకం, గేయం, జీవిత చరిత్ర, స్వీయ చరిత్ర, అనువాదం, విమర్శ మొదలైన ప్రక్రియలకు విశిష్టమైన స్థానం ఉంది. అందులో రేడియో రచనకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఎందుకంటే - రేడియో రచన అనేది కనిపించని పాఠకుల్ని లేదా శ్రోతల్ని దృష్టిలో పెట్టుకొని, సాంకేతికంగా సరిపడేలా చేసే రచన, రేడియోలో ఏదైనా ఒక కథను గానీ, నాటకాన్ని గానీ ప్రసారం చేయాలంటే రచయిత ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా గంభీరమైన పాండిత్య ప్రకర్షతో కూడిన భాషను ఉపయోగించకూడదు. భాష సరళంగాను, సులభ గ్రహ్యంగాను ఉండాలి. ప్రసార సమయంలో రచనలోని ఎత్తుగడలతో శ్రోతల్లో ఆసక్తిని రేకెత్తించాలి. చివరగా రేడియోలో ప్రసారమైన కథ లేదా నాటకాన్ని మరోసారి వినాలనే ఉత్సాహం శ్రోతలో కలిగించాలి. ఇంతటి క్లిష్టత కలిగిన రేడియో రచనలో రంగస్థలం లేకుండా, కళాకారుల నృత్యాలు లేకుండా కేవలం తన కంఠస్వరంతోనే శ్రోతలను కట్టిపడేస్తూ చక్కటి నాటకాలు రాసి ఎన్నో ప్రశంసలు, కీర్తి పురస్కారాలు అందుకున్నారు డా॥. రేవూరి అనంత పద్మనాభరావు. సుదీర్ఘకాలం పాటు రేడియోలో పనిచేసిన అనుభవంతో 'రేడియో నటకాలు - చారిత్రక పరిశీలన' పేరుతో అరుదైన పుస్తకాన్ని వెలువరించారు. ఈ పుస్తకంలో పేర్కొనబడిన నాటకాలు, ప్రసార సమయంలో రచయిత వేసుకున్న ప్రణాళికలను తెలియజేయడం ఈ వ్యాసం యొక్క ముఖ్యోద్దేశం. దానికంటే ముందు తెలుగు నాటక ఆవిర్భావం, రచయిత పరిచయం, రేడియో నాటకాల ప్రణాళికలను సంక్షిప్తంగా పరిచయం చేస్తాను.

**కీలక పదాలు :**

రేడియో రచన, ఆకాశవాణి, ప్రసార భారతి, డా॥. రేవూరి అనంత పద్మరావు రేడియో నాటకాలు - చారిత్రక పరిశీలన.

## రచయిత పరిచయం :

ఆధునిక తెలుగు సాహిత్యంలో కవిగా, రేడియో నాటకకర్తగా, నవల విమర్శకుడిగా, అష్టావధానిగా, సాహిత్యవేత్తగా, ప్రసంగకర్తగా, ప్రత్యక్ష వ్యాఖ్యాతగా పేరుగాంచిన అతికొద్ది రచయితల్లో డా॥. రేవూరి అనంత పద్మనాభరావు ఒకరు. వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా చెన్నూరులో శ్రీమతి శారదాంబ, లక్ష్మీకాంతరావు దంపతులకు 1947 జనవరి 29న జన్మించారు. ప్రాథమిక విద్యను బుచ్చిరెడ్డిపాలెంలో పూర్తిచేసుకొని, నెల్లూరులో బి.ఏ. స్పెషల్ తెలుగులో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఆ తరువాత శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం (తిరుపతి)లో ఎం.ఏ తెలుగు పూర్తిచేసి, అదే విశ్వవిద్యాలయంలో కందుకూరి రుద్రకవి పైన పరిశోధన పూర్తి చేసి 1976లో డాక్టరేట్ పట్టా పొందారు. ఉద్యోగరీత్యా రేడియో, దూరదర్శన్ మాధ్యమాలలో వివిధ హోదాల్లో మూడు దశాబ్దాలపాటు పనిచేసి, 2005లో పదవీ విరమణ పొందారు. ఇప్పటి వరకు 120కి పైగా పుస్తకాలు రచించారు. అందులో అలనాటి ఆకాశవాణి, ఆకాశవాణి పరిమళాలు, ప్రసార రథసారథులు, ఆకాశవాణి ప్రసారాలు తీరుతెన్నులు వంటి పుస్తకాలు ప్రసిద్ధికెక్కాయి.

## తెలుగు నాటక సాహిత్యం - ఆవిర్భావ వికాసం :

తెలుగు సాహిత్యంలో నాటక ప్రక్రియకు శతాబ్దాల చరిత్ర ఉంది. అది మానవులు మొదలుకొని ఈనాటి వరకు అనేక గ్రామాల్లో, పట్టణాల్లో జాతర సమయాల్లో,

పండుగ సమయాల్లో దేవాలయాల వద్ద రామాయణం, మహాభారతం, భాగవతాల్లోని అంశాలను నాటకాల రూపంలో ప్రదర్శిస్తున్నారు. నాటక ప్రక్రియ దృశ్య కావ్యానికి చెందింది. 'నాటక ప్రదర్శనలు ప్రజల భావనా శక్తికి మెరుగులు దిద్దుతాయి. అంతర్ముఖులను చేస్తాయి. భావన జగత్తులను విస్తృతం చేసి సామాజిక జీవితాన్ని దర్శింపచేస్తాయి. జీవితంలో సన్నిహిత బాంధవ్యాన్ని నెల కొల్పుతాయి. చుట్టూ ఉన్న పరిస్థితులను నూతన దృష్టితో అవలోకించేందుకు మనిషిని ప్రోత్సహిస్తాయి'. (కదంబం, 2014; పుట. 288). ఇంతటి విశిష్టత కలిగిన నాటకాన్ని సంస్కృత లాక్షణికులు - 'నాటకం, ప్రకరణం, బాణం, వ్యాయోగం, సమవాకారం, ఓమము, ఈహామృగం, అంకం, వీథి, ప్రహసనం' అనే భాగాలుగా పేర్కొన్నారు. నాటకంలో ప్రధానంగా పది విధానాలు ఉంటాయి. 1. పూర్వరంగం, 2. నాంది, 3. ప్రస్తావన, 4. అంకం, 5. అర్థోపక్షేపకాలు, 6. అర్థప్రకృతులు, 7. కార్యావస్థలు, 8. పంచసంధులు, 9. పతాక స్థానకాలు, 10. భరతవాక్యం.

**పూర్వరంగం :**

నాటకం ప్రారంభం కావడానికి ముందు ఎలాంటి విఘ్నాలు జరగకుండా ఉండడం కోసం కుశీలవులు చేసే కర్మ విశేషాన్ని పూర్వరంగం అంటారు. ఇందులో 22 అంగాలు ఉన్నాయని, వాటిలో నాంది ముఖ్యమైనదని సాహితీవేత్తలు పేర్కొన్నారు.

**నాంది :**

నాంది అంటే ఆనందింపజేయునది అని అర్థం. నటరాజు ఏ ఆధారం లేకుండా ఆకాశంలో తాండవం చేస్తున్నప్పుడు నంది తన వీపునే పరమశివుని తాండవానికి రంగస్థలంగా చేశాడని, అటువంటి నందీశ్వరుణ్ణి తలపింప చేసే రంగస్థలాన్ని ఉద్దేశించి చేసే పూజనే 'నాంది' అంటారు. నాందిలో మంగళాచరణంగా 8, 12, 18, 22 పదాల్లో ఏదో ఒక సంఖ్యకు పరిమితమై ఉన్న పద్యాన్ని చెప్పాలనే నియమం ఉంటుంది.

**ప్రస్తావన :**

నాటకంలోని సర్వకార్యాలను చక్కబెట్టే సూత్ర ధారుడు, నాందీ శ్లోకాన్ని పఠించి నిష్క్రమించిన తరువాత మరొక సూత్రధారుడు ప్రవేశించి నటితో గానీ, మారిషునితో గానీ, విదూషకునితో గానీ నాటకాన్ని ప్రస్తావిస్తాడు. ప్రస్తావనలో 1. కథోద్ఘాతం, 2. ప్రవర్తకం, 3. ప్రయోగాతిశయం, 4. ఉద్ఘాత్యం, 5. అవలగితం అనే అయిదు అంగాలుంటాయి.

**అంకము :**

కావ్యంలో పఠితల సౌలభ్యం కోసం పర్వం (భారతం), స్కంధం (భాగవతం), కాండం (రామాయణం) వంటి అంతర్గత విభాగాలతోపాటు సర్గ, ఆశ్వాసం వంటి విభాగాలు కూడా ఉంటాయి. ఈ విభజన పఠన విరామాన్ని, కథా విశ్రాంతిని కోరి చేస్తారు. ఆ విరామాన్నే నాటకంలో 'అంకము' అంటారు.

**అర్థోపక్షేపకాలు :**

నాటక కథలో ప్రదర్శన యోగ్యమైన భాగం అంకమైతే, ప్రదర్శనీయం కానివి అర్థోపక్షేపకాల ద్వారా చూప బడతాయి. నాటక ప్రదర్శన వీలుకానివి, ప్రదర్శించ కూడని వాటిని ప్రధాన కథకు అంతగా అవసరం లేని వాటిని సూచించేవి అర్థోపక్షేపకాలు. ఈ అర్థోపక్షేపకాలు మొదటి అంకం తరువాత చివరి అంకానికి ముందు వస్తాయి. 1. విష్కంభం, 2. ప్రవేశకము, 3. చూళిక, 4. అంకాస్యము, 5. అంకావతారం అనే ఐదు రకాల అర్థోపక్షేపకాలు ఉంటాయి.

**అర్థ ప్రకృతులు :**

నాటక రచనకు తీసుకున్న వస్తువు క్రమవికాస పరిణామం పొందడానికి వేసుకునే ప్రణాళికనే 'అర్థ ప్రకృతులు' అంటారు. అర్థ ప్రకృతులు 1. బీజం, 2. బిందువు, 3. పతాక, 4. ప్రకరి, 5. కార్యం అనే ఐదు రకాలుగా ఉంటాయి.

**కార్యావస్థలు :**

కథా వస్తువు ప్రయాణించే వివిధ దశలను కార్యావస్థలని అంటారు. కార్యావస్థలో కూడా 1. ఆరంభం, 2. యత్నం, 3. ప్రాప్త్యాశ, 4. నియతాప్తి, 5. ఫలభాగం అనే ఐదు భాగాలు ఉంటాయి.

**పంచ సంధులు :**

పంచ సంధుల్లో ప్రతి సంధికీ కొన్ని అంగాలుంటాయి.

వీటినే సంధ్యంగాలు అంటారు. ముఖ సంధికి ఉపక్షేపం, పరికరం వంటి 12, ప్రతిముఖ సంధికి విలాసం, పరస్పరం వంటి 13, గర్భసంధికి అభూతాహరణం, మార్గం వంటి 12, అవిమర్శ సంధికి అపవాదం, సంఫేటం వంటి 13, నిర్వహణ సంధికి సంధి, విబోధం వంటి 14 అంగాలున్నాయి. మొత్తం సంధ్యంగాలు 64. ఈ పంచ సంధులు అభిజ్ఞాన శాకుంతలం లాంటి మహానాటకాలలో ఉంటాయి.

**పతాకాస్థాకాలు :**

పంచ సంధులుగా ప్రస్తావించబడే ఇతివృత్తాన్ని అధికారికం, ప్రాసంగికం అని రెండు విభాగాలుగా పేర్కొంటారు. ప్రధాన కథ అధికారికమైతే దానికి సహకరించే ఇతర కథలు ప్రాసంగికాలవుతాయి.

**భరత కావ్యం :**

లోక కల్యాణాన్ని ఆశించి చెప్పే మాటను భరతవాక్యం అంటారు. నాయకుడు లేదా నాటకంలోని మరో ప్రధాన పాత్ర లోక శ్రేయస్సును కోరుతూ చెప్పే మాట భరత వాక్యం. మిగిలినవాళ్ళు 'తథాస్తు' అని అంటారు. సంప్రదాయ నాటకంలో ఈ లక్షణాలన్ని కనిపిస్తాయి. అయితే, ఆధునిక నాటకాలు ఈ లక్షణాల్ని పాటించకుండానే వెలువడుతున్నాయి.

## రేడియో నాటకాలు - ప్రణాళికలు :

దూరదర్శన్, టీవీ ఛానళ్లు రాకముందు ఆకాశవాణి ప్రసార మాధ్యమంగా రాజ్యమేలింది. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రసారమయ్యే నాటకాలను వినడానికి శ్రోతలు ఆసక్తిగా ఎదురుచూసేవారు. ప్రయోక్తులు కూడా ఎంతో శ్రమకూర్చి రేడియో నాటకాలను రూపొందించేవారు. ఆకాశవాణిలో పనిచేసే కార్యక్రమ నిర్వాహకులు ఎంతో నైపుణ్యంతో నాటక ప్రసారాలను ముందుకు నడిపేవారు. తెలుగు సాహిత్యంలో పేరుగాంచిన ఎందరో మహానుభావులు రేడియ నాటకాలను సుసంపన్నం చేశారు. గంట నాటకమైనా, అరగంట నాటకమైన దానికి రక్తి కట్టించడానికి ఎంతో శ్రమపడేవారు.

రేడియోలో నాటకాన్ని ప్రసారం చేయడానికి నిర్వాహకులు కొన్ని ప్రణాళికలను వేసుకుంటారు. ముందుగా స్టూడియోలు ఉన్న 'సౌండ్ ఎఫెక్ట్'ను ఎలా ఉపయోగించాలో వ్యూహం రచిస్తారు (ఇప్పుడంటే సాంకేతికంగా ట్రాకులు అందుబాటులో వచ్చాయి). తరువాత 'Nittion' మోషన్ల మీద డబ్బింగ్, ఎడిటింగ్ చేస్తారు. ఆ తరువాత ఒక మిషన్ మీద నుండి మరొక మిషన్ మీదికి కావలసి నంత నాటక భాగాన్ని ఎక్కిస్తారు. ప్రసార సమయంలో నాటకంలోని మాటలు, పాటలు సంగీతానికి అనువుగా ఉండేలా చూసుకుంటారు. భావానికి అనుగుణంగా సంగీతాన్ని ప్లే చేస్తారు. రంగస్థల నాటకంలో ఆహార్యమూ, వేషభాషలూ ఉంటాయి కానీ, రేడియో నాటకంలో పాత్రధారుల గళమే ప్రధానమైనది. రేడియో నాటకంలో 'ఎఫెక్ట్స్' (ధ్వనులు)కు ఎక్కువగా ప్రాధాన్యత ఉంటుంది. కాబట్టి రచయిత ఏ ఎఫెక్ట్ ఎక్కడ వేయాలి? ఎంత వరకు వేయాలి? అనే విషయాల్ని ముందుగానే ప్రణాళికలు వేసి సూచించాల్సి ఉంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే - వంటలు చేసే వ్యక్తి ఎంత నేర్పరిగా ఉంటాడో, ఆకాశవాణిలో నాటకాన్ని రాసే రచయిత కూడా అంత సమర్థుడిగా ఉండాలి. ఎందుకంటే - నాటక రచన, నటుల ఎంపిక, నాటు వాచకంలో, రికార్డింగ్‌లో, కెకడిటింగ్‌లో ఏ చిన్న తేడా వచ్చినా ఆ నాటక ప్రసారం భ్రష్టు పడుతుంది.

**నాటకం స్క్రిప్ట్ తయారు చేయటం :**

(వ్రాతప్రతి) ఆకాశవాణిలో పనిచేసే నాటక విభాగం ప్రయోక్త వారానికి ఒక గంట నాటకం, ఒక అరగంట నాటకం ఒక 15 నిముషాల నాటకం ప్రసారం చేసే అవకాశం ఆ కేంద్రంలో ఉందనుకుందాం. మూడు నెలలకు సరిపడా 13 గంటల నాటకాలు 13 అరగంట నాటకాలు 13 పావుగంట నాటకాలు మూడు నెలల్లో తయారు చేయాలి. దానికి గాను అతడు ఒక షెడ్యూల్ తయారు చేస్తాడు. ఈ క్రింది విధంగా వివరాలు ఉంటాయి. నాటకం పేరు, చారిత్రకమూ, పౌరాణికమూ, సాంఘికమూ అనే వివరాలు నాటకం నిడివి, నాటక రచయిత పేరు, పది వాక్యాలలో ఇతివృత్తం నాటకం

నిడివి పేర్కొంటాడు. ఆ విధంగా అన్ని వివరాలు ఆ డైరెక్టర్కు సమర్పిస్తాడు. ఆయన ఆమోదం పొందిన తర్వాత ఆయా రచయితలను సంప్రదిస్తాడు.

**నటుల ఎంపిక :**

ఆకాశవాణిలో గ్రేడ్ ఆర్టిస్టులు ఉంటారు. స్వర పరీక్ష ద్వారా వారిని ఎంపిక చేసి 'బి' గ్రేడ్, 'బి' హై గ్రేడ్ 'ఎ' గ్రేడ్, 'ఎ' టాప్ గ్రేడ్గా నిర్ణయిస్తారు. స్వర పరీక్షలో ఉత్తీర్ణులైన తర్వాత ఆయా వ్యక్తులు ఎలాంటి పాత్రలకు సరిపోతారో నిర్ధారిస్తారు. కొందరివి కంఠం సున్నితంగా ఉంటుంది. మరికొందరివి గంభీరంగా ఉంటుంది. అయితే, ఏ స్వరం ఏ నాటకానికి అవసరమవుతుందో వారిని పరిమితులను బట్టి నటులను ఎంపిక చేస్తారు. ఆ తరువాత నటుల ఇంటికి కాంట్రాక్టు పంపిస్తారు. అందులో ప్రసార తేదీ, సమయము, రిహార్సల్ తేదీలు, వారి పారితోషక వివరాలు ఉంటాయి. ఒకవేళ దూర ప్రాంతాల నుండి వచ్చే పని అయితే ఛార్జీలు, భత్యము అందులో పొందుపరుస్తారు. నటులను 'ఎ' గ్రేడ్ వారైతే సంవత్సరంలో 3, 4 సార్లు పిలుస్తారు. 'ఎ' టాప్ గ్రేడ్ ఆర్టిస్టులను సంవత్సరానికి 6 సార్లు పిలుస్తారు. 'బి' గ్రేడ్ వారిని అవసరానికి సరిపడేలా సంవత్సరానికి ఒకసారి పిలుస్తారు. ఒకప్పుడు వీరి పారితోషికం 25 రూపాయలతో మొదలై, ఈనాడు వేల రూపాయలకు చేరింది. వయస్సు పెరిగేకొద్దీ, కంఠస్వరం మారేకొద్దీ నటులను లిస్టులో నుంచి తొలగిస్తారు.

**రిహార్సల్ :**

నాటక ప్రయోక్త నాటక వ్రాతప్రతిని అందరి నటులకు జిరాక్స్ చేసి రిహార్సల్స్ సమయంలో అందిస్తారు. తన వద్ద ఒక కాపీ ఉంచుకుంటాడు. ఆకాశవాణి స్టూడియోలో విశాలమైన రిహార్సల్ రూంలో తొలి రోజు అందరిచేత స్క్రిప్ట్ చదివిస్తారు. వాచక అభినయం సూచిస్తారు. కంఠ స్వరంలో హెచ్చుతగ్గులు నవరసాల పోషణ హావభావాల ప్రకటనను ప్రయోక్త సూచిస్తాడు. ఆ రోజంతా నాటకాన్ని రిహార్సల్ చేస్తారు. మరునాడు స్టూడియోలో రికార్డింగ్ మొదలుపెట్టి, యధాతథంగా రికార్డు చేసుకుంటూ పోతారు. మధ్యలో ప్రయోక్త ''కట్'' అంటాడు. మళ్ళీ ఆ రెండు నిముషాల బిట్ను సంతృప్తికరంగా వచ్చేంత వరకు రికార్డు చేస్తూ పోతారు. ఒక గంట నాటకం రికార్డ్ చేయ డానికి 6, 7 గంటల సమయం పడుతుంది. రికార్డింగ్ పూర్తికాగానే జ్యాకి రూంలో ఆర్టిస్టులకు చెక్కులు రెడీగా ఉంటాయి. ఇంతటితో ఒక ఘట్టం పూర్తి అవుతుంది.

**ఎడిటింగ్ :**

సినిమాలలో ఎడిటింగ్ ఎంత ముఖ్యమో, రేడియో నాటకంలో కూడా ప్రయోక్త ఎడిటింగ్ అంతే ముఖ్యం. అంతేకాదు, నేపథ్య సంగీతం, ఆకాశవాణిలో ఉన్న శబ్దం భాండగారంలోంచి సందర్భోచితంగా ఆయా ధ్వనులను కలుపుతాడు. ఉదాహరణకు - రైలు ప్రయాణ శబ్దం, గుఱ్ఱపు డెక్కల శబ్దం దేవాలయాల శబ్దం, యుద్ధ బీభత్సం, తుఫాను వరదలు సృష్టిస్తాడు. ఇవన్నీ నాటకానికి పరిపుష్టిని కలిగిస్తాయి. ప్రయోక్త సామర్థ్యం మీద ఆధారపడి నాటకం రక్తి కడుతుంది. రంగస్థలం నాటకంపై ఊర్వశిని ప్రేక్షకులు చూస్తూ ఆనందిస్తారు. కానీ, రేడియోలో ఊర్వశి అందంగా ఉండనవసరం లేదు. కంఠస్వరం వినుసొంపుగా ఉంటే చాలు. కొందరి గొంగులు చిన్నపిల్లల గొంతులా ఉంటాయి. మరికొందరి గొంతులు ఆడవాళ్ళ గొంతులా ఉంటాయి. ఇంకొందరివి ఉడుత స్వరాలు. నటుల ఎంపిక సమయంలో ధ్వనులకు సంబంధించిన జాగ్రత్త లను ప్రయోక్త తీసుకొని, సమర్థవంతంగా నాటకాన్ని ప్రసారం చేయగలిగితే శ్రోత ఆనందిస్తాడు.

**బీబీసి ప్రభావం :**

భారతదేశంలో ఉన్న రేడియో ప్రసారాలకు బ్రిటన్లో ఉన్న బ్రిటీష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పోరేషన్ ఆదర్శం. భారత దేశ పరిపాలనలో బ్రిటీష్ వారి పరిపాలన సూత్రాలను ఏ విధంగానైతే మనం ఎంచుకున్నామో, అదేవిధంగా ఆకాశవాణి బీబీసి సంప్రదాయాలను అనుకరించింది. ఎందుకంటే - బీబీసి వారి నాటకాలు శ్రవణ శుభ్రంగా ఉంటాయి. అందులో సౌండ్ ఎఫెక్ట్స్, వాచక స్ఫూర్తి, నేపథ్య సంగీతము దేనికి అదే సాటి. భారతీయ ప్రయోక్తలు అదే ధోరణిని అనుకరిస్తారు. శ్రోతలు కూడా ఆ ధోరణినే ఆస్వాదిస్తారు.

**అనంత పద్మనాభరావు - రేడియో నాటకాలు - చారిత్రక పరిశీలన :**

డా॥ రేవూరి అనంత పద్మనాభరావు తెలుగు నేలకు అందించిన గ్రంథం 'రేడియో నాటకాలు చారిత్రక పరిశీలన'. ఈ గ్రంథాన్ని 2007లో ప్రచురించారు. ఈ గ్రంథంలో మొత్తం 5 అధ్యాయాలు ఉన్నాయి. ప్రథమ ప్రకరణంలో దృశ్య నాటకం, ఆంధ్ర నాటక సమాజాలు, రంగస్థలం నాటకానికి సంబంధించిన అంశాలు పేర్కొన్నారు. ద్వితీయ ప్రకరణంలో రేడియో నాటకావిర్భావం, ధ్వని సంకేతాలు, ఆదరణ - ప్రాచుర్యం, విదేశాలలో రేడియో నాటకం - అమెరికా, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా, కెనడా దేశాలు. రేడియో నాటకం తయారీ, రేడియో నాటక రచయితల జీవన రేఖలు, గత 50 సంవత్సరాల్లో వచ్చిన రేడియో నాటకాల విశ్లేషణకు సంబంధించిన విషయాలు ప్రస్తావించారు. తృతీయ ప్రకరణలో ఆకాశవాణి కేంద్రాల నాటక ప్రసారాలు, వివిధ రచయితల నాటకాలు - అమెరికా, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా, కెనడా దేశాలు, రేడియో నాటకం తయారీ, రేడియో నాటక రచయితల జీవన రేఖలు, గత 50 సంవత్సరాల్లో వచ్చిన రేడియో నాటకాల విశ్లేషణకు సంబంధించిన విషయాలు ప్రస్తావించారు. తృతీయ ప్రకరణంలో ఆకాశవాణి కేంద్రాల నాటక ప్రసారాలు, వివిధ రచయితల నాటకాలు - పి.వి. రాజమన్నార్, దేవులపల్లి, జరుక్‌శాస్త్రి, శ్రీశ్రీ, ఆరుద్ర, సి. నారాయణరెడ్డి, గొల్లపూడి, కే. చిరంజీవి, ఆకెళ్ళ, సి.ఎస్. రావులు రాసిన రేడియో నాటకాలకు సంబంధించిన అంశాలను వివరించారు. చతుర్థ ప్రకరణంలో రేడియో నటులు, ప్రయోక్తలకు సంబంధించిన జీవిత విషయాలను పేర్కొన్నారు. చివరి ప్రకరణంలో రేడియో నాటకాలకు సంబంధించి వివిధ విశ్వవిద్యాలయాలు చేసిన కృషి, శ్రోతల అభిప్రాయాలపై వచ్చిన సర్వేలను ప్రస్తావించారు.

**ముగింపు :**

'రేడియో రచన' కత్తిమీద సాము వంటిది. అందులో రేడియో నాటకం మరీ కష్టమైనది. సహజంగా ఏదైనా ఒక గ్రామంలో నాటకం ప్రదర్శించాలంటే ప్రధానంగా రంగస్థలం, పదలు సంఖ్యలో కళాకారులు, సంగీత వాయిద్యాలు, వందలకొద్దీ లైటింగ్స్ కావాలి. వీటితోపాటు పెద్ద పెద్ద శబ్దాలు చేసే సౌండ్ బాక్సులు, మైక్‌లు కావాలి. చివరగా ప్రేక్షకులను అలరించేందుకు మధ్య మధ్యలో నవ్వించే ఎత్తుగడలను ప్రదర్శిస్తుండాలి. కానీ, రేడియో నాటకంలో అటువంటి ఏమీ ఉండవు. కేవలం పాత్రధారుని గళం మాత్రమే ప్రధానంగా ఆయుధంగా ఉంటుంది. ఇటువంటి క్లిష్ట ప్రక్రియలో పలు నాటకాలు రాసిన తెలుగు కవులు, ఆకాశవాణిలోలో పనిచేసిన రచయితల జీవిత చరిత్రలను సేకరించి పద్మనాభరావు పుస్తకంగా వెలువరించారు. రేడియో నాటకాలు రాసిన కవుల గురించి పరిశోధన చేసేవారికి, తెలుసుకోవాలని ఆసక్తి ఉన్నవారికి ఈ రేడియో నాటకాలు చారిత్రక పరిశీలన గ్రంథం తప్పకుండా ఉపయోగపడుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. భవిష్యత్తులో రేడియో నాటకాలపై మరిన్ని పరిశోధనలు జరిగి, మరుగు పడిపోయిన రేడియో నాటకాలను వెలుగులోకి తీసుకు రావాల్సిన బాధ్యత అందరిపై ఉంది!.

**ఆధార గ్రంధాలు :**

1. తెలుగు సాహిత్య సమీక్ష - డా॥. జి. నాగయ్య.
2. తెలుగు నాటక వికాసము - డా॥. పోణంగి శ్రీరామ అప్పారావు.
3. తెలుగు సాహిత్య ప్రక్రియలు - రూపాలు - మూసీ సాహిత్య సంచిక.
4. తెలుగు సాహిత్య చరిత్ర - డా॥. ద్వా.నా. శాస్త్రి.
5. రేడియో నాటకాలు చారిత్రక పరిశీలన - డా॥. ఆర్. అనంద పద్మనాభరావు.

★★★

BHAVAVEENA
Vol. 22, Issue. 03, March 2025

భావవీణ

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# ద్రావిడ వాద బౌద్ధ మత దళిత ఆలోచనా కెరటం ఇయోతీథాస్

- డా॥. జి. తిరుమలవాసుదేవరావు, అధ్యాపకుడు, చరిత్ర విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నగరి, చిత్తూరు జిల్లా.

**సంక్షిప్త పరిచయం :**

దళితులు తమ జీవన పరిస్థితులను మెరుగు పరచాలని,తమపై ఉన్న నిర్బంధాలను తొలగించాలని కోరుతూ దళిత పునరజీవన ఉద్యమాలు ప్రారంభ మయ్యాయి. ఈ దళిత ఉద్యమాలకు కావలసిన సైద్ధాంతిక భూమికను కొందరు దళిత మేధావులు అభివృద్ధిపరిచారు. అటువంటి వారిలో మద్రాసు ప్రాంతానికి చెందిన ఇయోతీ థాస్ ఒకడు.

ఇతను భారత దేశ చరిత్రను పరిశీలించి ద్రావిడ వాద బౌద్ధ మతాన్ని దక్షిణ భారతదేశ దళితుల మతంగా ప్రతిపాదించి, బౌద్ధ మత పతనం అనంతరమే కుల వ్యవస్థ తన వికృత రూపాలను విస్తరిస్తూ దళితుల సామాజిక ఆర్థిక పరిస్థితులను దెబ్బతీసింది అని విశ్లేషించాడు. దక్షిణ భారత దేశంలో ద్రావిడ బౌద్ధమతాన్ని ప్రచారం చేసి దళితులు తమ సామాజిక ఆర్థిక ఉన్నతి కొరకు తమ పూర్వమతమైన బౌద్ధాన్ని తిరిగి స్వీకరించాలని ప్రచారం చేసి, తన తరువాతి తరం దళిత నాయకుడైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు, ద్రావిడ ఉద్యమనేత ఈ.వి రామస్వామి (పెరియార్)కు ఇయోతీ థాస్ తన ఆలోచనా స్రవంతితో మార్గదర్శకంగా నిలిచాడు.

**ముఖ్యాంశాలు :**

తిరుక్కురళ్, సాక్య బౌద్ధ సంఘం, ఆది ద్రావిడ, సబాల్టన్ చారిత్రక పద్ధతి ,ఒరు బైసద్ తమిళన్.

**ఉపోద్ఘాతం :**

భారతదేశ చరిత్రలో మద్యయుగాల ప్రారంభ కాలం నుండి దళిత వర్గాలపై సామాజిక వివక్షను, ఆర్థిక పీడనను అదే విధంగా ఈ అణిచివేతలకు, వివక్షలకు వ్యతిరేకంగా వివిధ రూపాలలో ప్రతిస్పందనను మనం గమనించవచ్చును. అయితే ఈ ఉద్యమాలు కొన్ని పరిమితులతొ పని చేశాయి. 1600 ప్రాంతం నుండి మన దేశంపై యూరోపియన్ వలసవాద వ్యాపార శక్తుల ప్రభావం పెరగడం ప్రారంభమైనది. దీనితో మన దేశ సామాజిక పరిస్థితులలో సమూలమైన మార్పులు వచ్చాయి.

ఈ వలస శక్తులు వారి ఆర్థికపరమైన దోపిడీ విధానాలతో పాటుగా ఆధునిక విద్య, విజ్ఞానం, శాంతిభద్రతలు, చట్టబద్ధ పాలన, న్యాయపరమైన సమానత్వ సూత్రాలు మొదలైన అభ్యుదయ భావాలను కూడా మనదేశంలో వ్యాపింప చేశారు. వీటి ఫలితంగా భారతదేశంలో పునరుజ్జీవనోద్యమాలు ప్రారంభమయ్యాయి. మన సమాజాన్ని, మతాన్ని సంస్కరించుకోవడానికి భారతీయ మేధావులు దేశంలో వివిధ సంస్థలను ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు ప్రారంభించారు. బ్రహ్మ సమాజం, ఆర్య సమాజం మొదలైన సంస్థలు తమ కార్యకలాపాలను దేశవ్యాప్తం చేశాయి. తమిళ ప్రాంతాలలో శైవ మత ఉద్యమం సామాజిక సమానత్వం దిశగా కొంత పురోగతి సాధించినా ఉద్యమ ప్రయోజనాలు దళిత సమాజానికి చేరలేదు.

**ప్రధాన విషయం :**

ఆధునిక యుగం ప్రారంభంలో జరిగిన ఈ పరిణామాలతో భారత దేశ ఆర్థిక- సామాజిక - రాజకీయ నిర్మితిలో అనేక మౌలిక మార్పులు సంభవించాయి. వీటి ఫలితంగా దేశంలోని వివిధ వర్గాలపై విభిన్న ప్రభావాలను చూపించాయి. ఈ మార్పులలో భాగంగా భారతీయ సమాజంలో అట్టడుగున ఉన్న దళిత వర్గాలలో కూడా నూతన చైతన్య వెలుగు రేఖలు ప్రసరించాయి. దీర్ఘకాల జడత్వాన్ని వదిలించుకున్న దళిత వర్గాలలో మార్పులు ప్రారంభమైనాయి. దళిత కులాల లోని ఈ చైతన్యం మద్రాసు మరియు బొంబాయి ప్రెసిడెన్సిలలొ 1800 ప్రాంతంలో స్పష్టంగా మనం గమనించవచ్చు.

భౌగోళికంగా దక్షిణ భారతదేశ మరియు శ్రీలంకలో వ్యాపించిన దళిత నరవర్గ మైన పరైయర్లు సంఘం యుగం

కాలం నాటి కుల సమూహం. వీరు కాల ప్రవాహంలో అనేక కారణాలతో తమ సాంఘిక స్థాయి దిగజార్చబడి అంటరాని వారిగా మారారు. వ్యవసాయ శ్రామిక దళిత కుల వర్గమైన పరైయర్‌లు తమకు అనుకూలంగా మారిన ఈ సామాజిక వాతావరణ మార్పులను అంది పుచ్చుకుని అద్భుతమైన వర్గం చైతన్యాన్ని కనపరిచారు. దక్షణ భారతదేశంలో దళితులు భూస్వామ్య ఆధారిత వ్యవ సాయ వ్యవస్థ పీడన నుండి తప్పించుకోవడానికి కొత్త అవకాశాలను సమర్థవంతంగా అందిపుచ్చుకున్నారు. కొత్త ప్రాంతాలకు, వృత్తులకు సామూహికంగా వలస పోవడాన్ని కుల వివక్షకు వ్యతిరేకంగా ఒక ప్రభావవంత మైన ఆయుధంగా దళితులు వాడుకున్నారు.

ఈ విధంగా వలస పోయిన దళిత వర్గాలు శ్రీలంక, మలేషియా, దక్షిణాఫ్రికా, బర్మా మొదలైన దేశాలలో పనిచేసి తాము సంపాదించిన డబ్బులతో భారతదేశంలో ఆస్తులు కొని తమ సామాజిక అంతస్తులు పెంచు కొని, స్వేచ్ఛ ఫలాలను రుచి చూశారు. బ్రిటిష్ వారి పాలనలోని కుల జనాభా లెక్కల సేకరణ, శ్రామిక సమూహాల వలసలు, కుల వ్యవస్థకు ప్రభుత్వ, న్యాయ వ్యవస్థల మద్దతు లోపించడం, పారిశ్రామికీకరణ తో పెరిగిన ఉపాధి అవకాశాలు మొదలగు అంశాలు దళిత చైతన్యాన్ని క్రియాశీలం చేశాయి.

అదేవిధంగా ప్రభుత్వంలో దిగువ శ్రేణి ఉద్యోగాలు, సైన్యంలో ఉద్యోగాలు దళితులకు ఆత్మగౌరవాన్ని, స్వతంత్రాన్ని, ఆర్థిక ఉన్నతిని అందించాయి. కోలార్ బంగారు గనులలో పనులు, ప్లాంటేషన్ లాంటి నూతన అవకాశాలు దళితులకు తమ సంప్రదాయ కుల వృత్తుల నుండి విముక్తి ప్రసాదించాయి. మద్రాసు పరిసరాల్లో బ్రిటీష్ వారు ఇంటి పనులకు, వంట పనులకు దళితు లకు ప్రాధాన్యత ఇచ్చేవారు. దళిత వర్గాలలో ఈ కుల చైతన్యం మరింతగా అభివృద్ధి చెంది తమ దళిత కుల విద్యార్థులకు విద్య అవసరాలను గుర్తించి ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేసుకున్నారు.

## దక్షిణ భారతదేశంలో దళిత కులాలలో చైతన్యం:

జీవన పరిస్థితులను మెరుగుపరుచుకోవడానికి, తమ చరిత్రను పునర్ నిర్మించుకోవడానికి, సమాజంలోని మిగిలిన వర్గాలతో పాటుగా తమకు సమాన అవకాశాలు కల్పించాలని, దీర్ఘకాలంగా తమపై ఉన్న నిర్బంధాలను తొలగించాలని కోరుతూ దళిత ఉద్యమాలు ప్రారంభ మయ్యాయి. తెలుగు ప్రాంతాలలో భాగ్యరెడ్డి వర్మ, కుసుమ ధర్మన్న, ఒరిస్సాలో భీమా భోయ్, కేరళలో నారాయణ గురు, అయ్యంకాళి, పొయిక్కయిల్ యోహన్నన్ (పొయ్కైల్ అప్పన్), మరియు మరాఠా ప్రాంతంలో జ్యోతిరావు ఫూలే, తమిళ ప్రాంతంలో రెట్టమలై శ్రీనివాసన్ మొదలైన వారు ఈ ఉద్యమాలకు నాయకత్వం వహించారు.

దళిత ఉద్యమాలకు కావలసిన సైద్ధాంతిక భూమిక ను కొందరు దళిత మేధావులు అభివృద్ధి పరుచుకున్నారు. అటువంటి వారిలో మద్రాసు ప్రాంతానికి చెందిన ఇయోతీథాస్ ఒకడు. ఇతను భారత దేశ చరిత్రను పరిశీలించి బౌద్ధమత పతనం అనంతరమే కుల వ్యవస్థ తన వికృత రూపాలను విస్తరిస్తూ దళితుల సామాజిక ఆర్థిక పరిస్థితులను దెబ్బతీసింది అని విశ్లేషించాడు. దళితులు తమ సామాజిక ఆర్థిక ఉన్నతి కొరకు తమ పూర్వ మతమైన బౌద్ధాన్ని తిరిగి స్వీకరించాలని, బౌద్ధ మతం మాత్రమే దళితులను ఈ వివక్షల నుండి విడుదల చేస్తుందని భావించి, ప్రచారం చేశాడు.

## పరైయరు కాటమరాయుడు ఇయోతీ థాస్ పండితార్ మారడం :

20 తేదీ మే నెల 1845లో చెన్నైలోని రాయపేట లో పరైయర్ల కుటుంబంలో జన్మించిన కాటమరాయుడు తాత దగ్గర నుండి ప్రాచీన తాళపత్ర గ్రంథాల పరిశీలన, ప్రాచీన తమిళ లిపులపై అవగాహన పెంచుకొని, మరొక వైపున ద్రావిడ సంప్రదాయ సిద్ధ వైద్య సంప్రదాయాన్ని అవపోసన పట్టాడు. ఇతడు సిద్ధ వైద్య సంప్రదాయం లోను, మూలిక వైద్య విధానాలలోను మంచి పేరు సంపాదించుకున్నాడు. కవిరాజు పండిత అయోధ్య దాసు వద్ద వ్యాకరణాన్ని, సాహిత్యాన్ని, బలభద్ర దేశికానంద వద్ద వేదాలు, వేదాంతం మరియు తత్వ శాస్త్రాలను అధ్యయనం చేసి ''పండితార్'' అన్న బిరుదు తో ప్రజల

చేత గౌరవించబడ్డాడు. తన గురువు మీద ప్రేమాభి మానాలతో తన పేరును ఇయోతీ థాస్‌గా మార్చు కున్నాడు.

## ప్రజా జీవితము ప్రారంభించి అద్వైత ఆనంద సభను స్థాపించడం :

ఇయోతీ థాస్‌ది విద్యావంతుల కుటుంబం. ఈయన తండ్రి కాంతప్పన్, ఫ్రాన్సిస్ వైటీ ఎల్లిస్ అనే బ్రిటీషు అధికారి దగ్గర పనిచేసేవాడు. వీరి కుటుంబం మద్రాసు సంయుక్త రాష్ట్రంలోని ఉదక మండలం (ఊటీ)లో ఉద్యోగంలో ఉండటం వలన ఇయోతీ థాస్ బాల్యం ఊటీలో గడిచింది. ఈ సమయంలోనే మతం, సమాజం, సామాజిక అసమానతలు మొదలైన అంశాలపై అవగాహన పెంచుకున్న ఇయోతీ థాస్ ప్రాథమిక భావనలను ఏర్పరచుకుని, బావి జీవిత లక్ష్యాలను రూపొందించు కున్నాడు.

1870 దశకంలో ప్రజా జీవితాన్ని ప్రారంభించాడు. శైవ మతం, అద్వైత వేదాంతంపై ఆసక్తి పెంచుకున్న ఇయోతీథాస్ అద్భుతమైన నాయకత్వ లక్షణాలను కనపరుస్తూ నీలగిరి పర్వత ప్రాంతంలోని తొడాలు మొదలగు గిరిజన తెగల ప్రజలను సమీకరించి క్రైస్తవ మత ప్రచారానికి పోటీగా ''అద్వైత ఆనంద సభ'' అనే సామాజిక సంస్కరణ సంస్థను నీలగిరిలో 1876లో ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఇయోతీ థాస్ ఆది ద్రావిడ ప్రజల అభ్యున్నతి కోసం నడుం బిగించి 1891లో 'కుల రహిత ద్రవిడ మహాసభ'ను స్థాపించారు. ఈ విషయంలో రెట్టమలై శ్రీనివాసన్ అనే మరో సంఘ సంస్కర్త ఇయోతీ థాస్ కు సహకరించారు.

## తిరుకురల్‌ను పునర్ నిర్వచించడం :

చరిత్రపై ఆసక్తి గల కొంతమంది ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు చేసిన పరిశోధనల ఫలితంగా ప్రాచీన తమిళ సాహిత్యం వెలుగులోకి వచ్చింది. తమిళ,సంస్కృత భాషలలో విశేష పాండిత్యం గల మద్రాసు ప్రెసిడెంట్సీ సివిల్ సర్వీస్ ఆంగ్ల అధికారి ఫ్రాన్సిస్ వైట్ ఎలీస్ 1825 లో మద్రాసులో తమిళ (సంఘం) అకాడమీనీ స్థాపించి, ప్రాచీన తమిళ సాహిత్యాన్ని పునరుద్ధరించడానికి విశేష కృషి చేశాడు(పోర్ట్ సెయింట్ జార్జ్ కళాశాల బోర్డ్ ఆఫ్ సూపరింటెండెంట్ సంఘం అధ్యక్షుడైన ఫ్రాన్సిస్ వైట్ ఎలీస్ బహు భాషావేత్త). భాషా శాస్త్రవేత్త రాబర్ట్ కాల్డ్‌వెల్ (1856) ద్రావిడ లేదా దక్షిణ-భారత భాషల కుటుంబానికి సంబంధించిన తులనాత్మక వ్యాకరణం అనే తన రచనలో ''ద్రావిడ భాషా కుటుంబం'' అన్న భావనను ప్రతి పాదించడానికి 40 సంవత్సరాల ముందే దక్షిణ భారత దేశ భాషల ప్రత్యేక అస్తిత్వాన్ని ఫ్రాన్సిస్ వైట్ ఎలీస్ గుర్తించాడు.

ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే జనగణన సందర్భంగా అనేక కులాలు తమను క్షత్రియులుతో గాని వైశ్యులతో గాని సమం చేయమని కోరుకోగా, ఇయోతీ థాస్ మాత్రం హిందువులుగా కాక బౌద్ధ మతస్తులుగా పరిగణించాలని మరియు దళితులు కుల వ్యవస్థ వెలుపల ఉన్నందువలన వారిని కుల రహిత సతిపేట మాత్ర ద్రావిడర్ (ఆది ద్రావిడ) అని పిలవాలని కోరు కున్నాడు. 1891లో డిసెంబర్లో నీలగిరిలో జరిగిన సదస్సులో ఇయోతీ థాస్, రెట్టమలై శ్రీనివాసన్‌లు నిర్వహించి దళితులను పూర్వ తమిళులుగా ఆది ద్రావిడుగా జనాభా లెక్కలలో నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ద్రావిడ మహా జన సంఘం అనే సంస్థను 1891 లో ఇయోతీ థాస్ స్థాపించాడు. ఈ సంస్థ ఆధ్వర్యంలో నీలగిరిలలోని ఊటీ నగరంలో 1891 డిసెంబర్ 1న సమావేశం నిర్వహించి సుదీర్ఘమైన చర్చల అనంతరం దళితుల అభ్యున్నతికి అవసరమైన పది చర్యలపై తీర్మానాలు ఆమోదింపచేశారు. దళిత విద్యార్థులకు పాఠశాలలలో ప్రవేశం ఉచిత ప్రాథమిక విద్య కల్పించా లని, సాధారణ పాఠశాలల్లో ప్రవేశానికి ఆటంకాలు ఏర్పడే సందర్భంలో దళిత విద్యార్థుల కొరకు ప్రత్యేక పాఠశాల లను, వసతి గృహాలను ఏర్పాటు చేయాలని. ప్రభుత్వం ఆధీనంలోని బంజరు భూములను దళితులకు పంచా లని దళితులకు దేవాలయ ప్రవేశం కల్పించాలని. మొదలగు 10 తీర్మానాలను ఈ సభలో ఆమోదించి, ఈ

తీర్మానాలను వివిధ ప్రజా ప్రాతినిధ్య సంస్థలకు పంపి వాటి మద్దతును కోరుకున్నాడు. మద్రాసు మహాజనసభ, అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మొదలగు ప్రజా సంఘాలకు తమ డిమాండ్లను అందజేశాడు. అయితే ప్రతి చోట ఇతనికి తిరస్కరణ ఎదురయ్యింది.. అయితే ఈ సంస్థల నుండి దళితుల తీర్మానాలకు ఎటువంటి మద్దతు లభించలేదు.

ఇయోతీ థాస్ ఆలోచనలు శ్రీనివాసన్, ఎమ్.సి రాజా లాంటి దళిత నాయకుల ఆలోచన ధోరణిని ప్రభావితం చేశాయి. చివరకు మరొక పరైయర్ నాయకుడు ఎమ్. సి రాజా మద్రాస్ కౌన్సిల్ సభ్యుడిగా తీవ్ర ప్రయత్నాలు చేసి ప్రభుత్వ రికార్డులలో పరైయర్ పదం బదులుగా ఆది ద్రావిడ పదాన్ని వాడాలని తీర్మానం ప్రవేశపెట్టి 1914 లో ఆమోదించడంతో ఇయోతీ థాస్ కోరిక నెరవేరింది.

## ద్రావిడ వాద ప్రచారోద్యమం :

మద్రాసులోని రాయిపేట వెస్లీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెవరెండ్ జాన్ రత్నం మరియు ఇయోతీ థాస్‌లు 1882లో ద్రావిడ కజగం అనే పార్టీని కూడా స్థాపించారు. వీరు 1896లో ద్రావిడ పాండియన్ అనే పత్రికను ప్రారంభించారు. ద్రావిడ వాదానికి కూడా ఇయోతీ థాస్ అద్యుడు.

ఇయోతీ థాస్ తన తమిళం పత్రికలో జాతీయ వాదాన్ని నిర్వచిస్తూ, "ఒక ప్రాంతానికి స్థానికులు ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ఆ ఫలాలను అనుభవించే వారె ఆ ప్రాంతానికి స్థానికులు అవుతారని" వివరించాడు. దాస్ ప్రకారం సమానుల మధ్య మాత్రమే జాతీయవాదం ఉంటుంది. అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో పేరులో తప్ప చేతలలో ఎక్కడా జాతీయవాదం లేదని పత్రికలో మరొక వ్యాసం రాశాడు. దక్షిణ భారతదేశ స్థానికులపై ఆర్య సంస్కృతి ఆధిపత్య ధోరణిని ఇయోతీ థాస్ తీవ్రంగా వ్యతిరేకించేవారు. తమిళ భాష మరింతగా జనాదరణ పొందడానికి మరియు సజీవ బాషగా నిలవడానికి తమిళ అక్షరాల సంఖ్యను తగ్గించాలని ప్రతిపాదించాడు. అక్షరమాలను సంస్కరించుకోకుండా ఎక్కువ అక్షరాలు గల భాషలు జనం నిరాదరణకు గురై, ప్రజాదరణకు దూరమై మృతి చెందిన భాషలుగా మారుతాయి అని వాదించాడు. ద్రావిడ సంస్కృతి పైన, తమిళ భాష పైన తన అభిమానాన్ని అనేక సందర్భాలలో వెల్లడిచేశాడు.

## ఆధ్యాత్మిక అన్వేషణ - బౌద్ధమత పునర్ ఆవిష్కారం :

ఆధ్యాత్మిక విషయాలలో ఆసక్తి పెంచుకున్న ఇయోతీ థాస్ పండితార్ వివిధ మత సిద్ధాంతాల గురించి విస్తృతంగా పరిశీలనలు చేశారు. మొదటి దశలో శైవ మత సిద్ధాంతాలను అభిమానించిన ఇతను కాల క్రమంలో వైష్ణవ సంప్రదాయాలను ఆపై క్రైస్తవ మత భావాలను విస్తృతంగా అధ్యయనం చేశాడు. నాస్తిక వాదం పై కూడా ఆసక్తి పెంచుకున్న దాస్ చివరికి ప్రజలను ఐక్యపరచడానికి మతం యొక్క ఆవశ్యకతను గుర్తించాడు. హేతుబద్ధత, సమానత్వం, కుల రాహిత్య భావన మొదలైన బౌద్ధమత ఆదర్శాలు ఇతడిని బౌద్ధ మత అభిమానిగా చేశాయి. బౌద్ధ మత సూత్రాలు ఇతడిని అమితంగా ఆకర్షించాయి. మద్రాసు సమీపంలోని అడయారు వద్ద గల దివ్యజ్ఞాన సమాజంతో అనుబంధం మరియు థియోసాఫికల్ సొసైటీకి నాయకుడు హెన్రీ స్టీల్ ఓల్కాట్ గారితో ఇయోతీ థాస్‌కు గల పరిచయం ఇతడిని శ్రీలంకకు బౌద్ధమత పరిశీలనకు వెళ్లేటట్లు చేశాయి.

1898లో తాను ఎంతో గౌరవించి, అభిమానించే బౌద్ధ మతాభిమాని, పంచముల కొరకు ఏర్పడిన స్కూల్ కు హెడ్మాస్టర్ కృష్ణస్వామి గారితో కలిసి ఇయోతీ థాస్ లంకను దర్శించారు. దివ్యజ్ఞాన సమాజం మద్రాసు శాఖ పత్రికలో తెలిపిన సమాచారం మేరకు 1898 లో దివ్యజ్ఞాన సమాజం సౌజన్యంతో మద్రాసు పంచముల సంస్థ తరుపున ఇద్దరు వ్యక్తులు శ్రీలంకకు పంపబడ్డారని వారు అక్కడ బౌద్ధ సన్యాసి సుమంగళ గారి చేత బౌద్ధ మతంలోకి మార్చబడ్డారని కర్నూల్ ఆల్కాట్ చేత తెలపబడింది. శ్రీలంకలో బౌద్ధ బిక్షువు సుమంగల నాయక నుండి బౌద్ధ మత దీక్షను పొంది, భారతదేశానికి తిరిగి వచ్చిన ఇయోతీ థాస్ 1898లో మద్రాసులోని రాయపేటలో"ది శాక్య బౌద్ధ

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

సంఘం'' (చక్కయ్య పుట్ట చంకమ్) అనే సంస్థను ప్రారంభించాడు. ఈ సంస్థ తరపున ఒరు పైసా తమిళం అనె పత్రికను 190లో ప్రారంభించాడు.

ఇతను బౌద్ధ మతాన్ని దళిత ప్రజల విముక్తి మార్గంగా భావించాడు. దళితులు కుల వివక్ష నుండి తప్పించుకోవడానికి బౌద్ధమతం స్వీకరించాలని ఇయోతీథాస్ దళితులకు బోధించేవారు. సాహిత్యం మరియు జానపద సంప్రదాయాల సహాయంతో ప్రత్యామ్నాయ చరిత్రను సృష్టించడానికి దాస్ ప్రయత్నించాడు. ప్రస్తుతం అంటరాని వాళ్ళుగా పరిగణించబడుతుంటే వాళ్ళు ఒకప్పటి బౌద్ధులని, బ్రాహ్మణ మత విధానాలను వ్యతిరేకించడంతో వారు అంటరానివారిగా అవమానించబడి, అణగదొక్కపడ్డారని చారిత్రక అంశాల ఆధారాలతో ఇయోతీ థాస్ పండితార్ నిరూపించాడు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం లాంటి ఆధునిక భావనల పునాదులపై బౌద్ధమతాన్ని ఇతను పునర్ నిర్వచించి, బౌద్ధ మతాన్ని ఆధునిక బౌద్ధ మతంగా రూపొందించాడు.

దక్షిణ భారతదేశంలో ఆర్యులు సంస్కృతి వ్యాపించక ముందు ఈ ప్రాంతంలో కుడిచేతి (వలంగై) కులాలు (వ్యవసాయదారులు), ఎడమ చేతి ( ఇడంగై) కులాలు - చేతివృత్తుల వారు అనే విభజన మాత్రమే ఉండేదని, పరైయర్లు (వలంగై) కుడి చేతి కుల వారు, బౌద్ధ మత అభిమానులు అయిన పరైయర్లు అంటరాని వాళ్ళుగా మార్చబడ్డారని ఇయోతీ థాస్ వాదించాడు. కుల రహిత ద్రావిడ సమాజంను బౌద్ధ, జైన మతాలు తమ నైతికత, సత్యాన్వేషణ సూత్రాలతో సుసంపన్నం చేశాయి అని ఇయోతీ థాస్ వివరించాడు. దళితులు తిరిగి తమ సొంత మతమైన బౌద్ధమతానికి తిరిగి రావాలని పిలుపు ఇచ్చాడు. ఈ సంఘం శాఖలు వేలూరు, ఛాంపియన్ రీప్స్, మారి కుప్పం మరియు కోలార్ గోల్డ్ ఫీల్స్ మొదలైన ప్రాంతాలలో స్థాపించబడ్డాయి. ఈ ప్రాంతాలలోని గని కూలి పని వాళ్లు ప్రధానంగా దళిత వర్గాల వాళ్ళు కావడంతో ప్రాంతాలలో సాక్య బౌద్ధ సంఘం భావజాలం వ్యాపించింది. ఈ బౌద్ధమత పునరుజ్జీవనోద్యమంలో ఇయోతీ థాస్‌తో పాటు శ్రీలంకకు చెందిన అనకారిక ధర్మపాల (భారతదేశంలో మహాబోధి ఉద్యమాన్ని ప్రారంభించి బౌద్ధ మతాన్ని విస్తృతంగా ప్రచారం చేశాడు) సింగారవేల్ (దక్షిణ భారతదేశానికి చెందిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడు) ప్రొఫెసర్ లక్ష్మీ నరసు (క్రిష్టియన్ కళాశాల ప్రొఫెసర్) మొదలగు గొప్ప నాయకులు సంయుక్తంగా బౌద్ధమతాన్ని ప్రచారం చేశారు.

ఇయోతీ థాస్ అనుచరుడు, మహాబోధి సొసైటీలో చురుకైన సభ్యుడు అయిన ప్రొఫెసర్ పి. లక్ష్మి నర్సు మద్రాసు బౌద్ధ సంఘాన్ని స్థాపించాడు. ప్రొఫెసర్ నరసు (పోకల లక్ష్మీ నరసింహ నాయుడు)1907లో 'ది ఎసెన్స్ ఆఫ్ బౌద్ధం' అనే పుస్తకాలను రాశారు. ఇతని బౌద్ధ మత పరిశోధన రచనలు బాబా సాహెబ్ అంబేద్కర్ నవ బౌద్ధాన్ని స్థాపనకు ప్రేరణగా నిలిచాయి.

## ద్రావిడ సంస్కృతిలో బౌద్ధ, జైన వారసత్వాన్ని ఆవిష్కరించడం :

"గతమే మన భవిష్యత్తుకు ఆధారం'' అన్న సూత్రాన్ని పాటిస్తూ ఇయోతీ థాస్ బౌద్ధమత దృక్కోణంలో భారతీయ చరిత్రను పునర్ రచించడానికి ప్రయత్నించాడు. తమిళంతో బౌద్ధ మతాన్ని, దళితులను అనుసంధానం చేస్తూ ఇయోతీ థాస్ బౌద్ధ సిద్ధాంతాలను తమిళ సాహిత్య సంప్రదాయంలో పునఃసృష్టించాడు.

బుద్ధుని జీవిత చరిత్ర, పాళీ భాష, అశ్వ గోషుడు, బౌద్ధ చరిత్ర, వేదాలు మరియు ఉపనిషత్తులను బాగా అధ్యయనం చేసిన ఇతను, వాటన్నింటినీ పక్కనబెట్టి, బుద్ధుని బౌద్ధ మత నైతికతను వివరించడానికి తమిళ సాహిత్య ఆధారాలను ఉపయోగించి వాటిని పునర్నిర్మించాడు. ఆరమణి దీపం, ఆరమణి సారం, గౌత్రికురుళ్, త్రివాసకం, త్రికటుగం, మణిమేకలై, జీవక చింతామణి, శిలపాధికారం, బంగపతి, కుండలకేసి, సూదామణి... వంటి అనేక తమిళ సాహిత్యా ఆధారాలను ఇందు కొరకు ఉపయోగించాడు. ఈ విధంగా పునర్ నిర్మించబడిన బౌద్ధమతం 'తమిళ బౌద్ధమతం'. సాంప్రదాయ బౌద్ధ సిద్ధాంతాలతో హేతువాదం, నాస్తికత్వం, కుల వ్యతిరేకత, సామాజిక న్యాయం మొదలైన ఆధునిక ఆలోచనలతో

ను బౌద్ధాన్ని కలపడం ద్వారా తమిళ బౌద్ధమతం తమిళ స్వభావంతో పునర్నిర్వచించబడింది.

తమిళ భాష సాహిత్యాలకు బౌద్ధ, జైన మతాలతో ఉన్న సాన్నిహిత్యాన్ని వివరిస్తూ శిలపాధికారం, మణి మేఖలై, బంగపతి, కుండలకేసి, జీవక చింతామణి అనే ఐదు పురాణాలను రచించి తమిళ భాష మూర్తిని సుందరంగా అలంకరించడంలో బౌద్ధ జైన మతాలది కీలక పాత్ర అని వివరించాడు. మణిమేకళై మరియు కుండలకేసి కావ్యాలను బౌద్ధ మతస్తులు రాయగా, శిలపాధికారం, బంగపతి మరియు జీవక చింతామణి అనే మూడు జైనులు రచించారు. ఇయోతీ థాస్ తిరుక్కురళ్‌ను త్రి వాసకంగా పిలిచాడు. తిరుకురల్ అనే వచనాన్ని మొదట తిరి-కురల్ (తిరి అంటే మూడు) అని పిలిచేవారని ఆయన వాదించారు. ఇది ద్రావిడ భాషలో మొదటి బౌద్ధ గ్రంథం అని, బుద్ధుని బోధనల పిటకాలు అందువల్ల దీనిని తిరుకురల్ (పవిత్రమైన) అని పిలుస్తారు అని దాస్ వివరించాడు. బౌద్ధం, జైన మతాల మధ్య పోలికలను ఇయోతీ థాస్ వివరిస్తూ, ఈ రెండు మతాలు ప్రజలు మాట్లాడు బాషలలోనే తమ మత సూత్రాలను ప్రచారం చేశాయి. బౌద్ధ గ్రంథం "కాల్వ వగ్గ "లొ బుద్ధుడు తన సహచరులకు తమ మత సూత్రాలను ప్రజల మాతృ భాషలోనే బోధించాలని సూచించాడు. జైనుల "సిద్ధ సేన దివాకర చరిత్ర"లో కూడా ఇదే భావనలు చెప్పారు.

ఈ రెండు మతాల మేధావులు తమిళ భాషలో తమ మత గ్రంథాలను రాయడం ద్వారా తమిళ భాషకు ఎంతో అభివృద్ధి చెందిందని, "పల్లికూడం" అనే విద్యాసంస్థల ద్వారా ద్రావిడ ప్రాంతాల్లో సామాన్యులలో విద్యావ్యాప్తికి జైనులు కృషి చేశారని ఇయోతీ థాస్ వాదించాడు. అదేవిధంగా స్థానిక దక్షిణ భారతదేశ వైద్య సంప్రదాయా లతో బౌద్ధ జైన మతాల అనుబంధం విడదీయరానిది అని వివరించాడు. ఇయోతీ థాస్ అభిప్రాయం ప్రకారం బౌద్ధ జైన మతాలలోని సౌలభ్యం ఏమిటంటే ద్రావిడ ప్రజలు తమ మత విశ్వాసాలను పాత మత ఆచారాలను, సంస్కృతిని వదులుకోకుండానే బౌద్ధ జైన మతాల తత్వ శాస్త్రాన్ని, సంప్రదాయాలతో తమ జీవితాలను సుసంపన్నం చేసుకున్నారు అని భావించాడు.

## పత్రికా నిర్వహణ :

తమ ఉద్యమాలను జన బహుళయంలోకి తీసుకు వెళ్లడానికి పత్రికలను బలమైన ఆయుధంగా ఆ కాలం నాటి నాయకులు గుర్తించారు. మద్రాసు సమీప జిల్లా లలో బలంగా ఉన్న పరైయర్‌లు 19వ శతాబ్దం మధ్య భాగంలో తమదైన స్వతంత్ర శైలిలో పత్రికా రంగంలో ప్రభావాలను చూపగలిగారు. పండిత తిరు వెంకటస్వామి దళితుల తొలి పత్రిక సూర్యోదయంను 1869లో మద్రాస్‌లో ప్రారంభించారు.

ఈ ఒరవడినే కొనసాగిస్తూ ఇయోతీ థాస్ బౌద్ధ మత ప్రచారానికి బలమైన సాధనంగా ప్రజలను జాగృతి పరచడానికి పత్రికలను బలమైన సాధనంగా గుర్తించి, ప్రజలను చైతన్యవంతులకు చేయటానికి సామాన్యులకు అందుబాటు ధరలొ ఒరు బైసద్(పైసా) తమిళన్ తమిళం పత్రికను ప్రారంభించి విజయవంతంగా నిర్వహించాడు. పత్రికా రంగంలో నూతన వరవడికి శ్రీకారం చుట్టాడు.ఇది 1907 జూన్ 19 నుండి ప్రతి బుధవారం మద్రాసులోని రాయపేటై నుండి "ఒరు బైసద్ తమిళన్" పేరుతో నాలుగు పేజీలతో ప్రచురించబడేది. ప్రజల అభ్యర్థన మేరకు, ఒక సంవత్సరం తరువాత, ఆగస్టు 26, 1908 నుండి ఒరు బైసద్ తొలగించబడి, ఈ పత్రిక పేరు తమిళన్‌గా మార్చబడి కొనసాగింది.

ఒరు బైసద్ తమిళన్ మ్యాగజైన్ ముఖచిత్రంపై పత్రిక పేరు 'ఒరు బైసద్ తమిళన్'తో పాటుగా బౌద్ధ మతాన్ని గుర్తు చేస్తూ తొమ్మిది తామర రేకుల చిహ్నం, ఎడమ వైపున రేకుపై 'జయదు', కుడి వైపు రేకుపై 'మంగళం', మధ్యలో రేకుపై 'నన్మెయిక్ కాపాడిది', అని రాసి ఉండేది.

ఇయోతీ థాస్ తన తమిళన్ పత్రికలలో దక్షిణాదిపై ఉత్తర భారత దేశ సాంస్కృతిక ఆధిపత్యాన్ని, మూఢ నమ్మకాలు, అంటరానితనం మొదలైన దురాచారాలను విమర్శిస్తూ, వేద ఇతిహాసాలను వివరిస్తూ వ్యాసాలను ప్రచురించాడు . 'యథార్థ బ్రాహ్మణ వేదాంత వివరాలు', 'శ్రీ మురుగ దేవుడి చరిత్ర', 'విభూతి పరిశోధన' వంటి పుస్తకాలలో ప్రజలను జాగృతి పరిచి, మూఢ నమ్మకాల

వ్యతిరేకత, కులం నిర్మూలన, ప్రాతినిధ్య రాజకీయాలు, అణగారిన వర్గాల విముక్తి, స్త్రీవాదం, తమిళ భాషా అవగాహన, హేతుబద్ధత, ఆత్మగౌరవం, కుల నిర్మూలన, హిందీ భాషా వ్యతిరేకత, సామాజిక న్యాయం, సామాజిక విలువలు, అంటరానితనం వంటి ఆలోచనలను వంటి అంశాలపై తన ఆలోచనలను వివరంగా రచనల రూపంలో రచించి సమాజాన్ని ప్రభావితం చేశారు.

ఇయోతీ థాస్ మరణానంతరం ఈ తమిళన్ పత్రికను విల్సన్ పట్టాభిరామన్ కొంతకాలం నడిపాడు. ఆపై కోలార్ బంగారు గనుల ప్రాంతంలో అప్పాద్రై ఈ పత్రికను కొంతకాలం ప్రచురించాడు. తమిళ్ మ్యాగజైన్ చందా దారులు కర్ణాటక, కోలార్ గోల్డ్ ఫీల్డ్, కొడగు, బర్మా, దక్షిణాఫ్రికా, సింగపూర్ మొదలైన ప్రాంతాలకు వ్యాపించి ఉండేవాళ్ళు.

## ఇయోతీ థాస్ సబాల్టన్ చారిత్రక రచనల విశ్లేషణలు :

హిందూయిజం, బౌద్ధమతం, జైనమతం, ఇస్లాం మరియు క్రైస్తవ మతం యొక్క తాత్విక ఆలోచనల తో మంచి అవగాహన మరియు ఇంగ్లీష్ మరియు తమిళం సంస్కృతం, పాళీ భాషలతో ఇయోతీ థాస్‌కు మంచి పరిచయం ఉంది.

దక్షిణ భారతదేశంలో వివిధ హిందూ పండుగలు ఉత్సవాల నిర్వహణలో దళితుల పాత్రను వివరిస్తూ, తొలి పూజలు నిర్వహించడం, ఊరేగింపులలో ముందు వరసలో పాల్గొనడం, స్థానిక దేవుళ్ళ రూపాంతికరణను దళితుల ప్రాచీనతకు, ఒకప్పటి ఉన్నత స్థాయికి చారిత్రక గుర్తులుగా విశ్లేషించారు. హిందూ మతంలోని వివిధ అంశాలపై దళితుల జానపద ప్రత్యామ్నాయ సాహిత్యాన్ని క్రోడీకరించి చారిత్రక విశ్లేషణలతో సబాల్టన్ చారిత్రక పద్ధతిని అనుసరిస్తూ ప్రామాణిక రచనలు చేశాడు.

పురాణ, ఇతిహాసాలను, చారిత్రక సంఘటనలను పీడిత జనాల కోణం నుంచి చూస్తూ ప్రత్యామ్నాయ చరిత్ర రచనా పద్ధతికి భారతదేశంలో ఇయోతీ థాస్ ప్రాచుర్యం కల్పించాడు. అంబికయ్యమ్మన్ అను గ్రహించిన త్రివాసకం, హరిచంద్ర అబద్ధం చెప్పాడు, ఇంద్ర జాతి చరిత్ర, శాక్య మహర్షి చరిత్ర, తిరువల్లువర్ చరిత్ర, నందన్ చరిత్ర, మురుగ భగవానుని చరిత్ర, నిజమైన బ్రాహ్మణ వేదాంత వివరణ, ప్రాచీన తమిళ భాష, బుద్ధుని ఆదివేదం మొదలగు రచనలను సబాల్టన్ ధోరణిలో సామాన్య ప్రజలను కూడా ఆకట్టుకునే విధంగా రచించాడు. గొప్ప ఆలోచన పరుడైన ఇయోతీ థాస్ తన ఆలోచనలకు అక్షర రూపం ఇచ్చి పురాణాలు మరియు జానపద సంప్రదాయాలు ఆధారంగా చరిత్రను పునర్ లిఖించడానికి యత్నించాడు. రచయితగా రచనా ప్రక్రియను ఒక మహా యజ్ఞంగా భావించి 325 రాజకీయ వ్యాసాలను, 55 సాహిత్య వ్యాసాలను, 51 సామాజిక వ్యాసాలను మరియు 109 మతపరమైన వ్యాసాలను తమిళన్ పత్రికలో ప్రచురింపచేశాడు.

## రాజకీయ నాయకుడిగా ఇయోతీ థాస్ :

రాజకీయాలలో ఇయోతీ థాస్ మితవాద ధోరణిని కరపరిచారు. ఇతని అభిప్రాయం ప్రకారం క్రింది కులాల సంక్షేమానికి, అభివృద్ధికి మరికొంత కాలం భారతదేశంలో బ్రిటిష్ వారి పాలన అవసరం. ఇయోతీ థాస్ అనేక సందర్భాలలో బ్రిటిష్ పాలనకు అనుకూల ధోరణి వ్యక్త పరిచాడు. తమ దళిత సోదరులకు స్మశానానికి కూడా భూమి ఇవ్వని భారతీయులు బ్రిటిష్ వాళ్లు తమకు స్వరాజ్యం ఇవ్వాలని ఆశించడం అత్యాశ మాత్రమే అని పేర్కొన్నాడు. అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీని ధనికుల ప్రయోజనాలను కాపాడుటకు ఉన్న పార్టీగా అభివర్ణించాడు.

కాంగ్రెస్ పార్టీలో బెంగాల్ ప్రాంత బ్రాహ్మణులు, మరాఠా ప్రాంత బ్రాహ్మణులు ఆధిపత్యం వహిస్తున్నారని దీనివలన క్రింది కులాల వారికే కాక దక్షిణ భారతదేశ ప్రాంత వాసులకు ప్రాతినిధ్య అవకాశాలు తగ్గిపోతాయని వాదించాడు. భారత జాతీయతకు నిజమైన ప్రమాదం కులం, మతం నుండి వస్తుంది కానీ విమర్శల నుండి కాదని ప్రకటించాడు. భారత జాతీయ కాంగ్రెస్ ఆరు కోట్ల మంది భారతీయ దళితుల సమస్యల గురించి ఆలోచించకుండా దక్షిణ ఆఫ్రికాలోని వర్ణ వివక్ష గురించి మాట్లాడడం వృధా అన్నాడు.

## ముందు తరాలకు వెలుగు చుక్క :

అయోధ్యదాస పండిట్ సాధించిన గొప్ప విజయం ఏమిటంటే, సమాజంలోని క్రింది వర్గాలు తమ అస్తిత్వాన్ని గుర్తించి,చరిత్రను అధ్యయనం చేసే చైతన్యం ఇయోతీ థాస్ తెచ్చాడు. ఉద్దండులైన మేధావులను కూడా తన ఆలోచనల శక్తితో ప్రభావితం చేశాడు. ద్రావిడ ఉద్యమ నేత ఇ.వి రామస్వామి (పెరియార్) స్వయంగా తన సంఘ సంస్కరణ ఆలోచనలకు మరియు హేతుబద్ధమైన ఆత్మగౌరవ ప్రచారానికి పండితమణి ఇయోతీ థాస్ మరియు తంగవ్యాల్ అప్పతురై మూలకారణం అని పేర్కొన్నాడు. ఇయోతీ థాస్ బౌద్ధ మతాన్ని ఒక దళిత ప్రజల విముక్తి మార్గంగా భావించాడు. ఈ మార్గంలోనే పయనించిన బాబా సాహెబ్ అంబేద్కర్ దీనిని నవయాన బౌద్ధంగా తీర్చిదిద్దాడు. ఇయోతీ థాస్ బుద్ధ భగవానుడిపై 'లైట్ ఆఫ్ నైట్ అండ్ డే' అనే పేరు గల చిన్న పుస్తకాన్ని రాశాడు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఇయోతీ థాస్ దళిత వర్గాలలో తీసుకువచ్చిన సామాజిక చైతన్యాన్ని గుర్తు చేసుకుంటూ ఇయోతీ థాస్‌ను "రాత్రి- పగలు ల వెలుగు" అన్న మరొక బిరుదుతో ప్రస్తుతించాడు.

అణిచివేయబడిన జన సమూహాల కొరకు నిరంతర పోరాటం జరిపిన ఇయోతీ థాస్ తన సైద్ధాంతిక వాదన లతో సామాజిక మార్పును కాంక్షించాడు. తన నిరంతర కృషితో పీడితజనులలో చైతన్య జ్వాలలు వెలిగించాడు. ఇయోతీ థాస్ బహుముఖ ప్రజ్ఞాశాలి, సబాల్టన్ చరిత్ర కారుడు, పత్రికా నిర్వాహకుడు, రచయిత, సంఘసంస్కర్త, రాజకీయ సంస్థల నిర్మాత, తమిళ భాషా పరిశోధకుడు, తాత్వికుడు, మానవత్వవాది. సామాజిక వివక్షపై అలుపెరగని పోరాటయోధుడు మరియు ద్రావిడ బౌద్ధ మత దళిత ప్రవక్త. ఇయోతీ థాస్ 69 సంవత్సరాల వయస్సులో 5 మే 1914న మరణించాడు.

## ముగింపు :

ఒక ప్రాంతం యొక్క సామాజిక నిర్మితిని, వివిధ ప్రభావ శక్తుల చలనాలను గుర్తించడానికి ఆ ప్రాంతంలో ముందు రోజులలో జరిగిన సామాజిక ఉద్యమాలను, ప్రభావాలను గమనించవలసి ఉంటుంది. దక్షిణ భారత దేశంలో చైతన్యవంతంగా ఉన్న ద్రావిడ వాదం, ఆత్మ గౌరవ ఉద్యమం, ద్రావిడ బౌద్ధ మత దళితవాదం మొదలైన భావనలకు కారణమైన చైతన్యాన్ని పరిశీలించ వలసి ఉంటుంది. చరిత్రలో విస్మరణకు గురైన తెగలు తమ అస్తిత్వాన్ని వివిధ రూపాలలో వ్యక్తం చేస్తుంటాయి. ఈ ప్రతిస్పందన పరిశీలనే సబాల్టన్ చారిత్రక విశ్లేషణగా పిలుస్తారు. ఈ వ్యాసంలో 20వ శతాబ్దపు తొలి రోజులలో దక్షిణ భారతదేశ దళిత వర్గాలలోని ఆలోచనా భావ జాలాలను పరిశీలించడం జరిగింది. సమగ్రమైన విశ్లేషణలు జరిపినప్పుడు మాత్రమే వాస్తవ విషయాలపై అవగాహన వస్తుంది. ఈ వ్యాసంలో అకాల పరిస్థితులను ప్రభావితం చేసిన ఇయోతీ థాస్ ఆలోచనలను, సామాజిక కృషిని రేఖామాత్రంగా పరిశీలించడం జరిగింది. భారత దేశంలో ప్రస్తుతం ఎదురవుతున్న వివిధ సమస్యల పరిష్కారం కొరకు మన దేశ సామాజిక నిర్మితిపై విస్తృత మైన సామాజిక అవగాహన అవసరం. భారతదేశంలో ఆధునిక యుగం ప్రారంభం కాలం నాటి సామాజిక ఆర్థిక మత పరిస్థితుల గురించి మరింతగా విశ్లేషణలు జరపవలసిన అవసరం ఉంది.

## ఆధార గ్రంథాలు :

1. హార్ట్, జార్జ్ ఎల్.బీ హీఫెట్జ్, హాంక్ (2001), ది ఫోర్ హండ్రెడ్ సాంగ్స్ ఆఫ్ వార్ అండ్ విజ్డమ్: యాన్ ఆంథాలజీ ఆఫ్ పొయెమ్స్ ఫ్రమ్ క్లాసికల్ తమిళం, ది పురాణనూరు, న్యూయార్క్: కొలంబియా యూనివర్సిటీ ప్రెస్.పేజి. 191.
2. గోఫ్, కాథ్లీన్ (1981). ఆగ్నేయ భారతదేశంలో గ్రామీణ సమాజం . కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్.పేజి. 32.
3. అలోసియస్, జి (2006): నేషనలిజం వితౌట్ ఏ నేషన్ భారతదేశంలో, ఢిల్లీ: ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్.పేజి.58.

4. బసు, ఆర్ (2011): నందనార్ పిల్లలు: ది పరైయర్స్' ట్రస్ట్ విత్, తమిళనాడు 1850-1956,సేజ్,కొత్తఢిల్లీ. పేజి.111.
5. తమిజాన్ వార పత్రిక, 14 అక్టోబర్, 1908, 14, సెప్టెంబర్1910,30,అక్టోబర్, 1912.
6. శ్రీకుమార్, ఏస్., (2014), కోలార్ గోల్డ్ ఫీల్డ్: అన్ఫోల్డింగ్ ది అన్టోల్డ్, పార్ట్రిడ్జ్ పబ్లిషింగ్ ఇండియా.పి. 357.
7. థియోసాఫిస్ట్ జర్నల్, ఏప్రిల్-జూన్ 1914, పేజి 315.
8. లక్ష్మీ నరసు, పి,.(1988) కుల అధ్యయనం, ఏషియన్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్, ఢిల్లీ.
9. డికెన్స్ లియోనార్డ్ ,యాం., వన్ స్టెప్ ఇన్సైడ్ "తమిలియన్": ఆన్ ది యాంటి-క్యాస్ట్ రైటింగ్ ఆఫ్ లాంగ్వేజ్, సోషల్ సైంటిస్ట్, వాల్యూం. 45, నం. 1/2 (జనవరి-ఫిబ్రవరి 2017), పేజీలు 19-32.
10. ఆర్.కుమార్., తమిళనాడులో పండిట్ ఇయోదీ,రివ్యూ ఆఫ్ రీసెర్చ్, వాల్యూం.1, ఇష్యూ.4,జనవరి, పేజీలు. 1-4.
11. కల్నల్ ఓల్కాట్, ఓల్డ్ డేస్ బౌద్ధ పత్రాలు, (1896-1898), వాల్యూం.6, మద్రాస్, పేజీలు.346.
12. తమిజాన్., 07 జనవరి 1914,పేజీలు.1.
13. స్వప్న సామెల్,(2004) దక్షిణాన దళిత ఉద్యమం భారతదేశం 1857-1950, న్యూఢిల్లీ,పేజీలు.182.

★★★

గమనిక : "ఈ దోపిడీ విశ్వజననీయం" అనే అంశం ఫిబ్రవరి మాస సంచికలో పొరపాటున ప్రచురించడమైనది.
కావున మన్నించగలరు. - చీఫ్ ఎడిటర్.

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# Thangalaan, a Film by Pa. Ranjith : A Critical Contemplation from Dalit and Subaltern Perspectives

- ***Komire Sai Kumar,*** Research Scholar, Department of MIL & LS, University of Delhi.

**Abstract :**

This paper critically examines Thangalaan, a 2024 Tamil-language film directed by Pa. Ranjith, through the lens of Dalit and Subaltern literary theories. The study explores how Ranjith redefines mainstream cinematic portrayals of marginalized communities by centering Dalits as agents of resistance rather than passive victims. The film, set against the backdrop of the Kolar Gold Fields, highlights historical oppression under both feudal landlords and British colonial rulers. Through symbolic representation, including land ownership, dress codes, and cultural identity, Thangalaan challenges hegemonic narratives and reclaims Dalit history and dignity. The paper also engages with the film's underlying critique of Brahmanism and its alignment with Ambedkarite thought, particularly in its juxtaposition of Buddhism and caste oppression. Furthermore, the film's emphasis on gender parity in representation underscores the egalitarian principles within Dalit and subaltern cultures. By analyzingThangalaan's themes, symbols, and political undertones, this study argues that Pa. Ranjith continues to shape a cinematic discourse that fosters critical reflection on caste, social justice, and the quest for an inclusive society.

***Keywords :*** Dalit Cinema, Subaltern Studies, Thangalaan, Dalit Resistance, Brahmanism vs. Buddhism.

In this paper, I subscribe to Dalit and Subaltern Literary Theories which deal with the stories and struggles of marginalised communities such as dalits, adivasis, tribes, lower castes, women and minorities. And offers alternate perspectives to challenge dominant narratives and systems of power. Director Pa Ranjith hails from the dalit community and addresses caste-based inequality and its adverse effects on the dalits and Indian society. He depicts the most marginalised as the protagonists and powerful characters, fighters and symbols of resistance and leadership, unlike others' portrayal of just the meek and subjugated waiting for someone to redeem them. Emphasises equality, liberty, fraternity and justice through cinema as a medium, making both the oppressed and the oppressor understand the huge loss caste discrimination inflicts on humanity. Finally, through dalit and subaltern lens, he is redefining and deconstructing the popular notion and portrayal of Indian cinema.

Pa. Ranjith a film director, writer and producer from Tamil Nadu. He comes from a humble Dalit background and has risen to great heights in the Tamil and Indian film industries. He is one of the pioneers of the Dalit genre in Tamil and Indian cinema.Through his films, he addresses the atrocities occurring against dalits and the marginalized, portraying them as main characters and emphasizing equality, dignity, justice, and identity. He has made a significant mark in the Indian film industry through his movies Kabali, Kala, Sarpatta, and Thangalaan. In one of his interviews, he said, 'I have been talking about marginalized people, which is a

fact, but my goal is a casteless society. That's why I founded a Casteless Collective to help and encourage the poorest of the poor musicians and singers.' This demonstrates his commitment to the welfare of the marginalized and the betterment of the country. He has been a leading figure in the struggle for dalit empowerment through his films and activism.

Thangalaan (translated as The Son of Gold) is a 2024 Indian Tamil-language action adventure film written and directed by Pa. Ranjith. Produced by K. E. Gnanavel Raja under Studio Green and Neelam Productions, the film features Vikram in five roles, alongside ParvathyThiruvothu, MalavikaMohanan, Daniel Caltagirone, Pasupathy, and Hari Krishnan. The music for the film is composed by G. V. Prakash Kumar. In this film, Pa. Ranjith explores the history of dalits and their oppression by landlords and British colonial rulers through a fictional story of dalit gold miners set against the backdrop of the Kolar Gold Fields. He has portrayed the lives of dalits, or untouchables, highlighting their suffering due to caste discrimination. They were treated like slaves, forced into bonded labor, and made to work in landlords' fields merely for survival, without any dignity or value in their lives. In Thangalaan, the protagonist, who serves as a leader for his community, fights back against the zamindar for his land. He tells his people that finding gold will provide them with food, daily wages, respect, and even education for their children, assuring them that their lives will be better than before, as promised by the British. He urges them to join him in changing their lives. After facing many hurdles and difficulties, including the loss of lives, Thangalaan and his community realize the importance of protecting gold and natural resources for their betterment and the benefit of all human beings, as advised by Aarathi, the queen of the Naga tribe and the protector of gold.

**Symbols as a sign of resistance :**

In this film, as in his other works, he employs various symbols as a form of resistance and to represent the cultural and historical identity of dalits. Thangalaan's ownership of land serves as a symbol of independence and strength, which is intolerable to the zamindar and his wife. Riding a horse, holding a gun, and wearing Western-style clothing, including blouses for women, were forbidden. Yet, Thangalaan and the women of his community proudly wear blouses, symbolizing their protest and standing tall with self-respect. Intolerable brahmin who works for British rips of his clothes forcefully by telling the british soldiers to do but Thangalaan stiches it again and wears it as symbol of resistance and resilience.The black cat, traditionally seen as a bad omen, is used as a symbolic color of protest and the fighting spirit of the Naga tribe and Thangalaan's community. Naming the mountain 'YenuguKonda' (Elephant Mountain) symbolizes strength, wisdom, and loyalty.

The discovery of the Shakyamuni statue and its connection to all generations of the community represents a symbol of equality, love, and compassion towards all beings, standing against any form of inequality and hegemony.The Naga tribe in ancient times advocated for and worked towards the spread of Buddhism in Maharashtra against the Aryan invasion, which also served as a revolt against caste oppression and hegemony. Finally, Aarathi's blood turning into gold

symbolizes the sacrifices made by dalit communities across generations in extracting wealth(Gold) for dominant groups. Through this and other symbols, Pa. Ranjith has portrayed resistance, protest, strength, dignity, and self-respect in narrating the experiences of dalit and subaltern communities.

**Brahmanism versus Buddhism :**

In various scenes, the statue of Shakyamuni Gautama Buddha is depicted, symbolizing the enduring principles of equality, compassion, truth, and knowledge that he preached to the Naga tribe. Across generations, the statue serves as a guide for living a fulfilled life. However, because Buddha's teachings opposed brahmanism, a royal guru in one generation advises the king to decapitate the statue, claiming it is the source of their being deceived by the untouchables in the pursuit of gold. Enraged by this act, Aarathi unleashes her fury and destroys all those who followed the king and the brahmin.This highlights how brahmanism in India systematically demolished Buddhist structures and stupas, attempting to erase Buddhism from the country to maintain its superiority.

In their quest for gold, Thangalaan's son, Ashokan, rediscovers the head of Shakyamuni Buddha and recalls his father's story about the statue. He eventually uncovers the entire statue, reuniting the head with the body, symbolizing how the great King Ashoka embraced Buddha and Buddhism, spreading his teachings across the world. The director's decision to name Thangalaan's son 'Ashokan' is a clever nod to this historical parallel. The invocation of Dr. B.R. Ambedkar's quote, 'The history of India is nothing but the history of conflict between Brahminism and Buddhism,' from his work Annihilation of Caste, is particularly fitting in this context.

**Culture as a metaphor of realization and resistance :**

In one scene, Gengupattar (Pasupathy), following the tradition of Ramanujacharya, attempts to provide the sacred jandhyam (sacred thread) to dalit youth, urging them to avoid non vegetarian food and to follow Ramanuja's path to avoid being treated as untouchables. However, when he speaks about vaikuntam in front of a brahmin officer and tries to approach him, the officer dismissively tells him to go away, stating that simply wearing the namalu and jandhyam does not grant him access to Vaikuntam. This interaction highlights the director's intention to invoke Dr. Ambedkar's words, 'Whatever religion or tradition you may follow, once you are born untouchable, you remain untouchable because of the caste system', from Waiting for a Visa. This reflects the harsh reality and realization of caste discrimination.

During the harvest, Thangalaan and his family pray in the field to nature. Before embarking on their first search for gold, Gengupattar offers a prayer to a local god carved on stone, while Gangamma (Thangalaan's wife) prays to the goddesses in a scene where her son and husband are nearly ensnared by a sorceress's delusion. These instances, along with Ashokan treating Shakyamuni as a special, god-like figure, indicate that the untouchables have their own culture and deities that they follow and believe in. This implies resistance against the gods and rituals imposed on them by their oppressors.

**Gender Parity in Character Representation :**

Throughout the film, the portrayal of female

characters is strong and equal to that of male characters. For instance, during harvesting and cultivation, both women and men work side by side. Gangamma fearlessly stands up against the landlords when they assault Thangalaan. Women participate equally with men in digging and searching for gold, demonstrating strength comparable to their male counterparts. Similarly, Aarathi, the queen and protector of gold, plays a central role throughout the generations, fighting fiercely to safeguard the community's interests. These examples highlight the egalitarian nature of dalit and subaltern cultures.

Through his earlier films and especially in Thangalaan, Pa. Ranjith has addressed dalit and subaltern issues, uniquely depicting their struggles and advocating for their freedom while vividly bringing Ambedkar's thoughts and vision for Indian society to life. His contributions and vision for a better, more inclusive, and egalitarian society are prominently portrayed in the film, reflecting the principles of dalit and subaltern literary theories. I believe that through Thangalaan, Pa. Ranjith inspires dalit, subaltern, and all communities in our country to envision a better nation, encouraging critical thinking, self-reflection on caste realities, and the desire to overcome the barriers and oppressions imposed on us, ultimately fostering hope for a better society and world.

**References :**

1. Ambedkar, B. R. *Annihilation of Caste and Other Essays*. Maple Press Pvt Limited, 2021.
2. Ambedkar, B R .*Waiting for a Visa*. 5 June 2021.
3. BalakrishnaGaneshan."Thangalaan Review: Pa Ranjith s Magic Realism Film Is a Must Watch."*The News Minute*, The News Minute, 15 Aug. 2024 www.thenewsminute.com/flix/thangalaan-review-pa-ranjiths-magic-realism-film-is-a-must watch.Accessed 20 Sept. 2024.
4. Eenadu. "-K"(.'M/2K2G*?..&B0>B0MK.(M(>0A." *EENADU*, Eenadu, 20 Sept. 2024, www.eenadu.net/telugu-article/sunday-magazine/life-journey-of-director-pa-ranjith telugu/9/324001008. Accessed 19 Sept. 2024.
5. Naveen Soorinje. "How Thangalaan Reckons with Brahminism and Reclaims the Dalit Cultural Identity." *The News Minute*, The News Minute, 31 Aug. 2024, www.thenewsminute.com/flix/how-thangalaan-reckons-with-brahminism-and-reclaims-the dalit-cultural-identity.Accessed 18 Sept. 2024.
6. Naveen Soorinje. "Thangalaan: The Gold Mined in Kolar s KGF Is Indeed the Blood of Dalits." *The News Minute*, The News Minute, 19 Aug. 2024, www.thenewsminute.com/flix/thangalaan-the-gold-mined-in-kolars-kgf-is-indeed-the-blood of-dalits.Accessed 19 Sept. 2024.
7. PrabhakarTamilarasu. "Fighting the Dalit Fight on Screen & in Life, the (Almost) Politics of Tamil Nadu Filmmaker Pa Ranjith." *ThePrint*, theprint, 16Sept.2024, theprint.in/india/fighting-the-dalit-fight-on-screen-in-life-the-almost-politics-of-tamil-nadu filmmaker-pa-ranjith/2267865/Accessed 20 Sept. 2024.

★

భావవీణ
March 2025

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

ISSN No. 2456-4702
RNI No. APTEL/2003/12253

स्वच्छ भारत
एक कदम स्वच्छता की ओर

## Swachh Bharat Mission (Grameen)








Edited, Printed and Published by Dr. P. Nagaiah, # 135-14-716, Dwaraka Nagar, 12th Lane,
Nagaralu, Guntur - 522034. Cell : 9949929674, 7989088274.
E-mail : bhavaveena2024@gmail.com, Printed at : GLS Graphics, Guntur - 2. Ph. 9494660509.